ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 354, పేజీలు : 12 వెల : 6.50

ఎంపి శ్రీకృష్ణదేవరాయలు వైఎస్సార్సీకి గుడ్‌బై 6లో

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాకు ఆమోదం 7లో

# ఏప్రిల్ 16న లోక్‌సభ ఎన్నికలు?

## అన్ని రాష్ట్రాల సిఇఒలను సిద్ధం చేసిన సిఇసి

**న్యూఢిల్లీ, జనవరి 23:** లోక్‌సభకు జరిగే ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 16వ తేదీ జరుగుతాయని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి సోషల్‌మీడియాలో పోస్టు చేసినలేఖ ఇపుడు సంచలనం కలిగిస్తోంది. వాస్తవానికి ఎన్నికలు ప్రక్రియను ప్రారంభించేముందు అన్ని రాష్ట్రాల సిఇఒలను సమాయత్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం లేఖలు రాస్తూంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 16వ తేదీ జరిగితే అంతకు ముందునుంచే షెడ్యూలు ఎప్పుడు విడుదల చేయాలని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ తర్వాత పోలింగ్‌కు గడువు అన్ని వివరాలను నిర్ణయిస్తుంది. ఇందుకోసమే కేంద్ర ఎన్నికల సంఘం ఈ లేఖలు సిఇఒలకు రాసింది. అయితే ఢిల్లీ సిఇఒ కూడా ఈ లేఖను తన ఎక్స్ ఖాతాలో ట్యాగ్‌చేసి 11 జిల్లాల అధికారులకు పంపిస్తూ ఫాలో కావాలని ఆదేశాలిచ్చారు. దీనితో ఇక లోక్‌సభకు ఏప్రిల్ 16వ తేదీనే ఎన్నికలు జరుగుతాయని రూఢి అయింది. కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ తేదీ ఏప్రిల్ 16వ తేదీగా నిర్ణయించినట్లు ఈ లేఖను బట్టి స్పష్టం అవుతోంది. అయితే ఎన్నికలప్రక్రియ ప్రారంభం, ముగింపు తేదీల ప్రణాళిక కోసం కేవలం రిఫరెన్స్ తేదీగా మాత్రమే ఇచ్చామని తర్వాత సర్దుబాటు చేసుకునే యత్నాలు చేసింది. ఈ నోటిఫికేషన్ ఢిల్లీ పరిధిలోని 11 జిల్లాల ఎన్నికల అధికారులకు జారీచేస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన లేఖ ఆధారంగా అందరూ వెళ్లాలని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి అందరికీ షేర్ చేసారు. హఠాత్తుగా ఈపోస్టుచేసిన కొద్దిసేపటికే డిల్లీ సిఇఒ కార్యాలయం మరో ప్రకటన పోస్టుచేస్తూ ఈ తేదీని కేవలం రిఫరెన్స్ తేదీగా మాత్రమే పరిగణించామని ప్రకటించింది. ఇదే పోస్టును మళ్లీ ట్యాగ్ చేస్తూ ఢిల్లీ సిఇఒ కార్యాలయం తాజా పోస్టుచేస్తూ కేవలం రిఫరెన్స్‌గానే పరిగణించాలని సూచించడంతో రాజకీయ పార్టీల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఏది ఎలా ఉన్నా భారతీయ ఓటర్లు సార్వత్రిక ఎన్నికలకు ఏప్రిల్‌లో కానీ మేనెలలో కానీ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందే. గతంలో 2019లో జరిగిన ఎన్నికలు ఏడుదశల్లో జరిగాయి. ఏప్రిల్ 11వ తేదీనుంచి మే 19వ తేదీవరకూ పోలింగ్ జరిగితే ఎన్నికల ఫలితాలను మే 23వ తేదీ విడుదల చేసారు. ఆనాటి ఎన్నికల్లో మోడీ బిజెపి రెండోసారి రికార్డుస్థాయి స్థానాల్లో గెలిచి పాలన పగ్గాలు చేపట్టింది. 303స్థానాలతో బిజెపి ఎన్డీయే పక్షాలు గెలిస్తే కాంగ్రెస్ పార్టీ కేవలం 52స్థానాలకు మాత్రమే సరిపెట్టుకుంది. ఈసారి పార్టీ కొంతమేర మెరుగుపడుతుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి కూటమిగా ఏర్పడిన ఇండియాసాయంతో స్థానాలు మరింత మెరుగుపడవచ్చని భావిస్తున్న తరుణంలో ఢిల్లీముఖ్య ఎన్నికల అధికారి చేసిన సోషల్‌మీడియా పోస్టుతో రాజకీయ పార్టీల్లో ఇప్పటినుంచే ఎన్నికలకలకలం బయలుదేరింది.

# వైఎస్సార్సీ ప్రభుత్వం బిజెపి చేతిలో తోలుబొమ్మ

## ప్రత్యేక హోదా మర్చిపోయిన జగన్

## వైఎస్ పేరు పొరపాటున ఎఫ్ఐఆర్‌లో చేర్చారు

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



ఇచ్ఛాపురంలోని విజయస్థూపం వద్ద షర్మిల

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 23 ప్రభాతవార్త:** ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పగ్గాలు మాత్రం బిజెపీ చేతిలో ఉన్నాయని ఎపిసిసిచీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవించినంతకాలం బిజేపీకి వ్యతిరేకమేనని, ప్రస్తుతం రాష్ట్రం పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందన్నారు. ఆమె పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా మంగళవారం ఇచ్ఛాపురం వచ్చారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాటి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన పాదయాత్ర ముగింపునకు గుర్తుగా నిర్మించిన విజయస్థూపాన్ని సందర్శించారు. తాను చేపట్టిన పాదయాత్రముగింపు సందర్భంగా ఆవిష్క

≫2

# అంగన్‌వాడీల సమ్మె విరమణ విధులకు హాజరు

7లో



# 'జన్ నాయక్' కర్పూరి ఠాకూర్‌కు భారత రత్న

## సోషలిస్టునేతగా ఖ్యాతి

## బీహార్ సిఎంగా సంపూర్ణ మద్యనిషేధం అమలు

## ఆయన శత జయంతి సందర్భంగా అత్యున్నత పురస్కారంతో గౌరవించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 23:** బీహార్ దివంగత ముఖ్యమంత్రి,సోషలిస్టు నాయకుడు కర్పూరి ఠాకూర్‌కు కేంద్రప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నతో సత్కరిస్తోంది. మాజీ సీఎంకు మరణానంతరం ఈ పురస్కారం అందచేయాలని ప్రధాని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. కర్పూరి ఠాకూర్ 100వ

≫2

# 'వైఎస్సార్ ఆసరా'తో మెరుగైన మహిళా సంక్షేమం

## అక్కచెల్లెమ్మలకు రూ.25,570 కోట్లు ఇచ్చాం

## మహిళలకు 4వ విడత ఆసరా రూ. 6,394 కోట్లు జమ

## నన్ను సిఎం చేయడానికి కాదు, పేదరికం నుండి విముక్తికి ఓటేయండి: సిఎం జగన్




మంగళవారం ఉరవకొండ సభలో రూ.6,394.83 కోట్ల మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త:** నాకు స్టార్ క్యాంపెయినర్లు వేరేగా ఎవరూ లేరని రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందుతున్న 80లక్షల మంది మహిళలు వారి కుటుంబాల్లోని ప్రతి ఒక్కరూ నాకు స్టార్ క్యాంపెయినర్లేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఉరవకొండపట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో భారత్ పెట్రోల్‌బంకు పక్కన మంగళవారం అట్టహాసంగా జరిగిన 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమంలో పాల్గొన్న సిఎం 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 78.94లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి 4వ విడత ఆర్థిక సాయం 6,394.83కోట్ల రూపాయలను బటన్ నొక్కి జమచేసి మెగా చెక్కును ఆవిష్కరించారు. కలెక్టర్ బి.గౌతమి అధ్యక్షతన జరిగిన సభలో సీయం చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా, వివిధ పార్టీల నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెడు మాత్రమే చేసిన చరిత్రఉన్న చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా సంస్థల యజమానులతోపాటు పక్క రాష్ట్రంలో ఉండి అక్కడే శాశ్వత నివాసంవున్న దత్తపుత్రుడు ఒక స్టార్ క్యాంపెయినర్‌కాగా, బీజేపీలోవున్న చంద్రబాబు వదిన మరొక స్టార్ క్యాంపెయినరని, రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలో చేరిన వారు కూడా నేడు చంద్రబాబుకు జాకిపెట్టి పైకిఎత్తుతున్నారని పవన్‌కల్యాణ్,పురంధరేశ్వరి, తన సోదరి షర్మిలపై వారి పేర్లు ప్రస్తావించకుండా విమర్శలుచేసిన జగన్ బీజేపీలో ఉంటున్న పసుపు కమలాలు కూడా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లేనన్నారు. అమరావతిలో చంద్రబాబు భూములకు బినామీలు తరహాలో వివిధ

≫2



# వెలుగొండ రెండో టన్నెల్ పూర్తి




### తొలి టన్నెల్‌ను 2021లోనే పూర్తి చేసిన ఎంఇఐఎల్
### ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు
### మూడు జిల్లాల్లోని 30 మండలాలకు తాగునీరు



**వెలుగొండ, జనవరి 23,ప్రభాతవార్త:** పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌లో మేఘా బ్రేక్ త్రూ మంగళవారం జరిగింది. దీనితో ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్ నిర్మాణం చిన్న చిన్న పనులు మినహాపూర్తి అయినట్లే. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ పూర్తిచేసింది. ఈ ప్రాజెక్టు టన్నెల్స్ తవ్వకం 15 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. 2020లో తొలి టన్నెల్‌లో 3.6 కిలోమీటర్లు, రెండో టన్నెల్‌లో 7 కిలోమీటర్లు పనులు చేపట్టిన ఎంఈఐఎల్ విజయవంతంగా వాటిని పూర్తిచేసింది. టన్నెల్స్ తవ్వకాన్ని పూర్తిచేసిన అధికారులు, కాంట్రాక్టు సంస్థ, సిబ్బందిని ప్రభుత్వం అభినందించింది. తొలి టన్నెల్‌ను ఎంఈఐఎల్ 2021 జనవరి నెలలో పూర్తిచేసింది. 13 నెలల్లోనే మూడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులు పూర్తిచేసి ఈ టన్నెల్‌ను పూర్తిచేసింది. తొలి టన్నెల్ పనులు ప్రారంభమైన 12 సంవత్సరాల తరువాత బ్రేక్ త్రూ అయింది. రెండో టన్నెల్‌లో ఏడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులను టిబిఎం ద్వారా ఎంఈఐఎల్ మంగళవారం పూర్తిచేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని జల వనరుల శాఖ చేపట్టింది. తొలి టన్నెల్ ఏడు దయా మీటర్ల వ్యాసార్థంతో, రెండో టన్నెల్ 9.2 దయా మీటర్ల వ్యాసార్థంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ 18.82 కిలోమీటర్లు, తొలి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టిఎంసి నీటిని తరలించేలా వీటిని డిజైన్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రెండు టన్నెల్స్ పనులు ఎంఈఐఎల్ చేపట్టింది. తొలి టన్నెల్ పనులు చేపట్టిన 13 నెల కాలంలో మిగిలిన 3.6 కిలోమీటర్ల తవ్వకం ఎంఈఐఎల్ పూర్తిచేసి బ్రేక్ త్రూ సాధించింది. ఆ తరువాత రెండో టన్నెల్ పనులు ప్రారంభించి ఈరోజు బ్రేక్ త్రూ సాధించింది ఎంఈఐఎల్. ఈ టన్నెల్ పూర్తి అయ్యి శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభం అయితే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలోని 3.5 లక్షల ఎకరాలు, నెల్లూరులో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ వలన లభిస్తుంది. ఈ మూడు జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 16లక్షలమంది ప్రజలకు తాగునీరు అందుతుంది. వెలుగొండ టన్నెల్‌లో ఆసియాలోనే అతిపెద్ద కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగించారు. ఇది 39 మీటర్ల పొడవు ఉంది. టన్నెల్ తవ్వకం సమయంలో వచ్చే రాళ్ళు, మట్టిని ఇది బయటకు తీసుకొస్తుంది. ఈ టన్నెల్‌లో ఆడిటింగ్ లేకుండా పనులు పూర్తిచేశారు. ఏదైనా టన్నెల్ నిర్మించే సమయంలో ఆడిటింగ్ చేస్తారు. ఆడిటింగ్ అంటే టన్నెల్ ఉపరితల భాగం నుంచి ఒక రంధ్రం చేసి దాని ద్వారా ఏదైనా అత్యవసర సమయాల్లో యంత్రసామాగ్రి, వస్తువులు, కార్మికులకు తరలించేందుకు ఉపయోగించే మార్గం. ఈ అవకాశం లేకపోవడంతో ఎంఈఐఎల్ పూల సుబ్బయ్య వెలుగొండప్రాజెక్టు టన్నెల్ పనులు చేపట్టిన తరువాత అనేక అవాంతరాలు ఎదుర్కొంది. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనుపసామాగ్రి, యంత్రాలను కర్నూల్ జిల్లా సంగమేశ్వరం నుంచి 125,800 టన్నుల బరువును మోయగలిగే రెండు పంట్ల ద్వారా కొల్లం వాగు వరకు తరలించి, అక్కడి నుంచి వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి తరలించింది ఎంఈఐఎల్. పంటు ఈ సామాగ్రిని తరలించేందుకు పది గంటల సమయం పట్టేది. ప్రాజెక్టులో పనిచేసే సిబ్బందిని శ్రీశైలం డ్యామ్ నుంచి స్పీడ్‌బోట్స్ ద్వారా తరలించింది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం నుంచి కార్మికులు సిబ్బందిని తీసుకురావాలంటే కనీసం 2 గంటల సమయం పడుతుంది. టన్నెల్ లోపల పనిచేసే కార్మికులు 60 డిగ్రీల సెంటిగ్రేడ్ అంత వేడిని భరించాల్సి వచ్చేది. పనిచేసే కార్మికుల సిబ్బందికి అవసరమైన మంచినీటిని కూడా మరబోట్ల ద్వారా తరలించాల్సిన క్లిష్టమైన పరిస్థితి నెల కొన్నా వాటిన్నింటిని అధిగమించి ప్రాజెక్టు పనులు పూర్తిచేశామని పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఎంఈఐఎల్ మేనేజర్ పి రాంబాబు తెలిపారు. ఈ ప్రాజెక్టు పనులు జరిగే ప్రాంతం అభయారణ్యంలో ఉంది. ఇక్కడ వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి పనులు చేపట్టికూడదు. ప్రతిరోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోగానే పనులు చేపట్టాలి. ఆ తరువాత ఎలాంటి వాహన, యంత్ర కదలికలు ఉండకూడదు. ఈ ప్రాజక్టు అంతా నీలం సంజీవరెడ్డి పులల అభయారణ్యం పరిధిలో ఉండటమే దీనికి ప్రధాన కారణం, ఆ నిబంధనలు పాటిస్తూనే ఎంఈఐఎల్ పనులు పూర్తిచేసింది. అదే సమయంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి వల్ల పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు ప్రభుత్వ సహకారంతో ఎంఈఐఎల్ తీసుకుంది. పనులు జరిగేలాచూసింది. ప్రతి సంవత్సరం వచ్చే భారీవర్షాలు, వరదల ప్రభావం కూడా పనులపై పడకుండా ఎంఈఐఎల్ చర్యలు చేపట్టింది. ఇటీవల ఉంటే జలవనరులశాఖ ఈఈ పుల్లారెడ్డి వెలుగొండ టన్నెల్ బ్రేక్ త్రూ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతరమైన వెలుగొండ ప్రాజెక్టు పనులను ఇష్టంతో చేసి పూర్తిచేశామని అన్నారు. పులుల అభయారణ్యంతో ఈ ప్రాజెక్టు ఉన్నా అన్ని నిబంధనలు పాటించి పనులు పూర్తి చేశామని, వచ్చే సీజన్లో నీటిని ఈ టన్నెల్స్ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు.

## 'వైఎస్సార్ ఆసరా'తో మెరుగైన మహిళా సంక్షేమం

≫ పార్టీల్లోనూ ఆయనకు బినామీలుగా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని వీరు విశ్లేషకులు, మేధావుల పేరుతో దోచుకోవడం..దోచుకున్నది పంచుకోవడంలో భాగస్వాములని ఎద్దేవా చేశారు. మంచి జరిగిన ప్రతి ఇంటిలో ఉన్న అక్కచెల్లెమ్మలు నాకు స్టార్ క్యాంపెయినర్లని మీ బిడ్డ మిమ్మల్ని నమ్ముకున్నాడని జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో మీరువేసే ఓటు తనను మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి కాదని పేదరికం నుండి బయటపడటానికని గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అబద్దాలతో మోసం చేయడానికి ఒక్కొక్కరికి కేజీ బంగారం, బెంజి కారు ఇస్తామని కూడా మీ ముందుకు వస్తారని ఎద్దేవా చేశారు.

**56 నెలల్లో రూ.2.53 లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి:** గడిచిన 56 నెలల కాలంలో పార్టీలు రాజకీయాలు చూడకుండా వివక్షకు తావులేకుండా కేవలం అర్హతే ప్రమాణికంగా 2.53 లక్షల కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని సీయం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు మొదలు, ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి వరకు లంచాలు వెళ్లేవని నేడు కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు, వైసీపీకు ఓటు వేశారా లేదా అని చూడకుండా అర్హులందరికీ అత్యంత పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. మాది మహిళల పక్షపాత ప్రభుత్వమన్న జగన్ మహిళల సాధికారత కోసం అమ్మఒడి కింద 57 లక్షల మంది తల్లులకు 26,067 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 79 లక్షల మందికి 25,570 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల అక్కచెల్లెమ్మలు 31.23 లక్షల మందికి 14,129 కోట్లు, 31 లక్షల మందికి ఇంటిపట్టాలిచ్చి 22 లక్షల ఇళ్లు నిర్మించడానికి దాదాపు 2.70 లక్షల కోట్లు ఇస్తున్నామన్నారు. 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇంటిస్థలం, ఇంటి నిర్మాణం ద్వారా ఇస్తున్న ఆస్తి విలువ 2 లక్షల కోట్లకుపైగా ఉంటుందన్నారు. సున్నా వడ్డీ కింది 1.05 కోట్ల మందికి 4,968 కోట్లు, 25.40 లక్షల మందికి విద్యా దీవెన కింద 11,900 కోట్లు, వసతి దీవెన కింద 4,275 కోట్లు, కాపు నేస్తం ద్వారా 228 కోట్లు, ఓబీసీ నేస్తం ద్వారా 1,257 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. 66.34 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు నేడు రాష్ట్రంలో ఉండగా అందులో 43.70 లక్షల మంది మహిళలే ఉన్నారని మొత్తం 84,730 కోట్లలో 56వేల కోట్ల రూపాయలు వారికి ఇస్తున్నామన్నారు. చిరు వ్యాపారాలు చేసుకోవడానికి జగనన్న వడ్డీలేని రుణం 2,610 కోట్లు, చేదోడు కింద 404 కోట్లు ఇచ్చామని సీయం జగన్ వివరించారు. గతంలో ఈ తరహాలో ఏ ప్రభుత్వమూ ఆలోచన చేయలేదన్నారు. గతంలోనూ ఇదే బడ్జెట్ ఇదే రాష్ట్రమని మారింది కేవలం సీయం మాత్రమేనని అప్పుల గ్రాఫ్ రేట్ గతంతో పోల్చితే ఇప్పుడు గ్రాఫ్ రేట్ తక్కువేనన్నారు. గతంలో మంచి ఎందుకు జరుగలేదో ఆలోచించాలన్న జగన్ గతంలో దోచుకోవడానికి, దాచుకోవడానికి తినడానికే సరిపోయిందని గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు.

**మేనిఫెస్టోనే కనబడకుండా చేసిన ఘనత చంద్రబాబుది:** 2014 ఎన్నికల ముందు చంద్రబాబు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళల రుణాలు మాఫీ చేస్తామని ఎవ్వరూ డబ్బులు కట్టవద్దని చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చిన తరువాత హామీను విస్మరించి మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసి కనబడకుండా చేశాడని ఎద్దేవా చేశారు. అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ రద్దు చేశాడని అప్పుడు 14,205 కోట్లు ఉన్న మహిళా సంఘాల రుణాలు నేడు 25,500 కోట్లకు పెరుగాయన్నారు. చంద్రబాబు మోసంతో స్వయం సహాయక ఏ,బి గ్రేడ్ సంఘాలు 19శాతానికి పడిపోగా నేడు 91 శాతానికి చేరాయన్నారు. పొదుపు సంఘాలు చంద్రబాబు పాలనలో మోసానికి గురయ్యాయని నేడు 99.83 శాతం రుణాల రికవరీలు జరుగుతున్నాయన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు హక్కు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చామని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి తమ ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ముత్యాల నాయుడు, పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్ పర్సన్ లిఃత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అనంత నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్, వైఎస్సార్‌సీపీ యువనేతలు వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమరెడ్డి, సర్పంచ్ మీనుగ లలిత, వైస్ సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ యం. నరసింహులు,వైస్ ఎంపీపీ వై.శ్రీనాధ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ పాల్గొన్నారు.

| SINGAM KUIL GREEN TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:223 | DAY - KUIL SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 432596 | 1st Prize Rs.100000/- 723987 |
| 2nd Prize Rs.7000/- 68321 | 2nd Prize Rs.7000/- 64799 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10691 13946 38093 50122 51079 | 06896 26205 29093 31252 40826 |
| 60448 65728 67558 74158 84669 | 42302 63366 74381 90642 95861 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1123 1256 4694 4858 5752 6654 7099 | 0104 0386 0418 0696 1978 2373 2597 |
| 7107 7320 7938 | 4610 6678 7766 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3196 4091 5725 5756 6209 7704 7718 | 0431 1493 2773 3326 3929 5213 5542 |
| 7811 7987 9025 | 5962 6817 8326 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1355 3302 4712 6069 7548 8949 | 0003 1282 2395 3543 5098 6651 8700 |
| 0209 1562 3401 4826 6252 7668 9139 | 0011 1355 2446 3585 5121 6698 9117 |
| 0253 1595 3517 4838 6253 7721 9204 | 0045 1410 2528 3768 5183 6782 9128 |
| 0285 1703 3565 4849 6296 7739 9424 | 0083 1524 2627 3862 5258 6881 9183 |
| 0297 1943 3710 4866 6371 7758 9446 | 0084 1537 2690 3902 5328 6949 9241 |
| 0298 2197 3801 4889 6511 7763 9519 | 0278 1557 2711 3941 5486 7122 9407 |
| 0461 2471 3945 4932 6530 7973 9650 | 0368 1727 2759 3967 5558 7362 9472 |
| 0536 2476 3961 5309 6562 8076 9664 | 0374 1771 2799 4401 5632 7400 9900 |
| 0683 2660 4184 5402 6574 8150 9868 | 0432 1801 2897 4651 5809 7794 9984 |
| 0801 2697 4189 5638 6595 8163 9952 | 0725 1926 2936 4768 5854 8040 9991 |
| 0874 2903 4214 5662 6602 8392 | 0761 2021 3110 4782 5884 8082 |
| 0907 2914 4326 5704 6641 8461 | 0793 2037 3280 4863 5978 8325 |
| 1085 3214 4370 5721 6913 8512 | 0852 2159 3289 4885 6475 8344 |
| 1106 3240 4437 5870 7109 8522 | 1182 2311 3473 5018 6482 8635 |
| 1180 3300 4699 5883 7531 8621 | 1251 2339 3502 5029 6557 8646 |

| ROSA DEAR SUPER TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:223 | DAY - DEAR SERIES Dr No:223 |
| 1st Prize Rs.100000/- 895249 | 1st Prize Rs.100000/- 175354 |
| 2nd Prize Rs.7000/- 08448 | 2nd Prize Rs.7000/- 31753 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06023 06126 14020 20181 23277 | 03221 04889 12657 21077 21786 |
| 27961 48942 70733 88604 90838 | 26820 29646 81713 97763 99167 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0404 0564 0852 1242 1719 1956 2952 | 0440 2409 2547 4164 4188 7864 8480 |
| 6229 6683 7320 | 8622 8826 9326 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0050 0428 2783 3866 4465 5479 7825 | 0129 0145 0558 0774 1443 1943 2585 |
| 8147 8674 9206 | 2949 3343 7072 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0243 1726 3470 5205 6450 7763 9181 | 0060 1210 2994 4484 6219 7199 8900 |
| 0244 1797 3559 5309 6457 7828 9214 | 0077 1234 3028 4555 6243 7305 9011 |
| 0324 1901 3668 5386 6509 7988 9272 | 0255 1420 3074 4637 6509 7333 9193 |
| 0397 2135 3704 5544 6617 8051 9382 | 0380 1441 3187 4766 6566 7342 9212 |
| 0427 2257 3737 5550 6621 8086 9596 | 0389 1453 3495 4777 6626 7711 9464 |
| 0560 2288 3916 5552 6646 8133 9606 | 0447 1572 3519 4781 6703 7767 9519 |
| 0656 2435 3945 5610 6725 8402 9701 | 0694 1674 3820 5004 6723 7775 9833 |
| 1169 2581 4019 5783 6825 8446 9792 | 0725 1693 3822 5011 6730 7925 9885 |
| 1175 2601 4073 5904 6839 8491 9824 | 0840 1822 3901 5143 6777 7950 9905 |
| 1334 2672 4088 5927 6901 8496 9843 | 0855 2093 3925 5191 6841 8284 9915 |
| 1531 2818 4188 6009 7198 8842 | 0920 2603 3953 5363 6900 8366 |
| 1576 3209 4233 6142 7211 8844 | 0979 2610 4165 5418 6949 8410 |
| 1592 3257 4240 6162 7387 8921 | 1135 2611 4187 5622 7034 8595 |
| 1652 3287 4626 6353 7660 8950 | 1138 2712 4261 5700 7060 8854 |
| 1713 3382 4747 6358 7738 9161 | 1145 2982 4384 5799 7142 8882 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:223 | DAY - VAIRAM SERIES Dr No:82 |
| 1st Prize Rs.100000/- 559833 | 1st Prize Rs.50000/- 982470 |
| 2nd Prize Rs.7000/- 36016 | 2nd Prize Rs.7000/- 37954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07592 11138 21714 57882 62553 | 04758 28578 32950 35496 50562 |
| 65436 81598 82423 84594 95941 | 55386 81060 88793 94677 96966 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0987 1826 2662 4053 5119 5660 5968 | 2452 4321 5124 5715 5735 5789 6998 |
| 6875 7192 7556 | 8935 9047 9745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2109 2878 3568 5799 6201 6650 7679 | 0493 0957 1717 1978 2995 4382 5894 |
| 7996 9192 9933 | 8185 8322 9396 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1319 3141 5077 6588 8000 9151 | 0046 1062 2141 3910 5413 6864 8969 |
| 0205 1378 3244 5130 6613 8014 9346 | 0124 1065 2243 4124 5510 6942 9008 |
| 0233 1838 3502 5241 6697 8057 9424 | 0173 1168 2444 4261 5589 7255 9052 |
| 0264 2029 3875 5271 6792 8180 9431 | 0194 1279 2465 4413 5615 7395 9458 |
| 0330 2326 3976 5278 6847 8215 9433 | 0209 1304 2488 4432 5709 7542 9654 |
| 0355 2392 4305 5281 6939 8263 9491 | 0210 1332 2681 4433 5889 7846 9673 |
| 0458 2431 4318 5503 7276 8304 9573 | 0245 1693 2770 4455 5993 7928 9716 |
| 0584 2472 4373 5512 7283 8426 9615 | 0258 1723 2863 4634 6045 8306 9774 |
| 0838 2750 4440 5535 7304 8723 9706 | 0278 1745 3013 4646 6047 8307 9813 |
| 0849 2793 4605 6157 7319 8781 9855 | 0649 1838 3112 4712 6208 8376 9853 |
| 0905 2819 4625 6192 7365 8862 | 0822 1890 3187 4808 6247 8398 |
| 0926 2831 4664 6227 7531 8920 | 0876 1948 3237 4951 6261 8545 |
| 0942 2855 4804 6389 7553 9033 | 0914 2025 3243 5004 6496 8627 |
| 0947 2968 4918 6461 7706 9043 | 1046 2033 3459 5272 6664 8649 |
| 1233 3037 4937 6529 7928 9054 | 1050 2044 3892 5285 6849 8736 |

| NALLANERAM MANI CHANCE TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:223 | DAY - MANI SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 243186 | 1st Prize Rs.50000/- 347735 |
| 2nd Prize Rs.7000/- 98428 | 2nd Prize Rs.7000/- 78465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00648 02638 09326 18971 32147 | 03496 09206 14879 17007 56286 |
| 50074 74679 81696 94800 97169 | 64275 74774 77104 80479 82551 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0265 1628 1897 2954 3093 4909 5055 | 1466 1877 2015 2477 3161 4761 5948 |
| 6980 7116 9657 | 7135 9323 9495 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0234 2756 2882 4315 5087 6086 7093 | 0799 3118 3557 4070 5237 5526 6625 |
| 9208 9452 9739 | 9388 9808 9821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 2150 4051 5363 6475 7813 9168 | 0008 1909 3492 4919 6288 7157 9023 |
| 0193 2346 4073 5519 6584 7936 9246 | 0041 2402 3518 4951 6289 7254 9170 |
| 0281 2511 4100 5547 6730 7975 9254 | 0202 2405 3599 5192 6432 7360 9173 |
| 0287 2758 4152 5667 6736 8123 9288 | 0256 2572 3692 5358 6466 7482 9212 |
| 0353 2775 4164 5812 6805 8194 9424 | 0360 2700 4050 5380 6550 7518 9241 |
| 0409 2962 4208 5820 6854 8236 9458 | 0444 2857 4097 5421 6601 7532 9281 |
| 0739 3012 4267 5833 6892 8291 9468 | 0490 2933 4140 5543 6629 7633 9373 |
| 0855 3094 4368 5890 6969 8334 9634 | 0589 2968 4152 5735 6798 7702 9597 |
| 0973 3266 4451 5904 7119 8389 9709 | 0645 3009 4164 5736 6899 7832 9619 |
| 0991 3320 4459 5949 7241 8408 9883 | 1071 3017 4309 5925 6951 7941 9898 |
| 1010 3698 4659 5959 7537 8465 | 1119 3089 4325 5955 6966 8286 |
| 1086 3748 4841 6097 7669 8636 | 1238 3197 4326 6015 7002 8322 |
| 1280 3870 4955 6150 7684 8643 | 1309 3311 4429 6100 7003 8357 |
| 1888 3901 5162 6172 7735 8849 | 1393 3341 4546 6115 7042 8402 |
| 2111 4026 5221 6396 7782 9052 | 1846 3349 4601 6260 7141 8573 |

| KUMARAN VISHNU MOON TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:223 | DAY - VISHNU SERIES Dr No:223 |
| 1st Prize Rs.50000/- 624697 | 1st Prize Rs.50000/- 434512 |
| 2nd Prize Rs.7000/- 44184 | 2nd Prize Rs.7000/- 67220 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02236 02622 24607 30197 37114 | 08652 15274 22281 26778 66014 |
| 45003 58090 84388 97516 99480 | 79085 80941 89593 90193 94371 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0674 0924 2974 3662 3699 4867 7363 | 0203 0277 0705 0774 3303 3728 4293 |
| 7605 8855 9053 | 4438 5976 8597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1232 1990 2101 3471 5920 6664 7213 | 0307 0914 3849 5786 6252 7158 7358 |
| 7678 8878 9790 | 7872 7974 8205 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 1424 2861 4178 5976 7853 9007 | 0317 1668 2787 4768 6049 7578 8944 |
| 0299 1433 2869 4305 6072 7886 9024 | 0460 1875 2812 4833 6112 7597 9068 |
| 0319 1501 2944 4500 6247 7932 9193 | 0536 1961 2955 4936 6268 7622 9142 |
| 0351 2064 3006 4569 6273 8016 9197 | 0545 2037 3036 4960 6274 7681 9344 |
| 0391 2269 3281 4679 6425 8124 9245 | 0598 2064 3055 5132 6285 7763 9386 |
| 0415 2414 3347 4748 6541 8146 9247 | 0702 2226 3098 5250 6354 7766 9594 |
| 0537 2427 3454 4865 6591 8209 9435 | 0761 2271 3116 5343 6848 7946 9774 |
| 0667 2497 3463 4874 6786 8352 9527 | 1125 2316 3235 5522 7064 8133 9917 |
| 0788 2537 3591 4901 6802 8370 9533 | 1217 2338 3559 5590 7196 8183 9928 |
| 0887 2545 3628 4978 7016 8401 9783 | 1507 2358 3689 5594 7203 8215 9960 |
| 1050 2740 3758 5025 7135 8579 | 1549 2513 3773 5663 7375 8552 |
| 1079 2766 3787 5101 7143 8660 | 1568 2603 3828 5683 7415 8601 |
| 1101 2772 3876 5199 7508 8787 | 1588 2666 4000 5846 7449 8688 |
| 1154 2801 4004 5393 7552 8864 | 1611 2703 4449 5895 7528 8721 |
| 1306 2822 4124 5781 7821 9005 | 1615 2785 4763 5975 7537 8919 |

| SWARNALAXMI LION CORAL TUESDAY<br>DrawDate on:23/01/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:223 | DAY - LION SERIES Dr No:82 |
| 1st Prize Rs.50000/- 583124 | 1st Prize Rs.50000/- 193301 |
| 2nd Prize Rs.7000/- 94542 | 2nd Prize Rs.7000/- 82327 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15238 15719 26644 37194 48167 | 14967 25789 36575 47857 58122 |
| 48859 59982 61527 72336 83463 | 58973 69531 71665 82597 93564 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0020 0030 1204 3435 3759 4301 5195 | 1835 2957 3987 5210 5394 7960 8159 |
| 6618 7156 9930 | 8629 9258 9636 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0402 2039 2463 2634 4306 5577 7651 | 0233 1100 7650 8424 8561 8600 9069 |
| 7746 7747 9467 | 9316 9452 9901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1252 2656 4793 6326 7863 9332 | 0070 1405 3334 4632 6318 7607 9411 |
| 0199 1429 2740 4843 6454 8026 9366 | 0102 1497 3371 4711 6362 7745 9429 |
| 0262 1497 2938 4867 6465 8041 9406 | 0322 1598 3396 4713 6387 7837 9518 |
| 0309 1830 3098 5176 6617 8070 9476 | 0388 1827 3617 4824 6558 7948 9528 |
| 0310 1849 3174 5280 6694 8152 9756 | 0543 1990 3854 5139 6661 8083 9532 |
| 0356 1995 3206 5322 6951 8231 9822 | 0656 2053 3959 5225 6680 8181 9613 |
| 0414 2083 3270 5339 6976 8341 9848 | 0693 2097 4018 5384 6866 8490 9754 |
| 0593 2094 3323 5511 7003 8402 9876 | 0843 2117 4076 5663 6909 8640 9895 |
| 0657 2142 3574 5584 7053 8418 9890 | 0889 2246 4081 5692 6942 8712 9924 |
| 0707 2160 3581 5590 7206 8680 9928 | 1131 2403 4142 5780 7182 8752 9975 |
| 0741 2166 3800 5728 7228 8712 | 1225 2522 4154 5911 7316 8775 |
| 0758 2176 3814 5786 7361 8727 | 1331 2556 4163 5919 7436 8939 |
| 0860 2413 4526 5819 7391 8870 | 1348 2609 4247 6088 7457 8985 |
| 0864 2551 4671 5855 7584 9130 | 1356 2725 4346 6100 7501 9117 |
| 1190 2596 4703 6084 7646 9204 | 1360 2947 4402 6201 7540 9185 |

## వైఎస్సార్సీ ప్రభుత్వం బిజెపి చేతిలో తోలుబొమ్మ

≫రించిన వైఎస్ విగ్రహాన్ని మరోసారి సందర్శించారు. ఈ సందర్భంగా టూరిజం పార్కు ఆవర ణలో విలేకర్లతో మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఆరోగ్యశ్రీ, ఉపాధిహామీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమం అమలు చేశారని అన్నారు. జగన్ ప్రభుత్వం బిజెపికి తొత్తుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 25 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తానని చెప్పిన జగన్ ఒక్కరోజు కూడా ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించలేదని ఆమె ఆరోపించారు. వైసీపికి, తెలుగుదేశానికి వేసిన ప్రతి ఓటు బిజెపికి వెళుతుందని ఆమె అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు సిబిఐ పొరపాటున ఎఫ్ఐఆర్‌లో చేర్చారని ఆ విషయం ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ తనకు స్వయంగా చెప్పారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ వైఎస్ షర్మిలఅన్నారు. 46లక్షల ఇళ్లను నిర్మించారని అన్నారు. రాజీవ్‌గాంధీ మరణానంతరం సిబిఐ ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు చేర్చినప్పుడు ఎంత బాధ పడ్డారో సోనియాగాంధీ చెప్పారని ఆ బాధ ఎలా ఉంటుందో తెలిసి కూడా వైఎస్సార్ కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తారని మదన పడ్డారని చెప్పారు. తెలియక పొరపాటున సమాచార లోపం వల్ల జరిగిన పొరపాటు అని అన్నారు. వైఎస్సార్ బిజెపి పార్టీకి వ్యతిరేకమని బిజెపి మతతత్వ పార్టీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 25 మంది ఎంపీలు ఉండి బిజెపికి బానిసలుగా ఉండి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సైతం బిజెపికి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా రాష్ట్రంలో బిజెపి రాజ్యమేలుతుందన్నారు. 15ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్న బిజెపిని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తారని అన్నారని ఇప్పుడెందుకు లొంగిపోయారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తామని రాహుల్‌గాంధీ అన్నారని అన్నారు.అంపురం నుంచి ఇచ్ఛాపురం వరకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన షర్మిల ప్రజల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ పార్టీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు చెప్పారు.అనంతరం ఆర్‌జె ఫంక్షన్ హాలు కార్యకర్తల సమావేశంలో మాట్లాడి ఎవరు వచ్చినా సరే పార్టీలోకి చేర్చుకుని కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వైఎస్సార్ కోరుకున్న రాహుల్‌గాంధీ ప్రధాని కావడం లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్, సిడబ్ల్యుసి సభ్యులు జె.డి.సీలం, మాజీ రాజ్యసభ ఎంపీ కె.వి.పి. రామచంద్రరావు, మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఈశ్వరి, నర్సింహమూర్తి, సీడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, టౌన్ కోఆర్డినేటర్ ఆలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా.9.50, ఆరుద్ర ఉ.6.26
వ.రా.7.21-9.04
దు.మ.12.04-12.49, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** అన్ని వ్యవహారాలలోనూ కొంత పురోభివృద్ధి కనబడుతుంది. కొన్ని చికాకులు కలవర పరుస్తాయి.

**వృషభం :** సంతాన కుటుంబ సంక్షేమం మానసికానందాన్ని కలిగిస్తుంది. ఆభరణాల కొనుగోలు

**మిథునం :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించండి. ఆర్థికపరంగా బాగుంటుంది.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం :** లౌక్యం లోపించటం వల్ల కొన్ని సమస్యలు ఏర్పడతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కన్య :** మంచిగా మాట్లాడే వారంతా మంచి వారు కాదని తెలుసుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది.

**తుల :** ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. జనాకర్షణ వస్తువులను కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం :** మీరు పనిచేసే కార్యాలయ ప్రదేశాలలో కొంత మార్పును గమనిస్తారు. ధనలాభం.

**ధనుస్సు :** ఆలోచనను ఆచరణలో పెట్టలేని బద్ధకం శరీరాన్ని ఆవహిస్తుంది. ప్రయాణాలు.

**మకరం :** ఆరోగ్యపరంగా ఊరట లభించినా ఉత్సాహం లోపిస్తుంది. కొన్ని విషయాలు బాగుంటాయి.

**కుంభం :** మంచి చెడులను తెలుసుకుని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. దైవదర్శనం.

**మీనం :** మీ పై చాడీలు చెప్పే సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగండి. తీర్థయాత్రలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 8మంది శాసనసభ్యులకు నోటీసులు

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నుంచి వైకాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన ముగ్గురు, జనసేననుంచి వైకాంగ్రెస్ పక్షానచేరిన ఒకరికి, వైకాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వెళ్ళిన నలుగురు ఎంఎల్ఏ లకు స్పీకరు తమ్మినేని సీతారామ్ నోటీసులు జారీ చేసారు.వారం లోపు వీరిపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో చెప్పాలని నోటీసులు జారీ చేసారు.ఈ పరిణామాలకు ముందు మూడేళ్లకు ముందు రాజీనామా చేసి విశాఖ నార్త్ ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావుకు స్పీకరు తమ్మినేని షాక్ ఇచ్చారు.ఆయన రాజీనామా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## కర్పూరి ఠాకూర్‌కు 'భారత రత్న'

≫ జయంతి కార్యక్రమానికి ఒకరోజు ముందే రాష్ట్రపతిభవన్‌నుంచి ఈ ప్రకటన వెలువడింది. 1970 డిసెంబరునుంచి 1971 జూన్‌మధ్యకాలంలోను, 1977 డిసెంబరునుంచి 1979 ఏప్రిల్ మధ్యకాలంలోను ఆయన బీహార్‌ముఖ్యమంత్రిగాపనిచేసారు. ప్రస్తుతం ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ నితీష్‌కుమార్ జెడియు నుంచి రాజ్యసభ ఎంపిగా కొనసాగుతున్నారు. ఠాకూర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ముంగేరి లాల్ కమిషన్ నివేదిక సిఫారసులను అమలుచేయాలని నిర్ణయించారని, ఆనాడు ఈ కమిషన్ వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని సిఫారసుచేసింది. ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనే కాకుండా ప్రముఖ సోషలిస్టు నాయకుడిగా కర్పూరి ఠాకూర్ వెలుగొందారు. ఆరోజుల్లోనే ఆయన్ను బీహార్‌ప్రజలు జన్‌నాయక్ కర్పూరీ ఠాకూర్ అని కొనియాడేవారు. ఠాకూర్‌కు భారతరత్న ఎంపికపై నితీష్‌కుమార్ హర్షం ప్రకటించారు. తాను ఇప్పటికే కర్పూరిఠాకూర్ సాబ్‌కు భారతరత్న ఇవ్వాలని సిఫారసులు కూడా పంపించానన్నారు. ఇలాంటి సిఫారసులను తాము 2007, 2017, 2018, 2019 సంవత్సరాల్లోకూడా కేంద్రానికి పంపించామని, ఇప్పటికయినా ఠాకూర్ సేవలను గుర్తించడం హర్షణీయమని నితీష్ పేర్కొన్నారు. ఇక ఠాకూర్‌పరంగాచూస్తే 1970వ ప్రాంతంలో కాంగ్రెస్సేతర మొట్టమొదటి సోషలిస్టు ముఖ్యమంత్రిగా వెలుగులోకి వచ్చారు. ఆయన హయాంలోనే బీహార్‌లోని వెనుకబడిన ప్రాంతాల్లో అనేక స్కూళ్లు, కళాశాలలు ఏర్పాటుచేసారు. అంతేకాకుండా బీహార్‌లో సంపూర్ణమద్యనిషేధం అమలుకు తెచ్చారు. బీహార్‌లోని సమస్తిపూర్‌జిల్లాలోని పితౌంఝియా గ్రామంలో గోకుల్‌ఠాకూర్, రామ్‌దులారి దేవిలకు జన్మించిన ఠాకూర్ బాల్యంనుంచే జాతీయ వాద సిద్ధాంతాలను అలవరుచుకున్నారు.



ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# పుట్టపర్తిలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

**పుట్టపర్తి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి పుట్టపర్తిలో శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు ఘనస్వాగతం లభించింది. మంగళవారం ముఖ్యమంత్రి గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 10:00 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకోగా, ఆయనకు రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సం యుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్మన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్‌ఆవుటా రమణారెడ్డి, పుట్టపర్తి ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధి చలం తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలీ కాప్టర్ నందు ఉరవకొండలో డ్వాక్రా మహిళలకు అందించే వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. తిరిగి ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రి 4:30 గంటలకు ఉరవకొండ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి పుట్టపర్తికి చేరుకొని 05:00 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్ళారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సత్యసాయి వినామాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## చంద్రబాబు హయాంలో దళితులపై జరిగిన దాడులు ఎక్కడా జరిగి ఉండవు : మంత్రి మేరుగ నాగార్జున

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** దళితులపై చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దాడులు దేశంలో ఎక్కడా జరిగి ఉండవని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. బీసీలపై పడి వారిని భయభ్రాంతులను చేసిన పరిస్థితి ఆ సమయంలో నెలకొందన్నారు. ఎంపీ నందిగామ సురేష్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీలను బాక్‌వర్డ్ గానే చంద్రబాబు చూశారని,బీసీను బాక్ బోన్ లాగా సిఎం జగన్ కాపాడుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌లు బిజెపితో కలిసి ఎన్నికలకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ రోజు ఎందుకు దూరంగా వెళ్ళారో,ఈ రోజు చంద్ర బాబుకు పవన్ ఎందుకు కలిసారో చెప్పాలన్నారు.

బీసీ,ఎస్సీ,మైనార్టీలను సిఎం జగన్ అక్కున చేర్చుకున్నారన్నారు. గత ప్రభుత్వాలు బీసీ,ఎస్సీలను మోసం చేశాయని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ విమరి ్శంచారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు సిఎం జగన్ అండగా ఉన్నారని వెల్లడించారు. ఎన్టీఆర్,వైఎస్సార్ తర్వాత బీసీలకు అండగా జగన్ నిలిచారన్నారు. కొన్ని సామాజిక వర్గాలనే చంద్రబాబు అందలం ఎక్కించారని తీవ్రంగా మండిపడ్డారు.

బాపట్ల ఎంపీగా అవకాశం వచ్చినా రాకపోయినా సీటు కోసం కాదు జగనన్న మనసులో చోటు కోసం పనిచేస్తానన్నారు. వచ్చే 25 ఏళ్ళు సిఎంగా జగనన్నే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ప్రజల ఆశీస్సులు జగనన్నకు ఎప్పుడూ ఉంటాయన్నారు. పంచాయితీ ఎన్నికల్లో కూడ గెలవని నారా లోకేష్‌ను తీసుకొచ్చి మూడు శాఖల మంత్రిగా చేసిన చంద్రబాబు మనుషులను వాడుకొని వదిలేయడంలో చంద్రబాబు కన్నా లోకేష్ మరీ ఎక్కువ దిట్ట అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

## అంగరంగవైభవంగా శంబరపోలమాంబ యాత్ర



రధా రోహణమైన పూజారి

**బొబ్బిలి;మక్కువ ,జనవరి23ప్రభాతవార్త:** అంగరంగవైభవంగా శంబరపోలమాంబ యాత్ర.పార్వతీపురం జిల్లా, మక్కువ మండలం శంబరగ్రామంలో ప్రతీ యాడాది శంబర పోలమాంబ యాత్ర జరపుకోవడం ఆయనవాయితీ మంగళవారం గిరిజనలు కులదైవంగా భావించే పోలమాంబ యాత్ర 3శతాబ్ధాలుగా ఇక్కడ అమ్మవారి జాతర జరుపుకోవడం విశేషం.ఈ జాతరకు లక్షల సంఖ్యలలో ఆంధ్రానుంచే కాదు,తెలంగాణ, ఒస్సా, క్షతీస్ఘడ్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు వస్తారు. ఈఏడాదికూడా అన్నిప్రాంతాలనుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించికొన్నారు.మంగలవారం మద్యాహన్నం 4.30గంటలకు ప్రారంభమయ్యేసిరిమానోత్స వంకు జిల్లా ఎస్పీవిక్రాంత్‌పాటిల్ పరివేక్షణలోసుమారు 650మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నడమం అమ్మవారి రదారోహన చేయడం జరిగింది. దేవదాయి శాఖ ఇఓ వివి సూర్యనారయణ, భక్తులకు ఏవిధమైన అసౌకర్యాం కలుగకుండా ఏర్పాటు చేపట్టారు. సిరిమాను 3గంటలకు పూజారి పేకాపు జగదీశ్వరరావు అధిరోహించారు. అనంతరం గ్రామంలో ఆనవాయితీ ప్రకాం గ్రామంలో ప్రధాన వీధులుగుండా రథం జయ జయధ్వణులు మద్య అంబరాన్నితాకిన సంబం భక్తులు కనువిందు చేసింది. సాలూరు. పాలకొండ, విజయనగరం ఆర్‌డీసి డిపోలనుంచి 170 బస్సులు నడుచున్నారు. నిఘానీడలో సంభరాలు ఎస్సీ స్వయ పరివేక్షణలోడ్రోనులు.సీసీ కెమారులు,ఎప్పటికప్పుడు క్రైం టీంలు ,షీ టీంలలోతోపాటు మఫ్టీలో మహిళా ,పురుష పోలీసులు పరివేక్షణ చేసారు.ఏవిధమైనవిద్యుత్ సమస్యరాకుండా విద్యుత్‌వాఖ తగు చర్యలుతీసుకొన్నారు. అర్‌డిఓ హేమలత యాత్రా స్థల వద్దనుంచే పరివేక్షణ చేస్తున్నారు. అమ్మవారిని ధర్శించుకొన్న ప్రముఖులు రాష్ట్రఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జిశ్రీనివాసరావు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, అతని సోదరులు వేణుగోపాలనాయుడు,మక్కువ ఎపిపి మర్రిపోలమ్మ మండలపార్టీ ప్రెసిడెంటు మామిడి రంగునాయుడు తదితరులు దర్శించుకొన్నారు.



## వైఎస్సార్సీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు సామాన్య ప్రజలే

### సిఎం స్టార్ క్యాంపెయినర్ల అంశంపై 'సోమిరెడ్డి' సెటైర్

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం బహిరంగ సభలో చెప్పింది 100శాతం నిజమని, 2024 ఎన్నికలకు జనమే స్టార్ క్యాంపెయినర్లు అని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపే ఎన్నికల యుద్ధంలో సామాన్యప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని వ్యాఖ్యానించారు.. జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి,దగ్గాపడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినరే అంటూ పేర్కొన్నారు.. ప్రభుత్వ బాదుడుతో బలైన ప్రతి పేదవాడు, అణచివేతకు గురైన ప్రతి బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సోదరుడు కూడ వైకాపాను కూల్చే స్టార్‌క్యాంపెయినర్లే అంటూ పేర్కొన్నారు.

## అడవి బిడ్డల మరణఘోషపై సమీక్ష చేయండి: చంద్రబాబు



**అమరావతి, జనవరి 23, ప్రభాత వార్త ప్రతి నిధి:** విజయనగరం జిల్లా శృంగ వరపు కోట మండలం చిట్టం పాడులో గంగ మ్మ , ఆమె 6 నెలల కొడుకు మరణించి 15 రోజులు కాకముందే అదే గ్రామంలో ఏడాదిన్నర చిన్నారి ప్రవీణ్ మృతిచెందాడనే విషయం తనను కలచివేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.. ఆసుపత్రికి తీసుకెళ్లటానికి 7 కి.మీ మోసుకెళ్లారని, బిడ్డ చనిపోయాక మృతదేహాన్ని తీసుకువెళ్లటానికి అంబులెన్స్ ఇవ్వకపోతే రూ.3వేలు అప్పుచేసి ప్రైవేటు వాహనంలో రైల్వేస్టేషన్‌కు తెచ్చారని పేర్కొనారు. పేదల చనిపోతే వారి మృతదేహాలు తరలించటానికి అంబులెన్స్ ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏమిటీ ఈ అమానవీయ పరిస్థితి అంటూ నిలదీశారు. ఈ పెత్తందారు సిఎంకు ఎలాగూ పేదల గోడు పట్టదని, అందుకే రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరుతున్నానని తెలిపారు. కనీసం మీరైనా దయచేసి ఆ అడవి బిడ్డల మరణఘోషపై ఒక్కసారి సమీక్ష చేయండి.. తగు చర్యలు తీసుకోండి..అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# తిరుమల సమాచారం

## రేపు రామకృష్ణతీర్థ ముక్కోటి - గరుడసేవ



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** పుష్యమినక్షత్రం పౌర్ణమిఘడియల్లో శేషాచలం కొండల్లోని పవిత్రమైన పుణ్యతీర్థాలలో రామకృష్ణ తీర్థం ఒకటి. ఈ తీర్థంలో ఈనెల 25వతేదీ గురువారం(రేపు) ముక్కోటి వైభవంగా జరగనుంది. తిరుమలకొండల్లో 3.50కోట్ల పుణ్యతీర్థాలలో స్వామిపుష్కరిణితీర్థం, కుమారధారతీర్థం, తుంబురుతీర్థం. రామకృష్ణతీర్థం, ఆకాశగంగతీర్థం, పాప వినాశనతీర్థం, పాండవతీర్థం ముఖ్యమైనవి.ఈ తీర్థాలలో స్నానమాచరిస్తే భక్తులు పరమపావనులై ముక్తికి మార్గం పొందుతారు.

25వతేద పౌర్ణమి ఘడియల్లో రామకృష్ణతీర్థంలో భక్తులు పుణ్యాస్నానాలాచరించి పూజలు చేయనున్నారు. కాగా గురువారం పున్నమి గరుడసేవ జరగనుంది.

## నల్లమల అడవుల్లోకి ఆరవ చిరుత



తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి: అలిపిరి కాలినడకమార్గంలో గత ఏడాది ఆగస్టు 11వతేదీ రాత్రి ఆరేళ్ళ లక్షితపై దాడిచేసి చంపిన చిరుతపులి తిరుపతి ఎస్వీజూపార్కులో బంధీగానే ఉంది. బాలికపై దాడిచేసిన చిరుతను పట్టివేతలో టిటిడి అటవీశాఖ, ప్రభుత్వ అటవీశాఖ, విజిలెన్స్ సంయుక్తంగా ట్రాఫ్ కెమెరాల ద్వారా గుర్తించి బంధీ చేసిన విషయం విదితమే. బాలికపై దాడిచేసిన ఘటనతో అప్పట్లోనే అప్రమత్తమైన టిటిడి అధికారులు అలిపిరి కాలినడక మార్గం అనుకుని ఉన్న అటవీప్రాంతంపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ కదలికల్లో చిరుతలను బంధీ చేస్తూ వచ్చారు. ఇలా వరుసగా అడపాదడపా పట్టుబడిన ఆరు చిరుతల్లో ఇప్పటికే మూడు చిరుత పులులకు విముక్తి కల్పించి నల్లమల అడవుల్లో వదలిపెట్టేశారు. తాజాగా ఆరవ చిరుతను వదలిన అటవీఅధికారులు లక్షితపై దాడిచేసిన చిరుతల్లో మూడవసారి, నాల్గవసారి పట్టుబడిన చిరుతలను తిరుపతి జూపార్కులోనే ఉంచారు. ఈరెండు చిరుతల్లో ఏది బాలికపై దాడిచేసి చంపితినిందనే ఆధారాలు గుర్తించాల్సి ఉంది. అడవుల్లో యధేచ్ఛగా తిరిగే చిరుతలను బంధించినా వాటి పోషణభారం జూపార్కుకు భారంగానే మారింది. ఈ నేపథ్యంలో బంధీగా ఉన్న చిరుతలకు విముక్తికల్పిస్తున్నారు. ప్రస్తుతం రెండు చిరుతలు మాత్రం జూలోనే బంధీగా ఉన్నాయి. గత ఏడాది తొలుత కాలినడక మార్గంలో జూన్ 22వతేదీ సాయంత్రం కర్నూలు జిల్లాకు చెందిన నాలుగేళ్ళ కౌశిక్ తల్లిదండ్రులతో కాలినడకన మెట్లపై వస్తుండగా ఏడవమైలు సమీపంలో చిరుతపులి దాడిచేసి బాలుడ్ని లాక్కెళ్ళింది.ఆ రోజు అతని కుటుంబసభ్యులు,స్థానికులు గమనించి అప్రమత్తంగా వెంటబడటంతో దాడిచేసి ఏడాదిన్నర వయస్సున్న చిరుత బాబును గాయాలతో వదలిపెట్టింది. దేవుని దయతో బాలుడు కోలుకుని క్షేమంగా ఇంటికెళ్ళాడు. ఆగస్టు 12వతేదీ రాత్రి ఒంటిరిగా వేగంగా మెట్లపై నడుస్తున్న చిన్నారి పై చిరుతపులి దాడిచేసి లాక్కెళ్ళి గొంతునులిమి ఆపై ముఖం పూర్తిగా పీక్కుతిని దారుణంగా చంపితినడం విషాదఘటన విదితమే. ఈనేపథ్యంలో చిరుతలను బంధించారు. ఇప్పుడు వాటికి విముక్తికల్పిస్తున్నారు. నడకమార్గాల్లో భక్తుల భద్రతకు టిటిడి అన్ని చర్యలు తీసుకుంది.

## శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలలో క్రికెటర్ శ్రీకాంత్



**తిరుమల,జనవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కె.శ్రీకాంత్ మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి అతిథిగృహాల ప్రాంతంలో బసచేసిన ఆయన బుధవారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకోనున్నారు.

## ఎన్నికల్లో లబ్ధి, రాజకీయ కుట్రలో భాగమే జగన్ బిసి కులగణన

### - జగన్‌రెడ్డిని నమ్మి కుట్రలో పావులుగా మారొద్దని బిసిలను కోరుతున్నాం -మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగన్‌రెడ్డి చేపట్టిన బిసీ కులగణన, ఎన్నికల్లో లబ్ధి, రాజీకీయ కుట్రలోభాగమే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. బీసీలకు మంచి చేయాలని, వారిని ఉద్ధరించాలని జగన్‌రెడ్డికి ఉంటే ఇన్నేళ్ళునగా కులగణనపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు ఒత్తిడి చేయలేదన్నారు.. మంగళవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు.. తన ఎంపిలతో పార్లమెంట్‌లో కులగణనపై ఎందుకు మాట్లాడించలేదని ప్రశ్నించారు.. అడగాల్సిన చోట అడగకుండా మాట్లాడాల్సినపుడు మాట్లాడకఉండా బీసీల కులగణన పేరుతోకుట్రలు చేయటం జగన్‌రెడ్డి రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమన్నారు.. 76 మంది బీసీ నేతలను దారుణంగా చంపించి, వేలమందిని తప్పుడు కేసుల్లో జైళ్లకు పంపిన జగన్‌రెడ్డి బిసిలకు న్యాయం చేస్తారా? అని అన్నారు.. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే సామాజిక వర్గాల వారీగా ప్రజల వివరాలు పాలకుకు తెలియాల్సి ఉందని, అలా తెలిస్తేనేన తదనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.. 1881 నుంచి 1931 వరకు ఐదుసార్లు బ్రిటీషు ప్రభుత్వం దేశ జనాభా లెక్కిస్తే అందులో కులాలవారీగా కూడ వివరాలు సేకరించారని, స్వాతంత్ర్యానంతరం, 1953లో ఏర్పాటైన కాకా ఖలేల్కర్ కమిషన్ కూడా సంక్షేమ పథకాల అమలు, సమాజంలో వివిధ వర్గాల విభజన సక్రమంగా జరగటం కోసం కులగణన అవసరమని స్పష్టంగా చెప్పిందన్నారు.. 1979లో వచ్చిన మండల్ కమిషన్ కూడిదే విధమైన వాదన విన్పించిందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని టిడిపి ప్రభుత్వం2014లోనే కులగణన చేయాలనికేంద్రానికి సిఫార్సు చేసిందన్నారు.. ఇన్ని సిఫార్సులున్నా.. ఇంత మంది డిమాండ్ చేస్తున్నా కేంద్రం జనాభా లెక్కలతోపాటు కులగణన చేపట్టని కారణంగా సమాజంలో సగానికి పైగా ఉన్న బలహీనవర్గాలు విద్య, ఉద్యోగాల్లో 27శాతానికి మించి ప్రతిఫలం పొందలేకపోతున్నాయని తెలిపారు.. బిసి కులగణనపై జగన్‌రెడ్డికి చిత్తవుద్ధి, ఆసక్తి లేవన్నారు. కేవలం రాజకీయ కుట్రల్లో భాగంగా, ఎన్నికల్లో లబ్ధికోసమే అసమగ్రంగా కులగణన చేయిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి వచ్చే ఎన్నికల అనంతరం ఇంటికి పోతున్నారన్నారు.



## అధికారంలోకి వచ్చేది టిడిపినే

### : తెలుగు యువత ఉపాధ్యక్షుడు హాసీం బేగ్

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ అధికారం లోకి వస్తుందని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హాసీంబేగ్ పేర్కొన్నారు. టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆఫీస్‌లో భారీ కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు,తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హాసీం బేగ్‌లు కేక్‌ను కట్ చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ వైసిపి పార్టీకి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతనపాటి నాగభూషణం,గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి కృష్ణ,కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్,ఎన్‌ఎ బేగ్,నాగబాబు,కొసరాజు సాయిరాం,రాష్ట్ర తెలుగు యువత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఇళ్లపై రుణాలు రూ.10లక్షలు బైలా సవరణకు సన్నాహాలు

### - ఆదివారం పని దినం: శుక్రవారం సెలవు :చైర్మన్ శెట్టిపల్లి సురేష్

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో ఇక మీదట ఇళ్ళపై మంజూరు చేస్తున్న రుణాలను రూ.10లక్షలు అందించుటకు బైలాను సవరించే ప్రయత్నం చేస్తున్నామని బ్యాంకు చైర్మెన్ శెట్టిపల్లి సురేష్ తెలిపారు. మంగళవారం బ్యాంకులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఖాతాదారుల సౌకర్యార్థం ఇక మీదట బ్యాంకు ఆదివారం పని చేస్తుందని శుక్రవారం సిబ్బంది సెలవులు తీసుకోవటానికి అంగీకరించారని వివరించారు.బ్యాంకున అభివృద్ధి పథంలో నడుపుటకు సిబ్బంది సహాకారం ఒక ఎత్తు అయితే పాలకులు ప్రభుత్వం నుంచి అనుమతులు సాదించుటకు ఎనలేని చొరవ చూపుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవను వివరించారు.అడుమాన అప్పులను గతంలో రూ.2లక్షలు ఇచ్చే వారని ప్రస్తుతం ఎంఎల్ఏ చొరవతో రూ.5లక్షలు ఇస్తున్నామని దానిని రూ.10లక్షలకు పెంచుటకు అవసరమైన బబైలాను సవరించుటకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అంతేకాక ఇంటిపై అందించే అప్పులపై వడ్డీలను గతంలో 15శాతం వసూలు చేసే వారని అయితే దానిని 12శాతానికి తగ్గించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకును నమ్మి డిపాజిట్లు చేసిన వారికి 2000 సంవత్సరం నుంచి చెల్లించాల్సిన పెండింగ్‌లో ఉన్న డివిడెంట్లను8శాతం వడ్డీని ఆయా ఖాతాదారుల ఖాతాలకు జమచేయటం జరిగిందన్నారు. బ్యాంకు నందు పూర్తిగా కంప్యూటరీకరణ చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొంత భాగం చేసామని చైర్మెన్ వివరించారు. త్వరలో ఎటిఎం సేవలను అందించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక ఖాళీ స్థలాల్లో కొత్త ఇళ్ళు నిర్మించుకునే వారి కోసం ప్రత్యేకంగా ప్రణాళిక, తక్కువ వడ్డీలతో రుణ సౌకర్యంతో పాటు వ్యక్తిగత రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ సురేష్ తెలిపారు.

## ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల బదలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలో ఎస్సై కంటే పై స్థాయి అధికారుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.సార్వనరతిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖలో ఎస్సై కంటే పై స్థాయి అధికారుల బదిలీలకు సంబంధించా మార్గదర్శకాలపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ సోమవారం ఉత్తర్వులుజారీ చేశారు. ఆయా అధికారులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదని. పాత ఉమ్మడి జిల్లాను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నెలఖరు నాటికి మూడేళ్ల పాటు ఒకే జిల్లాలో ఉంటేతప్పనిసరిగా బదిలీ చేయాలని స్పష్టం చేశారు. పదోననతి పొంది, అదే జిల్లాలో పని చేస్తున్నప్పటికీ ఆ కాలానినన కూడా లెక్కించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఉండే అధికారులకు ఈ బదిలీలువర్తించబోవన్నారు. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదళంలో అర్హులైన అధికారులను దాదాపు ఆయా శాఖల పరిధిలోనే బదిలీలు చేయాలని సూచించారు. ఎక్కువ మద్యం అమ్మకాలున్న జిల్లా నుంచి అధికారులను, తక్కువ అమ్మకాలుండే చోట్లకు మార్చాలన్నారు. పదోన్నతులు పొందే అధికారులకు సీనియార్టీ ప్రకారం వారికి తొలుత అవకాశమున్న స్థానాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని తెలిపారు. మార్చి నెలాఖ రుకు పదవీ విరమణ పొందేవారినికదపొద్దని వెల్లడించారు.

## రెగ్యులర్ ఇఓ లేక గాడితప్పుతున్న శివయ్య పరిపాలన

**శ్రీకాళహస్తి,జనవరి 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల పరిపాలన గాడితప్పింది, ఆలయంలోపల దళారుల అడ్డాగా మారింది.అడ్డదారి దర్శనాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక ఓ వైపు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, మరో వైపు దేవాదాయశాఖ నుంచి వచ్చే ఆదేశాలు ఇక్కడ చెత్తబుట్టదాఖలుగా మారింది. పేరుకు సంస్కరణలు ఆచరణలో శూన్యం అన్నట్లు మారింది. ఇక్కడకు వచ్చిన భక్తులు ఆలయంలో జరుగుతున్న దోపిడిపై పెదవి విరుస్తున్నారు. ఆలయంలో ఉచిత సేవకుల హావా పెచ్చుపెరిగింది. పాలకులు ఇదో ఉపాధి కల్పనా కేంద్రంగా మార్చుకున్నారు. దాంతో ఉచిత సేవకులు ఇక్కడ అడుగుపెట్టింది మొదలు సాయంత్రానికి ఎలా కనీసం ఐదువేల రూపాయలు తీసుకెళ్ళాలి అనే దృష్టితోనే ఉంటున్నారు.

**ఒక అధికారి రెండు ఆలయాల బాధ్యత:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం కనీసం 20వేల మంది శివభక్తులు వస్తున్నారు. వారంలో ఏదో ఒక రోజు తప్ప మిగిలిన రోజుల్లో భక్తుల తాకిడి అత్యధికంగా ఉంటుంది. అయితే ఇక్కడ ఆలయాధికారిగా పని చేస్తున్న ఇఓ విజయవాడ అధికారిగా శ్రీకాళహస్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన పరిపాలనా సమర్థుడే కానీ ఆయనకు శ్రీకాళహస్తి ఆలయం ఒక బాధ్యత మాత్రమే. దాంతో రెగ్యూలర్ ఇఓ లేక ఇక్కడ పరిపాలన పూర్తిగా గాడితప్పుతోంది.ఈ సమస్యను ప్రజా ప్రతినిధి ఎందుకు గుర్తించటం లేదో పరమేశ్వరునికే ఎరుక.

**ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు:** ఆలయానికి శివయ్య ఆదాయానికి గండికొడుతున్న వారి దోపిడిని అరికట్టుటకు టిక్కెట్టు ఖరారు చేయటం అభినందనీయమే.ఈ టిక్కెట్ల వ్యవహారం కూడా రోజు రచ్చకెక్కుతుంది. ఇక్కడ ఆంక్షలు ఒక్క మీడియాకే అన్నట్లు మారింది. అయితే అంతరాలయంలో ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్టు ఖరారు చేస్తే ప్రతి ఒక్కరు కొనుగోలు చేస్తే సామాన్య భక్తుల మాటేమిటి? ఈ నిర్ణయం స్వామి అమ్మవార్ల గేట్ల వద్ద పని చేసే సిబ్బందికి కత్తిమీద సాములా మారనుంది. అయితే చైర్మెన్ విధి విధానాలు రూపొందిస్తామని చెబుతున్నారు. ఇది ఎంత వరకు సాధ్యమో మరోసారి పరిశీలించుకుంటే బాగుంటుంది.ప్రస్తుతం అంతరాలయ దర్శనం అంటూ తప్పని సరిగా పంచె ధరించాల్సి ఉంది. అధికారికంగా టిక్కెట్లు ఖరారు చేస్తే శివయ్యకు ఆదాయాలు చేకూరుతాయి కానీ సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితిని అధికారులు,పాలకులు ఎందుకు గుర్తించరనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో కూడా ప్రత్యేకాశీర్వచనం ఉండేది. అయితే ఈ టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే అశీర్వదించి తీర్థ ప్రసాదాలను కండువాలను అందించే వారు.

ఈ విధానం కొంత కాలం మరుగున పడింది. ప్రస్తుతం మళ్ళీ ప్రత్యేకాశీర్వచనం టిక్కెట్లు జారి చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిట్ నెం. 04/టి.ఒ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 18.01.2024
కొవ్వూరు డివిజన్ వారి పరిధిలో "తూర్పుగోదావరి జిల్లాలో గోపాలపురం కాటకోటేశ్వరం రోడ్డు కిమీ 20.400 నుండి కిమీ 25.00 వరకు అత్యవసర మరమ్మతులు పని నిమిత్తం" రూ.15.00 లక్షలకు టెండర్లు స్వీకరణకు తేది: 24.01.2024 నుండి 07.02.2024 మ.3.30గం. వరకు, ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి వివరాలను www.tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్ (ర.భ), కొవ్వూరు: డివిజన్, తూ.గో.జిల్లా.
DIPR.No. 12546/CL/Advt/1/1/2022-23 తేదీ: 23.01.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.:91/2023-24/CE (GVMC)/SE(Mech)/EE (Mech)/DB/Dt: 23.01.2024
Number of Works : 1, Legacy Qty - 2.51 Lakh M.T
Tender published Dt. : 24-01-2024, Closing Date: 07.02.2024 @ 4.00 P.M.,
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in,
O/o the S.E (Mech), Cell No.8187899151 For Commissioner

వార్త


ఇతరులకు ఉదారంగా ఇచ్చిన దానినే చనిపోయిన వ్యక్తి తన పిడికిలితో తీసుకెళతాడు.

-ఎల్బర్ట్ హబ్బర్డ్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు

కుల,మత, వర్గ,లింగబేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో మన రాజ్యాంగాన్ని రూపొందించారు పెద్దలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకుతల్గో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చిపిప్పి చేస్తూ కోట్లాదిరూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది.నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. అందులోనూ ఇటీవల కాలంలో వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి.ఇటీవల దేశంలో కాల్‌మనీ వ్యవహారం అదుపు తప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. ఇది సెక్స్‌రాకెట్‌గా కూడా రూపాంతరం చెందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పోలీసుల దర్యాప్తులో గతంలో విషయాలు పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కూడా కలుగుతున్నది. సకాలంలో చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బుల వసూళ్లలో వారు అనుసరిస్తున్న విధానాలు, ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొల్పిస్తున్నాయి. అవసరానికి డబ్బు కావాల్సిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే చాలు డబ్బు ఆగమేఘాల మీద ఫోన్‌చేసిన వారి ఇంటివద్దకు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్లు, స్టాంపు కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి నిమిషాల్లో డబ్బు ఇచ్చి అవసరమైన చోట సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుంటారు. పరిస్థితులను బట్టి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వడ్డీనినిర్ణయిస్తారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు ఇంత తొందరల్లో రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తిచెందుతారు. అవసరం అలాంటిది. ఆ తర్వాత మొదలవుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదంతో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పుతీరలేదంటే వడ్డీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలే కాదు వారు డబ్బు వసూలుకు వచ్చిపోయేందుకు అయ్యే ఖర్చును కూడా అందులో వేస్తారు. ఇలా చక్రవడ్డీలతో వ్యాపారం చేసుకునే వ్యాపారులగూర్చి గతంలో విన్నాం, కన్నాం. ఇటీవల బయటపడుతున్న వ్యవహారాలు మరో అడుగు ముందుకు పడుతున్నాయి. సమయానికి డబ్బు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నవారిలో కొందరిని భయపెట్టి, బెదిరించి లైంగిక దాడులకు పాల్పడి అవి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెలువడుతున్న ఆరోపణలకు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు బలం చేకూరుస్తున్నాయి. ఈ కాల్‌మనీ వ్యవహారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు.ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది.ఈ కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు ఛిద్రమైపోతున్నాయి. ఇన్నేళ్లుగా విచ్చలవిడిగా జరుగుతున్నా బాధితులు ఫిర్యాదులు చేయడానికి అంతగా ముందుకు రావడం లేదు. ఇందుకు కారణం అధికారులపైన పాలకులపైన విశ్వాసం లేకపోవడమే. ఫిర్యాదులు చేయడంవల్ల ఒరిగేదేమీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపుఅడుగులు వేయ నీయడం లేదు. ఈ కేసులే కాదు.ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక బలవంతంగా తనువు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి ఇష్టపడడం లేదు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగంచేస్తున్న ఒక మహిళ అవమానాలు, వేధింపులు భరించలేక నిండు జీవితాన్ని బలి తీసుకున్నది. పోని ధైర్యంచేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా ఉన్నారు. మమ్మల్ని అడిగి డబ్బు తీసుకున్నారా? డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవరానికి తీసుకున్నావు కదా? అంటూ కొందరు పోలీసు అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా ఎంతవరకు రుజువు అవుతాయని చెప్పలేని పరిస్థితి. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అందుకే ధైర్యం పెరిగిపోతున్నది. బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బును పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఇలా ఎన్నో జరుగుతు న్నాయి. కాల్‌మనీ ఉదంతాల్లో కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఏదోరకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ కాల్‌మనీ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ అప్పులు ఇవ్వడం ఇష్టానుసారంగా వడ్డీలు వసూలు చేయడం లాంటివి ఏదో రహస్యంగా జరగడం లేదు. బహిరంగంగానే జరుగుతున్నాయి. పోలీసులకు కూడా తెలియంది కాదు. ఇప్పటికైనా పాలకులు ఈ అరాచకాలను కూకటి వేళ్లతో పెకిలించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

జీవితంలో తృప్తి పడటం నేర్చుకున్న వ్యక్తి ఎన్నడూ విచారానికి గురికాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



ఇలియట్

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### సాకారమైన శతాబ్దాల నిరీక్షణ

శ్రీరామ మందిరం లేని గ్రామం దేశంలో లేదంటే అతిశయోక్తికాదు.భారతదేశం ఆలయాలకు పుట్టినిల్లు. పుణ్యక్షేత్రాలకు దివ్వధామం. అటువంటి నేలపై నడయాడిన శ్రీరామచంద్రుని జన్మస్థలమైన అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగి బాల రామునికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. ఆ ప్రత్యక్ష క్షణాలను వీక్షించి దేశం పులకించిపోయింది. బాలరాముని రూపం చూడడానికి కళ్లు చాలడం లేదు. మందిరనిర్మాణంపై దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో నలుగుతున్న వివాదాలను సుప్రీంకోర్టు పరిష్కరించింది. ప్రధాని నరేంద్రమోడీ ప్రాణప్రతిష్ఠ ప్రక్రియలో భక్తిశ్రద్ధలు, చిత్తశుద్ధి చూపడమే కాక ఆలయ నిర్మాణ జాప్యానికి రాముని క్షమించమనిప్రజల మనసుదోచుకున్నారు.మంచి రవాణా సౌకర్యంకలిగిన అయోధ్య భవిష్యత్తులో గొప్ప పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది అనడటంలో అతిశయోక్తికాదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రాక్షసక్రీడ జూదం

జూదాన్ని వదిలించుకోకపోతే మనవాళి కోరి కోరి పతనావస్థను కొనితెచ్చుకున్నట్లే. ఒక విధంగా చెప్పాలంటే జూదం అనేది మన జీవితాలకు ఓ మరణదండన వంటిది. పొరపాటునజూదంఅనే ఉచ్చులోచిక్కుకున్నామంటే మన బతుకులు ఇక కుక్కలు చింపిన విస్తరే. అటు డబ్బు గుల్ల, ఇటు కీర్తి ప్రతిష్టలు మసకబారడం తథ్యం. జూదం మానవాళిపాలిట ఓ నరకరూపం. ఒక్కసారి జూదానికి బానిసలు అయ్యామో మన బతుకులు ఒక అరణ్యరోదనే. జూదం అనేది ఓ పైశాచిక వ్యసనం. జూదం మన కుటుంబాలలో నిప్పులు పోసే ఓ రాక్షస క్రీడ.జూదం అంటే కోడిపందాలు కావొచ్చు, క్రికెట్ బెట్టింగ్స్ కావొచ్చు.ప్లేయింగ్‌కార్డ్స్,రమ్మీ ఆడటం కావొచ్చు. జూదం జోలికి వెళ్లని వాడి జీవితం ధన్యం.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గోనె సంచుల కుంభకోణం

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలో సివిల్ సప్లైశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఒకప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో గతంలో గోనెసంచుల అవినీతి జరిగింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగింది. అట్టి వారిపై ప్రభుత్వం సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి ప్రజలకు రైతులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రైతన్న దశ మారేదెప్పుడు

యావత్ దేశానికి పట్టెడు అన్నం పెట్టేవాడు రైతన్న. అయితే నిత్యం వ్యవసాయరంగంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏటికిఎదురీతూనే ఉంటాడు. కర్షడి చావుకి సవాలక్ష కారణాలు ఉన్నట్లు దేశంలోని చిన్న,సన్నకారు రైతులు అంతగా రాణించలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులోప్రధానమైనవి వ్యవసాయ కూలీల రోజు వేతనాలు రోజురోజుకు అంతకంతకు పెరిగిపోవడం, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తాను పండించిన పంటకు గిట్టుబాటుధర లేకపోవడం, పేదరికం మూలాన తమపొలంపై పెట్టుబడులు పెట్టలేకపోవడం, తాము పంటలకు వేసే మందులు, తమపొలంలో విత్తనాలు విత్తే సమయంలో వాటి ధరలు విపరీతంగా ఉండటం, విత్తనాలు కొనడానికి పోతే కొరివి అమ్మడానికి పోతే అడవి. ఎన్నో కారణాలతో ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు తమ వ్యవసాయ రంగంలో విజయవంతమైన వ్యక్తులుగా నిలువలేకపోతున్నారు.

-బి.మధుపాళి, బేతంచెర్ల

### చర్యలు చేపట్టాలి

భారతీయ రైల్వేలో ఇదివరకు మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగితే, మొన్నీమధ్య సిగ్నలింగ్ వ్యవస్థల వైఫల్యం కూడా తోడయి రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారింది. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా ఉన్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి,సమయపాలనను పెంచటం బాగానే ఉన్నా, ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాలి. రైల్వే ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని, కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన శిక్షణ ఉండటం లేదని అనేకులు అంటున్నారు. రైల్వేలో భద్రత డొల్లగా మార్చి, రైల్వేలో భద్రతని ప్రశ్నార్థకం చేయక, అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలి.

–మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో,ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యంవైపు వెళ్లడంలేదు.విశాఖ కెజిహెచ్‌లో ఇవిఉన్నా నామమాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడంలేదు. ప్రైవేట్ హోమియో, ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చట్టాల్లోనే బాలికల రక్షణ!

*సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతంచేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు,జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.*



రామకిష్టయ్య సంగనభట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమా జంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్యసంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది.వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008నుంచి దీన్ని యేటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం,విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజు అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పడావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించడానికి జరుపుకుంటారు.బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవలకాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతోసహా ఆధునికతవైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడలెసెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం. చిన్న వయసులోనే ముద్రపడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు




నేడు జాతీయ బాలికా దినోత్సవం

కీలకపాత్ర పోషిస్తున్నట్లు తేలింది.నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడం లేదు. సమాజంలో అమ్మాయిలు,మహిళలకు రక్షణ కరవవుతున్నది.ఎంతోమంది ఆడపిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు.ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణహత్యలు నివారణ కోసం 1994లోనే చట్టంతెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలులేవు. దేశంలో నానాటికీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూనే ఉంది. ఇది ఇలా కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్యవివాహాల్లో 40 శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది. ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40 శాతానికిపైగా పదోతరగతి కంటే ముందే బడి మానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడం లేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారతదేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం ఉన్నారు. పంతొమ్మిది ఏళ్ల నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య 41శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ,అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక వివక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది.పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికలసంఖ్య దేశంలో దాదాపు డెబ్బైశాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మికశక్తి, వారి ఆదాయం, అక్షరాస్యతస్థాయి, జననాల విషయం,తదితర అంశాల్లో అధమస్థాయిలో ఉన్న 20దేశాల్లో మనదేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషుల కన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో,చదువులో మొదలుకుని ఆటలదాకా రాణిస్తున్నారు.పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులోఉంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభైశాతానికిపైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది.సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి.స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.

# గాజాలో మారణకాండ ఆగేదెలా?

డి.జె.మోహన్‌రావు


అన్ని యుద్ధాలలో ఎక్కువగా బాధపడేదిపిల్లలే. యుద్ధాలకు కూడా నియమాలు ఉంటాయి. అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం ఏ పిల్లవాడు కూడా అవసరమైన సేవలకు మానవతా దృక్పథానికి దూరం కాకూడదు. సాయుధ పోరాటంలో ఏ పిల్లవాడిని బందీగా ఉంచకూడదు. ఏ విధంగానూ వారిని యుద్ధంలో భాగస్వామ్యం చేయకూడదు. వారిని సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. ఆస్పత్రులు, పాఠశాల మీద బాంబుదాడులు చేపట్టకూడదు. వీటికి విరుద్ధంగా గాజాలో ఇజ్రాయిల్ ప్రవర్తిస్తుంది. ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని దాడులకు ప్రతిస్పందనగా గాజాపై దాడులు మొదలయ్యాయి. గాజా స్ట్రిప్‌లో పెరుగుతున్న శత్రుత్వాలు పిల్లలు, కుటుంబాలపై విపత్కర ప్రభావాన్ని చూపుతున్నాయి. పిల్లలు ప్రమాదకర స్థాయిలో చనిపోతున్నారు. వేలాది మంది మరణించారు. వేలాది మంది గాయపడ్డారు.గాజాస్ట్రిప్‌లో 19 లక్షలకుపైగా నప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని అంచనా వేయబడింది. వారిలో సగంమంది పిల్లలే. వారికి తగినంత నీరు,ఆహారం, మందులు అందుబాటులోలేవు.వారి గృహాలు నాశనం చేయబడ్డాయి. వారి కుటుంబాలు చీలిపోయాయి. తల్లులు ప్రసవించే ముందు, ప్రసవ సమయంలో, తరువాత తగిన వైద్య సంరక్షణ, పోషకాహారం,రక్షణను పొందడంలో అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే అవకాశం లేకపోవడంతో గాజాలో హెపటైటిస్-ఎ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సమాచారం ప్రకారం సగటున 500 మంది ఒకే టాయిలెట్‌ను వాడుతున్నారు. రెండువేల మందికిపైగా ప్రజలు ఒకే షవర్‌ని ఉపయోగించుతున్నారు. ఇది వ్యాధివ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది. ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో అతిసారం కేసులు 2023 చివరి మూడు నెలల్లో నమోదైన కేసుల సంఖ్య 2022లో అదే కాలంలో వచ్చిన కేసుల కంటే 26 రెట్లు ఎక్కువగా నమోదయ్యాయి. బలహీనంగా ఉన్న తల్లులు వారి నవజాత శిశువులకు పాలివ్వలేని పరిస్థితి గాజాలో ఉంది.యుద్ధం ప్రారంభమైన 105రోజుల నుండి ఆగకుండా బాంబుదాడులు, స్థానభ్రంశం నేరుగా నవజాత శిశువులపై ప్రభావం చూపుతుంది.ఫలితంగా పోషకాహారలోపం, ఇతర ఆరోగ్య సమస్యలు అధికం అవుతున్నాయి.రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసుఉన్న సుమారు 1,35,000 మంది పిల్లలు ఈ రోజు తీవ్రమైన పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. తాత్కాలిక ఆశ్రయాలు, పేవలవమైన పోషణ, అసురక్షిత నీరు వంటి అమానవీయ పరిస్థితులు కనబడుతున్నాయి.గాజాలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం దాదాపు 25వేల మంది మరణించినట్లు నివేదించబడిన నివేదికలపై యుయన్ మానవ హక్కుల కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఇందులో 70 శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నారు.కనీసం మరో 61,500 మంది గాయపడ్డారు.ఇంకా అనేక వేలమంది శిథిలాల కింద ఉన్నారు. ఖాన్ యూనిస్‌లోని నాజర్ మెడికల్ కాంప్లెక్స్‌లో యుద్ధానికి ముందు ఉన్న వైద్యులు 24 మందితో పోలిస్తే ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇంటెన్సివ్ కేర్ పడకలు 45 నుండి 14కి తగ్గాయి. ప్రారంభంలో ఉన్న 20 మంది నర్సులలో నలుగురు మాత్రమే అందుబాటులో ఉన్నారు.ప్లాస్టిక్ సంచులతో తయారు చేయబడిన గుడారాలను ఉంచడానికి పురుషులు, పిల్లలు ఇటుకల కోసం తవ్వేస్థితి. భారీ మానవ హక్కులసంక్షోభం, పెద్ద మానవ నిర్మిత మానవతా విపత్తుగా మారింది. ఇది గాజాకు రక్షణ ప్రతిస్పందనతోసహా మానవతా సహాయాన్ని అత్యవసరంగా పెంచవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. గాజాలో అత్యంత దుర్బలమైన మహిళలు, పిల్లలకు సహాయం చేయడానికి యునిసెఫ్ పాల సప్లిమెంట్లను అందచేస్తూనేఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు హైఎనర్జీ బిస్కెట్లు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలకు సూక్ష్మపోషక సప్లిమెంటేషన్‌తోటు ఇతర నిత్యావసరాలతోపాటు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తుంది. ఆశ్రయాలకు నీటిట్రక్కింగ్,బాటిల్డ్ వాటర్ పంపిణీకి మద్దతిస్తుంది. నీటి కంటైనర్లు, నీటి శుద్ధీకరణ కోసం క్లోరిన్ మాత్రలు, నీటి బావులు, డీశాలినేషన్ ప్లాంట్లు, ట్రక్కింగ్ కోసం ఇంధనాన్ని అందించడం,కుటుంబ పరిశుభ్రత కిట్‌లు, వందల వేల సబ్బుబార్‌లను పంపిణీ చేయడం చేస్తుంది. ఆస్పత్రులు,ఆరోగ్య సదుపాయాలకు అత్యవసరవైద్య సామాగ్రిని అందచేయడం,నవజాత శిశువులకు సామాగ్రి, నర్సుల కోసం వైద్యకిట్‌లు, మందులను అందచేస్తుంది. శీతాకాలం గాజా స్ట్రిప్‌పై ప్రభావం చూపుతుంది. కాబట్టి దుప్పట్లు, గుడారాలు, వెచ్చని దుస్తులను అందించడంపై దృష్టి సారించింది. ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అత్యంత హాని కలిగి ఉండే కుటుంబాలకు నగదును అందిస్తుంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలైనా కాకముందే దావోస్‌లో జరిగిన 54వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) నిర్వహించిన సదస్సులో పాల్గొని వివిధ వ్యాపార సంస్థలతో దరిదాపు 40వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోవడం చూస్తుంటే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికివచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకుండా ఒడిసి పట్టుకోవాలనేఆకాంక్ష కొత్త ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనిపిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ప్రభుత్వ పెట్టుబడిదారులతో ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్ కేంద్రంగా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుని తమ రాష్ట్రంలోకి దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక అవకాశంగా ప్రభుత్వాలు ఉపయోగించుకుంటాయి. తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు శీఘ్ర అభివృద్ధి కోసం పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రారంభం నుండి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులను ఉపయోగించుకుంటున్నాయి. భారతదేశంలో సరళీకరణ, ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, పూణె, కోల్‌కతాలతోపాటు హైదరాబాద్ కూడా పెట్టుబడులకి బహుళజాతి సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలబడింది. కాబట్టే అమెజాన్ లాంటి అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారనే విషయాన్ని గమనించాలి. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ సదస్సుని ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని భావించి ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో తెలంగాణ పెవిలియన్‌నీ ఏర్పాటు చేసింది. దావోస్ సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖమంత్రి ప్రభుత్వ ప్రతినిధులు మొదటి రోజే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యక్షుడు బ్రెండ్‌బోర్గేతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలను ఇవ్వటం వలన 2023లో దావోస్‌లో నిర్వహించిన 53వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో 21వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోగలిగితే ఈ సదస్సులో మాత్రం గతంలో కంటే రెట్టింపుగా 40,252 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు తెలంగాణ ప్రభుత్వం



చేసుకోగలిగింది. అదాని జిందాల్, గోద్రేజ్ టాటా, గోడి ఇండియా వెబ్‌వర్క్స్ ఉబర్ క్యా సెంట్రియా ఆరాజన్ లైఫ్ సైన్సెస్ అంబుజా లాంటి సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నాయి.అదాని గ్రీన్ ఎనర్జీ సమీకృత నైపుణ్య శిక్షణ కేంద్రాలు స్కిల్ వర్సిటీకి 12,400 కోట్ల రూపాయలు జిందాల్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు 9,000 కోట్ల రూపాయలు, గోడి ఇండియా బ్యాటరీ సెల్ తయారీ పరిశ్రమలకి 8000 కోట్ల రూపాయలు, వెబ్‌వర్క్స్ డేటా సెంటర్‌కి 5,200 కోట్ల రూపాయలు ఆరాజైన్ లైఫ్ సైన్సెస్‌కి రెండువేల కోట్ల రూపాయలు,టాటా సంస్థ ఐటిఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణకి 1500 కోట్ల రూపాయలు, అంబుజా సిమెంట్స్ 1400కోట్ల రూపాయలు,గోద్రేజ్ 1000 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులతో దరిదాపు 30 నుండి 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం ఒప్పందాలలో తెలంగాణ రాష్ట్రంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సి4ఐఆర్)ని ఫిబ్రవరి 28లో జరిగే బయో ఏషియా సదస్సులో భాగంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే ఒప్పందంగానే చెప్పాలి. ఇప్పటికే ఫార్మా రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ సెంటర్ ఏర్పాటుతో తెలంగాణ ఆసియాలోనే జీవవైద్య శాస్త్ర కేంద్రంగా మారబోతుంది. ప్రపంచంలో 19వ సెంటర్‌గా హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ సెంటర్ హెల్త్‌కేర్ లైఫ్ సైన్సెస్ రంగంలో లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తితో నడిచే మొదటి సెంటర్‌గా నిలవబోతుంది. సాంకేతిక ఆధారిత ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకి ఆరోగ్య రంగంలో ఒక మణిహారంగా నిలవబోతుంది. సదస్సులో జరిగిన ఒప్పందాలపై వస్తున్న రాజకీయ విమర్శలు ఆక్షేపణీయం. ప్రపంచ కుబేరులలో 12వస్థానంలో దేశంలో మొదటిస్థానంలో ఉన్న అదాని లాంటి వ్యాపారవేత్త పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి అవసరమే. పార్టీలు రాజకీయపరమైన విమర్శలు చేస్తాయి. కానీ పెట్టుబడులు రాష్ట్రవిశాల ప్రయోజనాల దృష్ట్యానే చూడాలి. పెట్టుబడులకు సంబంధించిన విషయాలను రాజకీయాలకు అతీతంగా చూడాలే కానీ ఫ్రెండ్లీ విధానాన్ని దెబ్బతీసే విధంగా రాజకీయ విమర్శలు ఉండడం రాష్ట్రానికి ప్రజలకు మంచిదికాదు. భవిష్యత్తులో పెట్టుబడుల ఆకర్షణలో గుజరాత్ మహారాష్ట్ర కర్ణాటకను అధిగమించాలని ప్రభుత్వం ఆ విధమైన పెట్టుబడుల ఆకర్షణీయ విధానాలను రూపొందించుకోవాలని ఆశిద్దాం.

# భక్తజన సందోహంగా అయోధ్యాపురి

## బాలరాముడిని దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు

**అయోధ్య, జనవరి23:** శ్రీరామ జన్మభూమి అయోధ్యాపురి భక్తజనసందోహంగా మారింది. వంద యేళ్లుగా ఎదురు చూస్తున్న కోట్లాది మంది భారతీయుల కల సాకారమవుతూ అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి రూపంలో శ్రీరాముడు కొలువుదీరిన విషయం తెలిసిందే.దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన విషయం తెలిసిందే.దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన శ్రీరాముడిని చూసేందుకు భక్తులు రామాలయానికి పోటెత్తారు. భక్తులు తెల్లవారు జామున 3 గంటలకే మందిరం వద్దకు చేరుకోగా ఉదయం 7 గంటల నుంచి ఆలయంలోకి అనుమతిస్తున్నారు. ఇక మొదటిరోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఇప్పటి వరకు 2.5లక్షల నుంచి 5 లక్షల మంది భక్తులు రామ్ లల్లాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 3 లక్షల మంది దర్శనం కోసం



వేచి ఉన్నట్లు చెప్పారు. భక్తులకు నిరంతరం రాములోరి దర్శనభాగ్యం కల్పించేందుకు స్థానిక యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు బాలరాముడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈక్రమంలో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. రద్దీని అదుపుచేసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో రాములోరి దర్శనానికి సమయం పడుతుండటంతో భక్తులు సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని తోసుకుంటూ ఆలయంలోకి దూసుకెళుతున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. అయితే ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సామాన్యులను స్వామివారి దర్శనానికి మంగళవారం నుంచి అనుమతస్తామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ముందే ప్రకటించింది. దీంతో భక్తులు సోమవారం అర్ధరాత్రి నుంచి మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున బలగాలను మోహరించింది. దర్శనం, హారతి వేళల వివరాలను ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే ఆ సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర టస్ట్ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలలి. మొబైల్ నెంబరుతో సైన్ ఇన్ అయి ఓటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి నమోదు చేయాలి. ఆతర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని, పాస్ కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్ తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.



అయోధ్యలో భక్తుల రద్దీని ఏరియల్ సర్వే చేస్తున్న యుపి సిఎం ఆదిత్యనాథ్

# అయోధ్య రామయ్య.. ఇక 'బాలక్ రామ్'గా దర్శనం

**అయోధ్య, జనవరి 23:** శతాబ్దాల స్వప్నం సాకారమై అయోధ్యలోని నవ నిర్మిత భవ్య మందిరంలో రామయ్య కొలువుదీరాడు. ప్రధాని చేతులమీదుగా గర్భగుడిలో శాస్త్రోక్తంగా జరిగిన ప్రాణ ప్రతిష్ఠ వేడుక చూసి భక్తజనం పులకించిపోయింది. అయితే ఈ ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన రామ్‌లల్లాను ఇకపై 'బాలక్ రామ్'గా పిలవనున్నారు. ఈ మేరకు ట్రస్ట్ పూజారి అరుణ్ దీక్షిత వెల్లడించారు. జనవరి 22న ప్రతిష్ఠించిన శ్రీరాముడి విగ్రహానికి బాలక్‌రామ్‌గా పేరు పెట్టాం. అయోధ్యలో కొలువుదీరిన రామచంద్రమూర్తి ఐదేళ్ల పసిబాలుడిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అందుకే ఈ పేరును నిర్ణయించాం. ఇకపై ఈ ఆలయాన్ని బాలక్ రామ్ మందిరంగా పిలుస్తాం అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శనానికి సామాన్య భక్తులను అనుమతించారు. ఇక, ప్రాణప్రతిష్ఠ పూర్తవడంతో హారతి వేళలు, పూజా కార్యక్రమాల్లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిసింది. రోజుకు ఆరుసార్లు హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రస్ట్‌కు చెందిన ఆచార్య మిథిలేశ్‌నందిని శరణ్ తెలిపారు. ప్రతిరోజు



మంగళ,శ్రింగార, భోగ, ఉతపన్, సంధ్యా, శయన హారతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూరి, కూరతో పాటు రబ్‌డీ, ఖీర్, పాలు, పండ్లు, పాలతో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పించనున్నారు. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపు, శుక్రవారం గోధుమ, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాల్లో బాలక్‌రామ్ దర్శనం ఇవ్వనున్నారు.

# గువాహాతిలోకి రాకుండా రాహుల్ యాత్ర నిలిపివేత

## బారికేడ్లు ధ్వంసంచేయడంతో లాఠీఛార్జి: యాత్రకు భయపడి సిఎం ఆదేశాలిస్తున్నారని రాహుల్ ఆరోపణ

**గువాహాతి, జనవరి 23:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ్‌యాత్రను అస్సోంలోని గువాహతి నగరంలోకి ప్రవేశించకుండా నిలిపివేసారు. దీనితో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసంచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. దీనితో పోలీసులు లాఠీఛార్జి చేసి కాంగ్రెస్ కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ సంఘటనలో అసోం కాంగ్రెస్ అధనయక్షుడు భూపేన్‌బోరాతో సహా మరికొందరికి గాయాలయ్యాయి. అస్సాం ముఖ్యమంత్రి చేస్తున్న నిర్వాకానికి కాంగ్రెస్ నిర్వహిస్తున్న యాత్రకే మేలు చేస్తుందని అన్నారు. మరోసారి తాను ఇప్పటికీ చెపుతున్నానని, అసోం ముఖ్యమంత్రి అంత అవినీతిపరుడు మరొకరులేరని పేర్కొన్నారు. యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే గువాహతిలో ముఖ్యమంత్రి కావాలనే శాంతిభద్రతల సాకుతో నిలిపివేసేందుకు లాఠీఛార్జిచేయించారని ఆరోపించారు. అలాగే ప్రజలను రెచ్చగొడుతున్నారని రాహుల్‌గాంధీపై కేసునమోదు చేయాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పోలీసులను ఆదేశించారు. అస్సాం సంస్కృతిలో ఇలాంటివి లేనేలేవని, ఎంతో శాంతియుత రాష్ట్రంలో రాహుల్ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నక్సలైట్ జిమ్మికులు ఇక్కడ పనిచేయవని ఇప్పటికే రాష్ట్ర డిజిపికి కేసులు నమోదుచేయాలని ఆదేశాలు జారీ చేసామని, ఇందుకు సంబంధించి యాత్రలో ఉన్న ఫుటేజిని కీలకంగా వినియోగించాలని అన్నారు. అంతకుముందు ఐదువేలమందికిపైగా కాంగ్రెస్ కార్యకర్తలు గువాహతిలోకి ప్రవేశించారు. భారత్ జోడో న్యాయ్‌యాత్రను మంగళవారంనుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనితో పార్టీ వర్కర్లు పోలీసులు అధికారులతో ఘర్షణకు దిగారు. బారికేడ్లను ధ్వంసం చేయడంతో పోలీసులు లాఠీఛార్జికి దిగారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఇదే రూటును ఎంచుకున్నారని, ఇపుడు మమ్మల్ని ఆ రూటులో వెళ్లనీయడంలేదన్నారు. మేం బలహీనులమని అనుకోవద్దని, అడ్డంకులను విరగ్గొడతామని అన్నారు. మా కార్యకర్తలు సింహాల్లా గర్జిస్తారని అన్నారు. యూనివర్సిటీలో నా కార్యనరకమాన్ని రద్దుచేసారని, కానీ విద్యార్థులు నా ప్రసంగం వినేందుకు వచ్చారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడరని అన్నారు. పోలీసులు సైతం తన ప్రసంగానికి చప్పట్లు చరిచారని గుర్తు చేసారు. అస్సాం ఎఐసిసి ఇన్‌ఛార్జి జితేంద్రసింగ్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేమే గెలిచామన్నారు. ఆ తర్వాత రాహుల్ యాత్ర రింగ్‌రోడ్డు వైపునకు దారి తీసింది. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు యాత్రను గువాహతి నగరంలోకి అనుమతించవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసారు. కాంగ్రెస్ నేతలు మాత్రం కావాలనే యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. హోం మంత్రి అమిత్‌షా, సీఎం హిమంత బిశ్వశర్మల ఆదేశాలతోనే తన యూనివర్సిటీ కార్యక్రమం రద్దు చేసారని రాహుల్ సైతం ఆరోపించారు. మేఘాలయ అస్సాం సరిహద్దుల్లో ఉన్న క్వీన్స్ హోటల్‌లో ఎన్ఇసిసి సమావేశంలో రాహుల్ పాల్గొన్నారు. అస్సాంలోని బిష్ణుపూర్ చేరికతో యాత్ర పదిరోజులు పూర్తి చేసినట్లవుతుంది.





# మహువా మిత్రునికి కూడా సిబిఐ నోటీసులు!

**న్యూఢిల్లీ,జనవరి 23:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారంటూ టీంఎసీనేత మహువా మెయిత్రాపై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె మాజీ మిత్రుడు జై అనంత్ డెహ్రాడ్రాయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సమన్ను ఇచ్చింది. జనవరి 25 ప్రశ్నించనుంది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు పారిశ్రామిక వేత్త హీరానందాని నుంచి మెయిత్రా డబ్బులు,ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స కమిటీ.. మహువా మెయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదులు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే, న్యావాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ నిషికాంత్ దుబే, న్యాయవాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది.నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది. ఈ క్రమంలోనే ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే.పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు పోలీసు అధికారులతో ఉన్న పరిచయాలతో మహువా తనపై అక్రమంగా నిఘా ఉంచారని డిసెంబర్‌లో దెహద్రాయ్ సీబీఐకి లేఖ రాశారు. తన ఫోన్ నెంబర్‌తో, తాను ఎక్కడున్నాననే విషయాన్ని ట్రాక్ చేసే అవకాశం ఉందని ఆ లేఖలో ఆరోపించారు.

# 184 మంది మయన్మార్ సైనికులను వెనక్కి పంపిన భారత్

**న్యూఢిల్లీ, జనవరి 23:** అంతర్యుద్ధం కారణంగా అట్టుడుకుతున్న మయన్మార్ నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మిజోరంలోకి ప్రవేశించిన 184 మంది సైనికులను భారత్ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని అస్సోం రైఫిల్స్ వెల్లడించింది. గత వారం అరాకన్ ఆర్మీ సాయుధులు మయన్మార్ సైనిక క్యాంప్‌పై దాడి చేశారు. దీంతో మొత్తం 276 మంది అక్కడి సైనికులు భారత్‌లో చొరబడ్డారు. ఇందుకోసం వారు భారత్- మయన్మార్-బంగ్లాదేశ్ కూడలిలోని బందూక్‌బంగా గ్రామాన్ని వాడుకున్నారు. ఇది దక్షిణ మిజోరంలో ఉంది. వీరి వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి. వీరు నేరుగా పర్వాలోని అస్సోం క్యాంప్‌లో లొంగిపోయారు. నాటి నుంచి అస్సోం రైఫిల్స్ వారి బాగోగులు చూసుకుంటోంది. వీరిని శనివారం ఆయిజోల్‌కు తరలించారు. అక్కడి లెంగ్‌పుయ్ ఎయిర్ పోర్టు



నుంచి మయన్మార్‌కు పంపించారు. ఈ గ్రూపులో కర్నల్, 36 మంది ఆఫీసర్లు, 240 మంది జవాన్లు ఉన్నారు. 2021 నుంచి మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ప్రజా ప్రభుత్వాన్ని సైన్యం కూలదోయడంతో అంతర్యుద్ధానికి బీజం పడింది. 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్' భారీ ఎత్తున సైన్యంపై దాడులు మొదలుపెట్టింది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం, టాంగ్ జాతీయ విమోచన సైన్యం, అరాకన్ ఆర్మీ భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధతిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది. ఇవి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకొని సమాంతరప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నాయి. వీరి దాడులు తట్టుకోలేక వందల మంది సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు.

# జయలలిత నగలను తమిళనాడుకు అప్పగించండి

### కేసు ఖర్చుల కింద రూ.5 కోట్లు చెల్లించాలి

### తమిళనాడు ప్రభుత్వానికి కర్ణాటక కోర్టు ఆదేశం

**బెంగళూరు, జనవరి 23:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి ధరించిన విలువైన ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ బంగారం వజ్రాభరణాలను భద్రపరచాలా వద్దా అన్న విషయమై తమిళనాడుప్రభుత్వం సత్వరనిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఈ ఆభరణాలను కూడా ఒక కీలక ఆధారంగా కోర్టు విశ్వసించి వాటిని డిపాజిట్‌చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు కర్ణాటకలో ఈ కేసు విచారణ జరిగింది. దీనితో ఇందుకు సంబంధించిన మొత్త సాక్ష్యం, విలువైన ఆభరణాలు అన్నింటినీ కర్ణాటక ట్రెజరీలోభద్రపరిచారు. ట్రెజరీలో ఉన్నా కోర్టు కస్టడీలో ఉన్నట్లు పరిగణించింది. సిటీ సివిల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి హెచ్ఎ మోహన్ కేసు పూర్వాపరాలను విచారించి ఈ ఆభరణాల న్నింటినీ తమిళనాడుప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. అంతకుముందు జయలలిత సంతానం అని చెప్పుకుంటున్నవారికి ఈ ఆభరణాలు పొందే హక్కులు లేవని, వీటిని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జప్తుచేసిందని అందువల్ల వారికి హక్కులులేవన్నారు. ఆనాడు తామే జయలలితకు నిజమైన వారసులమని జెదీప, జెదీపక్‌లు దాఖలుచేసిన పిటిషన్లను సిబిఐ కోర్టు తిరస్కరించింది. ఈ ఆభరణాలను వేలంవేయడం కంటే వాటిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించడమే మేలని భావించి న్యాయమూర్తి తన ఆదేశాల్లో హోంశాఖ ఇందుకు అధీకృత ప్రతినిధి అని తేల్చి చెప్పారు. హోంశాఖ సెక్రటరీ పోలీస్ బృందంతో కలిసి వచ్చి ఈ ఆభరణాలను తీసుకోవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. అదేసమయంలో కేసును కర్ణాటకలో విచారణ చేసినందుకుగాను తగిన ఖర్చులకింద రూ.5 కోట్లు చెల్లించాలని కూడా తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మొత్తం ఒక ఫిక్సెడ్ డిపాజిట్‌లో భారతీయ స్టేట్‌బ్యాంకు చెన్నై శాఖలో ఉంచాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత, ఆమె నెచ్చెలి వి శశికళ, వివిఎన్‌సుధాకరన్, శశికళ మరదలు ఇలవరసిలపై స్పెషల్‌కోర్టు విచారణచేసిన సంగతి తెలిసిందే.

# చైనా జింజియాంగ్‌ప్రాంతంలో భూకంపం: ఆరుగురికి తీవ్ర గాయాలు,120 ఇళ్లు ధ్వంసం

**బీజింగ్, జనవరి 23:** చైనా పశ్చిమప్రాంతంలోని జింజియాంగ్‌ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున సంభవించిన భూకంపంలో ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 120 ఇళ్లు ధ్వంసం అయ్యాయని. ఎముకలు కొరికే చలి వాతావరణంలో ఈభూకంపం సంభవించి మరింత నష్టం కలుగచేసిందని అధికారులు చెపుతున్నారు. రిక్టర్‌స్కేలుపై ఈ భూకంప ప్రభావం 7.1గా నమోదయింది. దేశంలోని పశ్చిమప్రాంతాల్లోనే ఇటీవలి కాలంలో తరచూ భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. తాజాగా వచ్చిన భూప్రకంపనలు కూడా ఈ కోవకు చెందినవే. రాత్రి రెండు గంటలప్రాంతంలో అక్సు ప్రాంతంలోని ఉచ్తుర్‌పన్ కౌంటీలో ఈ భూకంపం సంభవించినట్లు చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. సుమారు 200 మంది సహాయక సిబ్బందిని ఈప్రాంతానికి పంపించినట్లు అధికారులు తెలిపారు. చైనా మాండలికంలో ఈ ప్రాంతాన్ని వుషి అని పిలుస్తుంటారు. మొత్తం 47 ఇళ్లు ధ్వంసం కాగా 78 ఇళ్లు పాక్షికంగాను, కొన్ని వ్యవసాయక్షేత్రాలకు కూడా నష్టం వాటిల్లినట్లు తేలింది. ఈ భూకంపం వల్ల విద్యుత్ తీగలు తెగిపో యాయి. ఉచ్తుర్‌పన్‌కౌంటీప్రాంతంలో సుమారు 2.33 లక్షలమంది జీవిస్తున్నారని జింజియాంగ్ అధికారులు తెలిపారు.రైలు రోడ్డు రాకపోకలు ఉదయం ఏడు గంటలనుంచే పునరుద్ధరించారు. రైలు మార్గంలో ఎలాంటి నష్టం లేదని ధృవీకరణ కావడంతో వాటిని పునరుద్ధరించారు. అయితే భూకంపం వచ్చినవెంటనే 23 రైళ్లు రద్దుచేసారు.



ఈప్రాంతంలో ఎక్కువగా ఉయ్‌ఘుర్ ముస్లింలు ఉంటారు. టర్కీ తెగకు చెందిన ముస్లింలు ఇక్కడ ఎకునకవ జీవిస్తున్నారు. వీరందరిని కూడా చైనా ప్రభుత్వం సామూహిక నిర్బంధంలో ఉంచింది. ఈ ప్రాంతం మొత్తం భారీ ఎత్తున మిలిటరీ స్థావరాలతో ఉంటుంది. పారామిలిటరీ దళాలు ఈ భూకంపన శకలాలను తొలగించేందుకు రంగంలోకి వచ్చారు. గన్సున, క్వింగాయ్, సిచువాన్, యున్నన్‌ప్రాదేశిక ప్రాంతాల్లో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తున్నాయి. టిబెట్ సరిహద్దుల్లోను, జింజియాంగ్ ప్రాంతంలోనే ఈ భూకంపాలు ఎక్కువ సంభవిస్తుంటాయి. గత ఏడాది డిసెంబరులో గన్సులో సంభవించిన భూకంపంలో 51 మంది చనిపోయారు. 2008లో సిచువాన్‌ప్రాంతంలో వచ్చిన భూకంపంలో 90వేలమందికిపైగా చనిపోయారు. స్కూళ్లు, ఇతర భవనాలు కూడా మొత్తం ధ్వంసం కావడంతో పునరుద్ధరణకు చాలా కాలం పట్టింది. అప్పటినుంచి కూడా చైనా పాలకులు భూకంపాలను సైతం తట్టుకునే విధంగా నిర్మాణాలు చేస్తున్నారు.

## బాలరాముడి విగ్రహానికి ఉపయోగించిన

# కృష్ణశిల వయసెంత?

**న్యూఢిల్లీ, జనవరి 23:** అయోధ్యలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహాన్ని కృష్ణశిలతో చెక్కిన విషయం తెలిసిందే. ఆ శిల వయసు ఎంతో తెలుసా? ఆ బ్లాక్ గ్రానైట్ సుమారు 250 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడింది. బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ డైరెక్టర్ హెచ్ఎస్ వెంకటేశ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆ కృష్ణశిలపై 51 ఇంచుల ఎత్తయిన బాలరాముడిని శిల్పి యోగిరాజ్ అద్భుతంగా చెక్కాడు. ఫిజియో మెకానికల్ పద్ధతి ఆధారంగా కృష్ణశిలపై పరీక్ష నిర్వహించినట్లు వెంకటేశ్ చెప్పారు. భారత్‌లో నిర్మించే డ్యామ్‌లు, న్యూక్లియర్ ప్లాంట్లకు కావాల్సిన రాళ్లను ఎన్ఐఆర్ఎం సంస్థే టెస్టింగ్ చేసింది. ఆ నల్లటి గ్రానైట్ చాలా కాలం మన్నికగా ఉంటుందన్నారు. ఎటువంటి వాతావరణాన్నైనా తట్టుకుంటుందన్నారు. భారత ఉపఖండంలో తక్కువ ఉష్ణోగ్రతల్లోనూ వేల సంవత్సరాల పాటు ఆ రాయి పదిలంగా ఉంటుందని వెంకటేశ్ తెలిపారు. అయితే భూమి ఏర్పడిన సమయంలో ఉద్భవించిన లావా చట్టబడిన తర్వాత ఇలా భారీ శిలలుగా మారుతాయని ఆయన అన్నారు. నల్ల గ్రానైట్ చాలా గట్టిగా ఉంటుందన్నారు. అయోధ్య రాముడి కోసం ఉపయోగించిన కృష్ణశిలను కర్ణాటకలోని మైసూరు జిల్లాలో ఉన్న జయపుర గ్రామం గ్రానైట్ గనుల నుంచి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో హైక్వాలిటీ గ్రానైట్లు ఉంటాయి. విగ్రహం కోసం వాడిన గ్రానైట్ ప్రీ కాంబ్రియన్ యుగానికి చెందినట్లుగా భావిస్తున్నారు. దాదాపు 400 కోట్ల యేళ్ల క్రితమే ఆ రాళ్లు ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. శాస్త్రవేత్త ప్రకారం భూమి సుమారు 450 కోట్ల యేళ్ల క్రితం ఏర్పడిన విషయం తెలిసిందే. అంటే అయోధ్య రాముడి విగ్రహం కోసం దాదాపు భూమి వయసులో సగం వయసు ఉన్న శిలను ఎంపిక చేసుకున్నట్లు భావిస్తున్నారు. నల్ల గ్రానైట్‌లో ఉన్న గుణాల వల్ల ఆ శిలను ఎలాగైనా చెక్కవచ్చు అని డాక్టర్ వెంకటేశ్ తెలిపారు. ఆ శిలలో సాంద్రత ఎక్కువగా ఉంటుందని, రంధ్రాలు పడే అవకావం చాలా తక్కువ అని, అలాంటి గుణాల వల్ల ఆ రాయిలో పగుళ్లు రావడం తక్కువేనని ఆయన తెలిపారు. బ్లాక్ గ్రానైట్ నీటిని పీల్చదు అని, అది కార్బన్‌తో కూడా రియాక్ట్ కాదని ఆయన అన్నారు.

కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయం కోసం సంప్రదాయ ఆర్కిటెక్చరల్ డిజైన్లు, అత్యుత్తమ క్వాలిటీ శిలలను వాడామని, ఆధునిక శాస్త్రం, ఇంజినీరింగ్ విధానాల ద్వారా ఆ శిలలను మరింత మన్నికగా ఉండే రీతిలో ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. దాదాపు వెయ్యేళ్లు చెక్కుచెదరకుండా ఉండే రీతిలో ఆలయాన్ని నిర్మించినట్లు వెల్లడించారు.

# అయోధ్యలో దొంగలు! భక్తుల నగదు, నగలు మాయం!

**అయోధ్య, జనవరి 23:** అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడు కొలువుదీరిన నేపథ్యంలో దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. సెక్యూరిటీ గేట్లను దాటుకుని భక్తులు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఇక దొంగలు కూడా ఇదే అదనుగా భావించి, భక్తుల బ్యాగులను కొట్టేశారు. నగదు, నగలు, ఫోన్లు, ఇతర విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. పూర్ణిమ అనే భక్తురాలు అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు అయోధ్య చేరుకున్నారు. ఇక బాలరాముడి దర్శనం కోసం ఆలయంలోకి ప్రవేశించింది. రాముడి దర్శనం చేసుకున్న ఆక్షణాలను అనుభూతి పొందకముందే ఆమె బ్యాగులోని డబ్బు మాయమైనట్లు గ్రహించింది. ఆమె బ్యాగును దొంగలు బ్లేడ్‌తో కోసి, దాంట్లో డబ్బును దొంగిలించారు. ఇతర విలువైన వస్తువులను కూడా అపహరించినట్లు పూర్ణిమ తెలిపారు. వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో నియంత్రించడం ఆలయ సిబ్బందికి కష్టంగా మారి ఉండొచ్చని పేర్కొన్నారు. అయితే జేబు దొంగలు భక్తులను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదన్నారు. పూర్ణిమ స్నేహితురాలు ప్రాప్తి కూడా అయోధ్యకు వచ్చారు. ఆమె బ్యాగ్ జిప్‌ను తీసి, ఆధార్ కార్డు, ఎటిఎం కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్‌తోపాటు ఇతర డాక్యుమెంట్లను దొంగిలించినట్లు ప్రాప్తి పేర్కొన్నారు. ఆ డాక్యుమెంట్లను మిస్‌యూజ్ చేస్తారేమోననే భయం ఉందని చెప్పారు. తాను తన బ్యాగ్‌ను చాలా జాగ్రత్తగా పట్టుకున్నాను. కానీ ఎలా జిప్ తీసి వాటిని అపహరించారో తెలియడంలేదన్నారు ప్రాప్తి. జనవరి 16 నుంచి తాము అయోధ్యలో పర్యటిస్తున్నామని ప్రాప్తి తెలిపారు. ఈ దొంగతనాలకు పాల్పడేది అయోధ్య వాసులు మాత్రం కాదు. ఇక్కడున్న ఆటో, బస్సు, క్యాబ్ డ్రైవర్లు చాలా మంది వారు. హానెస్ట్ పర్సన్స్. తాము తమ లగేజీని వారి వద్దఉంచి వెళ్లినప్పటికీ ఎలాంటి వస్తువులు మాయం కాలేదని స్పష్టం చేశారు. పిక్ పాకెటర్స్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే అని పేర్కొన్నారు. చాలా మంది భక్తులకు సంబంధించిన డబ్బు, ఇతర వస్తువులను పిక్ పాకెటర్స్ దొంగిలించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేరగాళ్లే దొంగతనాలకు పాల్పడి ఉంటారని అయోధ్యవాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# మాల్దీవుల దిశగా చైనా పరిశోధక నౌక!

**న్యూఢిల్లీ, జనవరి23:** భారత్, మాల్దీవుల మధ్య వివాదం రాజుకొన్న వేళ హిందూ మహాసముద్రంలో చైనా పరిశోధక నౌక కదలికలు చర్చనీయాంశంగా మారాయి. మాలె దిశగా ప్రయాణిస్తున్న షియాంగ్ యాంగ్ హాంగ్ 03 నౌకపై మన నేవీ దృష్టి సారించింది. అది అక్కడున్న విషయం తమకు తెలుసని అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని కదలికల్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఇండియన్ ఈఈజెడ్‌లో దాని కార్యకలాపాలు మొదలైనట్లు ఇంకా తమ దృష్టికి రాలేదని వెల్లడించారు. కొన్ని వారాల్లో ఇది మాల్దీవుల తీరానికి చేరుతుందని సమాచారం. గతంలో ఇదే తరహా నౌక శ్రీలంక తీరంలో నిఘా కార్యకలాపాలు నిర్వహించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 2019లో భారత ఈఈజెడ్‌లోకి అనుమతి లేకుండా చైనా నౌక పౌర ప్రయోజనాలకు సంబంధించినవని భారత అధికారులు ఆరోపిస్తున్నారు. వాటిలోని సాధనాలు నిఘా సమాచారాన్ని సేకరిస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇవి భారత్‌లో కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు, గగనతలంపై నిఘా ఉంచగలవు. మన పోర్టులు, అణుకేంద్రాలపై కూడా ఓ కన్నేయగలవని తెలుస్తోంది. అయితే తమ పరిశోధక నౌకను సాధారణ దృష్టితో చూడాలని గతంలో భారత్‌ను ఉద్దేశించి చైనా వ్యాఖ్యానించింది.

మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జుకు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ చైనా అనుకూల పార్టీగా పేరుగాంచింది. దానికి తగ్గట్లే ఆయన భారత్‌తో వివాదం వేళ బీజింగ్‌లో పర్యటించారు. తమ దేశంలోని సైన్యాన్ని వాపస్ తీసుకోవాలని భారత్‌ను కోరారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

# హెూం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో వైసిపి విస్తృతస్థాయి సమావేశం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముందుకు దూసుకెళున్నారు. దీనిలో భాగంగా గోపాలపురం నియోజకవర్గంలో ఈ నెల 25వ తేదీన గురువారం నూతన క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం, నియోజవర్గ నాయకుల పరిచయ వేదిక, విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం 9 గంటలకు దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామం చేరుకుని, 9 గంటల30 నిముషాలు కు యర్నగూడెంలో నూతన క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు క్యాంపు ఆఫీస్ నుండి ద్వారకా తిరుమల వరకు ర్యాలీ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిముషాలు కు ద్వారకా తిరుమల కాపు కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న లేఅవుట్ వద్ద వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డి సమక్షంలో హెూంమంత్రి తానేటి వనిత అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పరిచయ కార్యక్రమంతో పాటు విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. జగనన్న ప్రభుత్వాన్ని, గోపాలపురం నుంచి తనను వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని హెూంమంత్రి తానేటి వనిత కోరారు.

# 24 నుండి భువనమ్మ 'నిజం గెలవాలి'

## మూడు రోజుల పాటు ఉమ్మడి తూర్పుగోదావరిలో పర్యటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 23, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 24 నుండి మూడు రోజుల పాటు కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఆమె పర్యటిస్తారు. వైసీపీ ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురయి అసువులు బాసిన కుటుంబాల వారిని అమె పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా 24వ తేదీన కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం, 25న అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం, 26న రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలలో ఆమె పర్యటిస్తారు. 24వ తేదీన మధ్యాహ్నం 11 గంటల 30 నిముషాలుకు భువనేశ్వరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి 12.30 గంటలకు జగ్గంపేట మండలం గుర్రపాలెం, 2.20 గంటలకు పెద్దాపురం మండలం కాండ్రకోట, సాయంత్రం 3.50 గంటలకు తుని రూరల్ మండలం తేటగుంట, 5.20 గంటలకు కాకినాడ సిటీలోని 26వ వార్డులో భువనేశ్వరి పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శిస్తారు. రాత్రికి అమలాపురం పట్టణ శివార్లలో సత్యనారాయణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆమె బస చేస్తారు. 25వ తేదీన ఉదయం 11.10 గంటలకు పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ఎస్.మూలపొలం గ్రామంలో, 12.25 గంటలకు అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో, 1.10 గంటలకు అల్లవరం మండలం రెల్లుగడ్డ గ్రామంలో, 3.20 గంటలకు రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో, సాయంత్రం 5.30 గంటలకు మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం నల్లూరు గ్రామంలో, 6.40 గంటలకు మండపేట మండలం పాలతోడు గ్రామంలో ఆమె పర్యటిస్తారు. రాత్రికి అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం చేరుకుని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆమె బస చేస్తారు. 26వ తేదీన ఉదయం 10.10 గంటలకు బిక్కవోలు గ్రామంలో, 12.30 గంటలకు నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో, 1.10 గంటలకు తిమ్మరాజుపాలెంలో, 1.55 గంటలకు తాడిమళ్ళ గ్రామంలో, సాయంత్రం 4.30 గంటలకు రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం కాటానగరం గ్రామంలో శ్రీమతి భువనేశ్వరి పలు కుటుంబాల వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేస్తారు. సాయంత్రం 5.30 గంటలకు మధురపూడి విమానాశ్రయం నుండి ఆమె హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు.

# ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్

## వైద్యాధికారులతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై కేంద్ర సహాయ మంత్రి సమీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 23 ప్రభాతవార్త**

ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని వైద్యాధికారులు ఆమేరకు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ స్పష్టం చేసారు.

మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసివైద్యాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాల ద్వారా తొలి ఏడాది బ్యాచ్ గా 150 మంది వైద్య విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. వైద్య కళాశాలకు అనుసందానంగా జిల్లా ప్రభుత్వాస్పత్రి ప్రజలకు వైద్య సేవలు అందిస్తుందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంతాలకు ఇది ఒక్కటే టీచింగ్ హాస్పిటల్ కనుక సౌకర్యాలను, నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలని, ప్రజాధనంతో ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్న మని ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు. అదేవిధంగా పి ఎం జె ఏ వై పథకం క్రింద 5 లక్షల రోగులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని సద్వినియోగ పరచాలని వీటిని ద్వారా హాస్పటల్ అభివృద్ధికి మరింత ఈ సొమ్ము సహాయ పడగలను తెలియజేశారు . ఈ పథకాన్ని ప్రైవేటు ఆసుపత్రి వారు వినియోగించుకుంటూ అభివృద్ధి పొందుతున్నారని, ఈ పథకం ద్వారా మరింతగ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. అదే విధంగా ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్ ను, డైస్ సెంటర్ను, సందర్శించారు. అదేవిధంగా మెటర్నిటీ వార్డును సందర్శించి అక్కడున్న రోగులతో ముఖా ముఖిగా మాట్లాడి పీఎం ఎస్ఎంఎస్ పథకం కింద భోజన ఏర్పాట్లు సరిగా అందుతున్నాయా లేదా అని , పి ఎం జె ఏ వై కింద లబ్ధి అందుతుందా లేదా అని పథకాలపై అవగాహన ఉందా లేదా అని అడిగే తెలుసుకొన్నారు. పేద ప్రజల ఆరోగ్య దృష్ట్యా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలు చేస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలను మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. రోగుల చేసే వైద్య పరీక్షల వివరాలను ఎప్పటి కప్పుడు యాప్ ల అప్ లోడ్ చేయాలని సూచించారు. పారిశుద్యం, ఆహార పదార్థాలు, నర్సింగ్ సేవలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ ఆస్పత్రిక వచ్చే రోగులకు ఆరోగ్య భద్రతను కల్పించాలన్నారు. స్కానింగ్, ఎక్సరే, రక్తపరీక్షలు, మెడిషన్, రికార్డులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.. కేంద్ర మంత్రి వెంట సహాయ కలెక్టరు సి. యస్వంతకుమార్, ఆస్పత్రి సూపరింటెండేంట్ డా. లక్ష్మీ సూర్య ప్రభ, ప్రిన్సిపాల్ బి . సౌభాగ్య లక్ష్మీ,డియంహెచ్ ఓడా. కే. వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు సోము వీర్రాజు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా సభలు... ఎన్నికల హంగులు

## ఆద్యంతం ఎన్నికల ప్రసంగాలే...

## పథకాలు కొనసాగాలంటే జగనే రావాలంటున్న మంత్రి

అల్లవరం, జనవరి 23 ( ప్రభాతవార్త ) : ఎన్నికలు సమీపిస్తున్న వేళ... అధికార వైసీపీ పార్టీ ఏ సభను ఏ అవకాశాలను వదులుకోవటంలేదు. ఎక్కడ సభలు... సమావేశాలు నిర్వహించినా ఆద్యంతం ఓటర్లను దృష్టిలో ఉంచుకునే నేతల ప్రసంగాలు సాగుతున్నాయి. తాజాగా వై.ఎస్.ఆర్ ఆసరా నిధులను మంగళవారం మహిళాశక్తి సంఘాల గ్రూపుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతులమీదుగా అనంతపురంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సమాంతరం నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న సభలు ఎన్నికల సభలను తలపిస్తున్నాయి. మరో నెలరోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్న తరుణంలో తాజా ఆసరా సభలను సద్వినియోగం చేసుకుని తమ వాణిని వినిపించుకునే ప్రయత్నం చేస్తున్నారు అధికార వైసీపీ నేతల. అమలాపురం నియోజకవర్గంలో మంగళవారం అల్లవరంలో ఎంపీపీ యిల్ల శేషారావు అధ్యక్షతన జరిగిన ఆసరా సభకు భారీగా జనసమీకరణ చేసారు. ఈ సభలో ప్రజాప్రతినిధుల ప్రసంగాలన్నీ రానున్న ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని అమలాపురం అసెంబ్లీలో మంత్రి పినిపే విశ్వరూప్ ను గెలిపించుకోవాలన్న రీతిలో సాగాయి. మంత్రి విశ్వరూప్ ప్రసంగంలో సైతం ప్రతిపక్షనేత చంద్రబాబును విమర్శిస్తూ ఈ పథకాలు అన్ని కొనసాగాలన్నా... మీ పిల్లల జీవితాలు బాగోవాలన్నా జగన్మోహనరెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో జాబు రావాలంటే బాబు రావాలని ఊదరగొట్టిన చంద్రబాబు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఉద్యోగాల కల్పనతోపాటు వాలంటీర్లుగా గ్రామాల్లో 2.5 లక్షల మందికి అవకాశమిచ్చారని పేర్కొన్నారు. చంద్రబాబు హామీలను నమ్మోదని గతంలో అనేక హామీలను ఇచ్చి హామీలన్నీ తుంగలోకి తొక్కారన్నారు. సభలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అయితే మంత్రి చేయిపట్టుకుని విశ్వరూప్ వచ్చే ఎన్నికల్లో మన అభ్యర్థి అని ఆయన్ను గెలిపిస్తే మేలు జరుగుతుందంటూ పేర్కొన్నారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ అభ్యర్థులు ఎవరైనా ఎవరికి సీటు వచ్చినా జగన్మోహనరెడ్డికే ఓటేస్తున్నామని అనుకుని ఆయన పరిపాలన చూసి ఓటేయాలన్నారు. ప్రధానంగా జగన్ మహిళలకు పెద్దపీట వేసి వారి ఖాతాల్లోనే వివిధ పథకాలు ద్వారా నగదు జమచేస్తున్నారని జగన్ ను గుర్తించుకుని ఆయన్ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్నారు. అల్లవరం మండల పరిధిలో 1,364 డ్వాక్రా సంఘాలకు రూ. 45.87 కోట్లను నాలుగు విడతలలో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుత నాలుగో విడతలో 1,364 సంఘాలకు రూ.11.46 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, దృశ్యకళల అకాడమీ చైర్మన్ కుడుపూడి సత్య శైలజ, డి.ఆర్.డి.ఎ పిడి శివశంకరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి, వైసీపీ తుని పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీను, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, ఎంపీడీవో కృష్ణమోహన్, ఎపిఎం షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటోవాలాల పొట్ట కొట్టొదంటూ ఆటోల బంద్

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇబ్బందులు
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా అమలు చేయొద్దు
- ఆటోవర్కర్స్ యూనియన్స్ జేఏసీ ఆధ్వర్యాన శాంతి ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 23, ప్రభాత వార్త**

ఆటోవర్కర్స్ కి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రభుత్వం అమలు చేయవద్దని, అలాగే ఏ పార్టీ కూడా హామీ ఇవ్వొద్దని ఆటోవర్కర్స్ యూనియన్స్ జేఏసీ నాయకులు డిమాండ్ చేసారు. జేఏసీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటోల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం వద్దు, ఆటోవాలాల పొట్ట కొట్టొద్దు వంటి నినాదాలతో కూడిన ప్ల కార్డులు చేతబట్టి కోటిపల్లి బస్టాండ్ నుంచి కోటగుమ్మం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. జేఏసీ నాయకులు వాసంశెట్టి గంగాధరరావు, బొలిశెట్టి సత్యనారాయణ ప్రసాద్ (బాక్స్ ప్రసాద్), నల్లం శ్రీను, బట్లంకి ప్రకాష్, తదితరులు నాయకత్వం వహించారు. కోనసీమ జిల్లా ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, కోశాధికారి మోకా శ్రీను, అమలాపురం ఆటో వర్కర్స్ కన్వీనర్ బొలిశెట్టి శంకరం తదితరులు సంఘీభావం తెలిపారు.

ఈసందర్భంగా వాసంశెట్టి గంగాధరరావు, బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ లక్షలాది కుటుంబాలు ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికే వివిధ టాక్స్ ల భారంతో ఇబ్బందులతో ఆటో వర్కర్స్ నెట్టుకొస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెడితే ఆటోవర్కర్స్ జీవితాలు అగమ్య గోచరమవుతాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పథకం వలన ఆటోవర్కర్స్ ఉపాధి కోల్పోయి దుర్భర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. రెండు కోట్ల మంది మహిళల ఓట్ల కోసం ఈ పథకాన్ని ప్రవేశ పెడితే లక్షలాది ఆటోవర్కర్స్ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ఇలాంటి పథకాలను ఏ ప్రభుత్వం అమలు చేయవద్దని, , ఏ పార్టీ హామీ ఇవ్వొద్దని వారు కోరారు. అనంతరం కోటగుమ్మం వరకు ర్యాలీ సాగింది. వేలాదిమంది ఆటోవర్కర్స్ పాల్గొన్నారు. కాగా స్వచ్ఛంద బంద్ లో వివిధ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, రాజమండ్రి అర్బన్, రూరల్ అలాగే పరిసర ప్రాంతాల నుంచి దాదాపు 15వేల ఆటోలు పాల్గొన్నాయి.






# 16 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఇరిగేషన్ అధికారులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 23 (ప్రభాతవార్త):**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ఇరిగేషన్ డ్రెయిన్స్ డిపార్ట్‌మెంట్‌లో హెల్పర్‌గా పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన పలివెల త్రిమూర్తులు తనకు రావాల్సిన పెన్షన్ సొమ్ము కోసం కాళ్ళు అరిగేలా తిరిగాడు. కాకినాడ ఇరిగేషన్ ఈ ఈ ఏడుకొండలు, జూనియర్ అసిస్టెంట్ కొల్లాటి స్వామి లు లంచం ఇస్తే గాని పని కాదని తెల్చి చెప్పారు. దాంతో త్రిమూర్తులు రాజమండ్రి ఏసీబీ ని ఆశ్రయించారు. 16000 లంచం ఈరోజు అందిస్తుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు.



# అవుట్ సోర్సింగ్ సిబ్బందికి పుదుచ్చేరి యూనియన్ ప్రతినిధుల సంఘీభావం

**యానం జనవరి 23, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం ప్రభుత్వ సామాన్య అసుపత్రి వద్ద 21 రోజులుగా ఆందోళన చేస్తున్న సిబ్బందికి పుదుచ్చేరి యూనియన్ ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు 42 నెలల బకాయి వేతనాలు చెల్లించాలంటూ ఆసుపత్రి బయట ఆందోళన చేస్తున్న సిబ్బందికి పుదుచ్చేరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు సెల్వన్ ,రాజేందన్ పుదుచ్చేరి నుండి యానం చేరుకున్ని మద్దతు ప్రకటించారు. గత 42 నెలలకు జీతాలు లేకుండా పనులు చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది కి తక్షణమే జీతాలు చెల్లించాలని అలాగే వారిని పర్మినెంట్ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు నిరసన తెలియజేశారు. ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఏసీ కారులో ఏసీ గదుల్లో తిరిగే, నాయకులకు , అధికారులకు తమ ఆవేదన పట్టడం లేదని యూనియన్ ప్రతినిధులు ఎద్దేవా చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్, ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామితో చర్చలు జరిపి తమ న్యాయమైన కోరికలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# సుభాష్ చంద్రబోస్ కి నివాళులర్పించిన పరిపాలన అధికారి మునిస్వామి

**యానం జనవరి 23, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా ఫెర్రీ రోడ్ లో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పరిపాలన అధికారి మునిస్వామి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రఘునాయగం, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, పిఏ ప్రసాద్, రాజు పాల్గొన్నారు.



# సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు...

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జనవరి 23, ప్రభాతవార్త..**

అయోధ్య రామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని వాడ వాడలా స్థానిక రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేటలోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరామ జయ రామ... జయ జయ రామ.. నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఆలయం వద్ద భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు మామిడి తోరణాలు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. జై శ్రీరామ నామంతో ముద్రించిన కాషాయ జండాలను ఎగరవేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తుల బారులు తీరారు.



# సుబ్బారావు సేవలు అభినందనీయం..

## రాష్ట్ర సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్..

**అంబాజీపేట,జనవరి 23, ప్రభాతవార్త..**

ఈనెల 3న విజయవాడలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సమైక్య సదస్సును విజయవంతం చేయడంలో విశేష కృషి చేసిన నాగాబత్తుల వెంకట సుబ్బారావు అభినందనీయుడని రాష్ట్ర సర్పంచ్ల ఛాంబర్ అధ్యక్షులు వైవివి బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలు అధ్యక్షతన విజయవాడలో మంగళవారం జరిగిన రాష్ట్ర సర్పంచుల సదస్సులో వెంకట సుబ్బారావును దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. సుబ్బారావు సతీమణి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామ సర్పంచి గాను, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలో జరిగే సర్పంచ్ల సమావేశానికి ఉమ్మడి తూర్పు జిల్లాలోని సర్పంచ్లను ఏకీకృతం చేసి సమావేశానికి తరలి వెళ్లేలా సుబ్బారావు ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన కృషి ని గుర్తించిన సర్పంచ్ ల చాంబర్, సర్పంచ్ల రాష్ట్ర సంఘం అభినందించింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, పుల్లేటికుర్రు, వీరవల్లిపాలెం గ్రామ సర్పంచులు జల్లి బాలరాజు, సలాది బుచ్చిరాజు తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గం లో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు....

## : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబి ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం

## : మహిళలకు, ఆటో కార్మికులకు దుస్తులు పంపిణీ

**కాకినాడ రూరల్, జనవరి 23(ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కాకినాడ రూరల్ నియోజకవర్గం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పవరం జంక్షన్ దగ్గర స్పందన ఫంక్షన్ హాల్లో రోటరీ క్లబ్ వారిచే మెగా రక్తదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు పంతం నానాజీ పాల్గొని భారీ కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు మహిళలకు ఆటో కార్మికులకు అతిధుల చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. వేద పండితులచే ఆశీర్వాదాన్ని, పాస్టర్,ముస్లిం మత పెద్దల తో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని, లోకేష్ పాదయాత్రలో రాష్ట్రంలో సమస్యలన్నీ తెలుసుకుని పరిష్క రించే దిశగా టిడిపి, జనసేన పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పార్లమెంటరీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో లోకేష్ బాబు పాదయాత్ర వలన ప్రజలలో ఆదరణ పెరిగింది అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, పెరాబత్తుల రాజశేఖర్,నున్న దొరబాబు,దేవు వెంకన్న,సీతయ్య దొర,పలివేల త్రిమూర్తులు,గాయత్రి, బొజ్జా భవాని అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# విధుల్లోకి చేరిన అంగన్వాడీలు విజయోత్సవ సంబరాలు.

**రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలం, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల 101 అంగన్వాడీ కేంద్రాలకు చెందిన 161 మంది వర్కర్లు, హెల్పర్లు మంగళవారం విధుల్లోకి చేరారు. గత 42 రోజులపాటు తమ సమస్యలను పరిష్కరించాలని మండల అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో దీక్షలు జరిగాయి. రాష్ట్రస్థాయి కమిటీ నేతలతో జరిగిన చర్చలో సమస్యలను పరిష్కరిస్తామంటూ మంత్రులు హామీలు ఇవ్వడంతో దీక్షల ను విరమించిన అంగన్వాడీలు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీతో ప్రాజెక్ట్ కార్యాలయానికి చేరుకుని విధుల్లో చేరుతున్నట్లు పత్రాలను సిడిపిఓ ఎల్ దేవమణికి అందించారు. సెక్టార్ల సూపర్వైజర్లు అరుణలత, అమ్మిరాజు, అమ్మాజీ, నాగజయలక్ష్మి, యుడిసి సత్య కుమారి పత్రాలను తీసుకున్నారు. అనంతరం అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి, రంగులను జల్లుకుంటూ వేడుకలు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పోరాటాలను సాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు, గిరిజన సంఘ నాయకులు కుంజం జగన్నాథం, కొండ్ల సూరిబాబు, డివైఎఫ్ నాయకులు, తాటితూరి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, ఎల్ సత్యవతి, రాజేశ్వరి, భవాని, రాధ, వీరలక్ష్మి, చిన్నమ్ములు, మంగ, రమణి, సుందరమ్మ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



# నేడు ఐక్యత విజయ పధం బహిరంగ సభ

**రాజమహేంద్రవరం జనవరి 23, ప్రభాతవార్త**

ఐక్యత విజయ పధం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బండేం సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, విజయ పధం దళపతి విజయ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రాజమహేంద్రవరం జాంపేట, సెయింట్ పాల్స్ లూధరన్ చర్చ్ గ్రౌండ్స్ లో ఐక్యత విజయ పధం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళపతి విజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒక ఐ.ఎ.ఎస్. అధికారిగా, ప్రభుత్వ కార్యదర్శిగా, రాష్ట్ర స్థాయి కమీషనర్గా, జిల్లా కలెక్టర్ గా, వివిధ హొదాలలో అనేక కీలక పదవులు చేపట్టారని వివరించారు. తనదైన శైలిలో అత్యుత్తమ సేవలను అందించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసారని తెలిపారు .కష్టంలో ఉన్న ప్రజలకు అండదండగా నిలిచారని అన్నారు. పేదలను పేదరికం నుండి విముక్తి పరచాలనే లక్ష్యంతో అధికజనులలో ఐక్యమత్యాన్ని సాధించి, న్యాయకత్వం పెంపొందించి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ధ్యేయంతో 2023 జులై 23న ఆంధ్ర సరిహద్దు, తిరుపతి జిల్లాలోని తడ నుండి 'ఐక్యతా విజయపథం' పాదయాత్రను చేపట్టి 2400 కి.మీ. దాటి నడుస్తూ 10 జిల్లాలు, 50 నియోజకవర్గాలు, 900 పైగా ప్రాంతాలు, లక్షలాది మంది పేదజనాన్ని కలుసుకున్నారని తెలిపారు. వారి కష్టాలను, సమస్యలను తెలుసుకుంటూ, అధ్యయనం చేస్తూ, శాశ్వత పరిష్కారం అందించే దిశగా యాత్రను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ యాత్ర లో భాగంగా ఈనెల 24వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం, జాంపేట సెంయిట్ పాల్స్ లూధరన్ చర్చి గ్రౌండ్లో ఐక్యత విజయ పధం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభలో యావన్మందమంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో దళిత నాయకులు కోరుకొండ చిరంజీవి, కనికెల్లి మురళీ దాసరి మురళీ,గెల్లా రాజేంద్ర, ములపర్తి అశోక్ కుమార్ తరిట్ల చరణ్, మేరుగు ఏసురత్నం, దమ్ము కేశవ తదితరలు పాల్గొన్నారు.



# ప్రజలను ఆకర్షిస్తున్న చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలు

## టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ

## సీతయ్యమ్మ పేట ఆశీర్వదించండి లో పాల్గొన్న సత్య ప్రభ

## అడుగడుగునా మహిళల హారతులు

**శంఖవరం జనవరి 23 ప్రభాతవార్త**

చంద్రన్న ప్రవేశ పెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలును విశేషంగా ఆకర్షిస్తున్నాయని దీంతోనే పార్టీలో భారీ ఎత్తున చేరికలు జరుగుతున్నాయని ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జి వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సీతయ్యమ్మ పేట గ్రామంలో మంగళవారం నీకోసం మీ ఇంటికి మీ రాజా పేరుట నిర్వహిస్తున్న ఆశీర్వదించండి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే మహాశక్తి యువగలం అన్నదాత ఇంటింటికి నీరు బీసీలకు రక్షణ చట్టం పూర్ ట రిచ్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందని ప్రతి కుటుంబానికి లక్ష ఇరవై రెండు వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీకి నిస్వార్థ సేవలు అందించే కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి అధికారులకు వస్తే అందించే పథకాలను ఆమె స్వయంగా వివరించారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఆమెకు లకు పుష్పాభిషేకంతో ప్రజలు ఘన స్వాగతం పలికారు అనంతరం యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ బద్ది రామారావు ఉల్లి వీరభద్రరావు నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ ఎర్రం శట్టి బాబ్జి అంబటి రాంబాబు, గాబు కృష్ణ పీర్ల అప్పారావు కాలింగ్ జనార్ధన్, సాధన లక్ష్మీ బాబు కంచిబోయిన శ్రీను, దేశ లంక వెంకటరమణ నక్క శ్రీను గజ్జి సుబ్బరాజు ఈగల త్రిమూర్తులు , ఈగల దేవుళ్ళు, కె ,వీర సత్యనారాయణ, కొయ్య రమణ అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



# మన్నించు.. నేతాజీ..

**యు.కొత్తపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :**



భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం నాటితరం తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచి పెట్టిన స్వాతంత్ర సమరయోధులను నేటి తరం మరిచిపోతుందనడంలో సందేహం లేదేమో. ఎందరో మహానుభావుల త్యాగాలను గుర్తు పోవాల్సిన సందర్భాలను నేటితరం విస్మరిస్తోంది. స్వాతంత్ర్యం సమర రోజులలో బ్రిటిష్ సైన్యానికి ధీటుగా ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరు. అటువంటి మహానుభావుని జయంతి రోజైన మంగళవారం మండలంలోని ఉప్పాడ పాత మార్కెట్ లో ఉన్న ఆయన విగ్రహాన్ని చూసిన వారికి ఒక ఎంత బాధ మిగిలింది. ప్రతిరోజు కాకపోయినా జయంతి, వర్ధంతి రోజులలో నైనా వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇక్కడ ఉన్న నేతాజీ విగ్రహానికి చాలా ఏళ్ల చరిత్ర ఉంది. అయితే మంగళవారం ఆయన జయంతిని పురస్కరించుకొని కనీసం నివాళులు అర్పించే వారి మాట అటుచితే విగ్రహాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్. అటువంటి మహనీయుడని ఆలోచనలు ఆశయాలను పంచుకోవలసిన నేటితరం కనీసం ఆయన జయంతి రోజైనా విగ్రహం వైపు కన్నెత్తి చూడలేదంటే నేటి తరాన్ని ఏమనుకోవాలి. ఓ స్వాతంత్ర్య సమరయోధా.. నిన్ను మరచిన నేటి తరం అజ్ఞానానికి క్షమించు. సమాజానికే సేవ చేస్తున్నామని చెప్పుకునే రాజకీయ నాయకుల సైతం విగ్రహం వైపు కన్నెత్తి చూడలేదు.

# వైసీపీలోనే కొనసాగుతా

**అల్లవరం, జనవరి 23 (ప్రభాతవార్త) :**



వైఎస్సార్సీపీని వీడుతున్నానని ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో వచ్చిన కథనాలు ఆవాస్తమని సర్పంచి రాయుడు విష్ణు అన్నారు. వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి అల్లవరం విచ్చేసిన మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ సమక్షంలో విష్ణు విలేకర్లుతో మాట్లాడారు. గతంలో వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించానని, ప్రస్తుతం మొగళ్ళమూరు సర్పంచిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని తెలిపారు. తాను ఎప్పుడు మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ వెంటే ఉంటానని విష్ణు స్పష్టం చేశారు.

**GOVERNMENT OF PUDUCHERRY**
**PUBLIC WORKS DEPARTMENT**
**YANAM DIVISION, YANAM**

**No.1004/PW/EE/DB/YNM/2023-24** **Yanam, Dt.19-01-2024**

**E-TENDERING NOTICE INVITING BID BY EPC MODE**

On behalf of the President of India, Bids are invited for the work of "Design, Supply, Construction, Installation and Commissioning of Sewage Treatment Plant (STP) of 6 MLD Capacity based on SBR technology at Mettacuru in Yanam including Construction of collection wells, pumping mains and allied works along the river bund to trap the used water flowing into the Coringa river including site development with filling, Construction of retaining wall including Operation and Maintenance for 5 (Five) Years beyond defect Liability Period of 02 (Two) Years at Yanam on EPC mode of contract" **(4th Call)** Costing **Rs.18,48,65,000/-** (exclusive of GST). For further details please refer the website www.pudutenders.gov.in from **10.00 A.M. on 25-01-2024.**

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఆరోగ్యాంధ్రప్రదేశే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం..

## జడ్పిటిసి సభ్యురాలు వరలక్ష్మి.

ఆరోగ్యాంధ్రప్రదేశే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని,పేదల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతో భరోసాగా నిలుస్తుందని జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. మండలంలోని ముక్కామల సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు-2ను సర్పంచి బండారు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి ఎంతో మంచి సంకల్పంతో పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. సురక్ష మెడికల్ క్యాంపులో వైద్య సిబ్బంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. సత్యనారాయణమూర్తి, ఎంపీటీసీ వనచర్ల విజయదుర్గ, బండారు మల్లిబాబు, పంచాయతీ కార్యదర్శి తాతాజీ,పీహెచ్సీ సీహెచ్ ఎం. రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ ఎ.రాధానరసింహం, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ బాబు, ఏఎన్ఎంలు, ఆశాలు, సచివాలయ ఉద్యోగులు, ఎంఎల్ హెచ్పీ, వలంటీర్లు పాల్గొన్నారు.



# రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత..

## జడ్పీ చైర్మన్,నియోజకవర్గ ఇన్చార్జి వేణుగోపాలరావు..

**అంబాజీపేట, జనవరి 23, ప్రభాతవార్త..**

గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ఉన్న రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మాచవరం పంచాయతీ పరిధిలోని సీసీ రోడ్డు నిర్మాణం, ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.మాచవరం దొమ్మేటివారిపాలెం వద్ద జెడ్పీ నిధులు రూ.8లక్షలతో సిసీ రోడ్డుకు భూమి పూజ, జయంతినగర్ లో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం అంబాజీపేట పశువులాస్పత్రి ఎదురుగా ఉన్న సత్యసాయి నగర్లో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జెడ్పీ చైర్మన్ ను స్థానికులు కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఎంపీటీసీలు మట్టా పార్వతి, మైలా నాగలక్ష్మి, నాయకులు కొర్లపాటి కోటబాబు,ఉందుర్తి నాగబాబు,మైలా ఆనందరావు, కోట సత్తిబాబు, మట్టపర్తి హరి, సుదాబత్తుల రాము,వెన్నపు రాంబాబు, మద్దింశెట్టి మల్లిబాబు, వాకపల్లి శ్రీను, మట్టపర్తి బాలాజీ, మట్టా వెంకటేశ్వరరావు, నందెపు సూరిబాబు, కుడుపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ ప్రదర్శనలో శ్రీవాగ్దేవి విద్యార్థినుల ప్రతిభ

**అమలాపురం,జనవరి23,ప్రభాతవార్త.**

అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కాంపిటీషన్ లో స్థానిక శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ ను కనబరిచారు. జి.కావ్యసుధ, ఎ.చద్రమణి లు 7వతరగతి బెర్నోలీథీరమ్ ను విశదీకరించే ప్రాజెక్ట్ నమూనాకు తృతీయ బహుమతిని, సి.హెచ్.శ్రీవల్లి శరణ్య 8వతరగతి పారాచూట్ వర్కింగ్ నమూనాకు కన్సోలేషన్ బహుమతిని పొందారు.బి.రిథిమ 5వ తరగతి శాస్త్రవేత్తల ఏక పాత్రాభినయ పోటీలో కన్సోలేషన్ బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీవాగ్దేవి పాఠశాలలో జరిగిన అభినందనసభలో డైరక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ శాస్త్రీయ అవగాహనతో కూడిన అభ్యాసనం ద్వారానే విజ్ఞానశాస్త్రంపై పట్టు సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్.యమ్. పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థానం నుండే సైన్స్ పట్ల ఆసక్తి అనివార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.



# విద్యకు జగన్ సర్కార్ ప్రాధాన్యత.

**మామిడికుదురు.జనవరి 23 ప్రభాతవార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తూందని సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ఎంపీటీసీ బొంతు నీలిమ పేర్కొన్నారు.అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ.తరగతి చదువుతున్న విద్యార్థులు 31మందికి ప్రభుత్వం ఉచితంగా సమకూర్చిన ట్యాబు లను మంగళవారం విద్యార్థులకు అందించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సూర్య ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం వంట సామాగ్రిని ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ నిర్వాహకులకు అందించారు.ఈ కార్యక్రమంలో తులా గోపాలకృష్ణ, కంకిపాటి వెంకటేశ్వరరావు,బత్తుల జనార్దనరావు,తులా నాగరాజు, గెడ్డం వెంకటేశ్వరరావు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నగరంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు.

**మామిడికుదురు.జనవరి 23 ప్రభాతవార్త.**

పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం లోని నగరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పి.గన్నవరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జాలెం సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన స్వగృహం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పంచి శుభాకాంక్షలు తెలిపారు.నగరం పీ.హెచ్.సి.లో రోగులకు పండ్లు పంచారు. అనంతరం మొగలికుదురు గ్రామంలో ఉన్న అనాధాశ్రమం లోని వృద్ధులకు,పిల్లలకు అన్నదానం జరిపించారు.ఈ కార్యక్రమంలో నగరం గ్రామ సర్పంచ్ జాలెం రమణ కుమారి,గుబ్బల నరసింహ శెట్టి,కోళ్ళ సురేష్ బాబు,రాయుడు శ్రీనివాస్,ముకరం హుస్సేన్, వానరాసి తాతాజీ,వానరాసి రాజబాబు,జాలెం వెంకటేశ్వరరావు, జాలెం సునీల్,రాజేష్,ప్రసాద్, మొల్లేటి పార్వతి,పెదమల్లు రామకృష్ణ,పితాని నాగేశ్వరరావు, జె.టీ. ఫ్రెండ్స్ పాల్గొన్నారు.



# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు..

## అంబాజీపేటలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో కేక్ కటింగ్..

**అంబాజీపేట జనవరి 23 ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అంబాజీపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేకును టిడిపి, జనసేన నాయకులు కట్ చేసి అభిమానులకు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శులు డొక్కా నాథ్ బాబు,నామన రాంబాబు, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ నాలుగు అనుభవం కలిగిన టిడిపిలో యువకులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రయత్నించడం అభినందనీయమన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి భాగస్వామ్యంలో ఏర్పడనున్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించడంతోపాటు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పగడ్బందీగా అమలు ఇరుపాటి లదిష్టానం నిర్ణయం మేరకు టిడిపి జనసేన పార్టీ శ్రేణులు ఐక్యంగా కలిసి పనిచేయాలని అంతకుముందు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన నూతన వస్త్రాలను పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, దొమ్మేటి సాయి కృష్ణ, పితాని రామకృష్ణ, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ గణపతి వీర రాఘవులు, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, అరిగెల సూరిబాబు, పబ్బినీడి రాంబాబు, సూదా బాబ్జి,మొల్లేటి శ్రీనివాస్, బొండాడ నాగమణి, గుమ్మడి వెంకటేశ్వరరావు,సంసాని పెద్దిరాజు, కొప్పినీడి ఈశ్వరరావు, పెదపూడి శ్రీనివాసరావు,పళ్ళ శ్రీనివాసరావు,యర్రంశెట్టి నాగేంద్ర, కొప్పినీడి సాయి సూర్య, పితాని ఈశ్వరరావు, మంద రాజేష్, తిరునాథం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలు సమాజానికి వెన్నుముక

## - ఏమ్మేల్యే జక్కంపూడి.

**సీతానగరం జనవరి 23 ప్రభాతవార్త**

బీసీలు సమాజానికి వెన్నుముక అని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో రాపాక గ్రామంలో నాయీ బ్రాహ్మణుల కొరకు నిర్మించబోయే కమ్యూనిటీ భవనానికి స్థలాన్ని కేటాయించి అందించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారికి నాలుగు సెంట్ల స్థలాన్ని అందిస్తున్నామని అన్నారు. త్వరలో ప్రభుత్వ నిధులు కేటాయించి భవన నిర్మాణం చేపడతామని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు స్థలం కేటాయించడంలో జాప్యం జరుగుతున్నదని భావించి స్థలాన్ని రాపాక గ్రామ వైసీపీ నాయకులు పిచ్చుకల విజయ్ కుమార్ తన స్థలాన్ని ఇచ్చి ఆయన తన దాతృత్వం చాటుకున్నారని ఆయనను మనస్పూర్తిగా అభినందిస్తూన్నట్లు తెలిపారు. గత నలభై రెండేళ్లుగా సంఘం గా ఏర్పడినా ఇప్పటికే భవనం లేని పరిస్థితి ఉందని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారికి స్థలాన్ని భవనాన్ని నిర్మిస్తోన్న సందర్భంలో నాయా బ్రాహ్మణులు గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి వ్యత్యాసం గ్రహించాలని అన్నారు. గతంలో మండల అధ్యక్షులుగా పని చేసిన మల్లిమొగ్గల శ్రీనివాసరావు కూడా ఈ స్థలం ఏర్పాటుకు చాలా కృషి చేశారని అన్నారు. గత పాలకులు బీసీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు చేశారని మన ప్రభుత్వంలో యాభై శాతం పదవులు బీసీ లకు కేటాయించడం, రాజ్యసభ,శాసన సభ అభ్యర్థులు గా చట్ట సభలకు పంపడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేశామని అన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఈ ఒక్క హామీని నెరవేర్చిన సందర్భం ఎక్కడా లేవని కాలయాపన చేసినాయేగాని అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. సమాజంలో ప్రతీ వ్యక్తీ తన దైనందిన జీవితంలో అడుగడుగునా బీసీలు అవసరం ద్వారా మనుగడ సాగిస్తున్న సందర్భంలో వారు సమాజానికి వెన్నుముక లాంటి వారని అన్నారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో జరిగిన మంచిని గుర్తించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని అన్నారు. అనంతరం రాపాక గ్రామానికి చెందిన 60మందికి పైగా జక్కంపూడి రాజా సమక్షంలో పార్టీలో చేరగా వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, చల్లమళ్ల సుజిరాజు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు గద్దె వెంకట కృష్ణ చౌదరి, కన్వీనర్ గంటా శ్రీను, పెదపాటి రమేష్ బాబు, సుందరపల్లి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గోపాలపురంలో విజృంభిస్తున్న డెంగ్యూ

**గోపాలపురం జనవరి 23, (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గోపాలపురంలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. స్థానిక ఇందిరమ్మ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన విద్యార్థులైన ఇద్దరు అన్నాదమ్ములు ఈ జ్వరం భారీన పడి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముందుగా వారు జ్వరం భారీన పడటంతో వారిని వైద్యం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. అయితే వారికి వైద్యం అందిస్తున్నప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో రక్త పరిక్షలు చేయగా.. డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్నాయని వైద్యులు ధృవీకరించారు. దింతో మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి వారిని తరలించగా అక్కడ నాలుగ రోజులుగా వైద్యం పొందుతున్నారు. తెలరక్త కణాలు బాగా తగ్గిపోయినందున అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతల కోసం వారి తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. అంతేకాక, వారి ఇంటి సమీపంలో ఓ వివాహిత కూడా డెంగ్యూ వ్యాధిన పడి ఆసుపత్రిల పాలై ఇప్పుడిప్పుడే కోలుకొంటుంది. ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, పారిశుధ్యం క్షీణించడంతో దోమలు విజృంభించాయని, వాటి వలనే ఈ డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయని గ్రామస్థులు అంటున్నారు.



# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**అమలాపురం,జనవరి23,ప్రభాతవార్త.**

జాతీయ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అమలాపురంలో ఘనంగా జరిగాయి.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు స్వగృహంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ జరిగింది.నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం ఏరియా ఆసుపత్రి,లూయిస్ అంధుల పాఠశాలలలో తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ నాయకులు వాసంశెట్టి సుభాష్ ఆద్వర్యంలో రోగులకు పాలు, పండ్లు,బ్రేడ్ పంపిణి చేశారు. అంతకుముందు ఆయన ఇంటి వద్ద వందలాది మంది కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోమాజీ ఎమ్మెల్యే ఆనందరావు,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి,జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి,నాయకులు వాసంశెట్టి సత్యం,నల్లా సుబ్బారావు,పొలామూరి ధర్మపాల్,ఆశెట్టి అదిబాబు,చింతా శంకరమూర్తి,రాజులపూఢి భీముడు,పరమట శ్యామ్, దొంగ శ్రీను,రాయుడు సత్య రుషి తదితరులు పాల్గొన్నారు.



# పాలగుమ్మి లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త జనవరి 22**

వారంతా చిన్ననాటి స్నేహితులు. .. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, రాజకీయా ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అమలాపురం మండలంలోని పాలగుమ్మి జెడ్పీ పాఠశాలలో 1997--98 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. వారిలో హెచ్ఎం జి.వెంకటేశ్వరరావు, ముషిని సత్యనారాయణ, చిక్కాల శ్రీదేవి, గణేష్ వీరాసత్యనారాయణ, కొప్పిశెట్టి రమణ లను పూర్వ విద్యార్థులు తమవంతుగా గురువులను గౌరవించి సత్కారాలతో కృతాజ్ఞాభివందనములు తెలియజేసారు అనంతరం పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధి కొరకు 40వేలు ఫిక్స్ డిపాజిట్ చేసారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన జనసేన నాయకులు నల్లా వెంకటేశ్వరరావు తాళ్లపూడి ఎస్సై గా పనిచేస్తున్న ,కట్టా వెంకటరమణ ,అల్లాడ రవి,మట్టపర్తి శ్రీనివాసరావు,అరిగెల వరకుమార్,రాయుడు శ్రీనివాసరావు,పాలగుమ్మి శ్రీరామ్, బొక్కా రత్నశేఖర్ తదితరులు పాల్గన్నారు.



# టిడిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**దేవరపల్లి జనవరి 23 (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని గోపాలపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గౌరీపట్నంలో స్థానిక ఐశ్వర్య సాయిబాబా కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన ధన్వంతరి వాలంటరీ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆంద్రు అనిల్, గన్నమని హరికృష్ణ, పెన్మత్స సుబ్బరాజు,కొఠారు ధ్రువకాంత్, యలమాటి శ్రీనివాసరావు, మెంటిమి అమరావతి, ఉప్పులూరి రాంబాబు, కంటిపూడి సుబ్బారావు, నూతంగి దొరబాబు, నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంచినీటి వాటర్ ట్యాంకులు ప్రారంభించిన ఎమ్మెల్యే పొన్నాడ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 23, ప్రభాతవార్త:**

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ మంగళవారం మంచినీటి వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. నీలపల్లిలోని మోకావారి పేటలో ,సుంకరపాలెంలోని చింతాకులవారిపేట,బాబానగర్లో సీసీఆర్ నిధులతో నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంకులను స్థానిక ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం తాళ్లరేవు మండలంలో ఐదు ట్యాంకులైనా నిర్మించారా అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో ఒక్క తాళ్లరేవు మండలంలో 25 ట్యాంకులను నిర్మించామని, ముమ్మిడివరం నియోజకవర్గంలో 90కిపైగా ట్యాంకుల నిర్మాణం చేపట్టి తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దున్నా జనార్ధనరావు, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, మండల సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు, సుంకరపాలెం సర్పంచ్ టిళ్లపూడి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొమానాతి నాగరాజు, రెడి సతీష్, రేవు మల్లీశ్వర, పలువురు ఎంపీటీసీలు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పెళ్ళిళ్ళ వెంకన్నకు జంధ్యం బహుకరణ

**అమలాపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణంలో కొలువు తీరిన కళ్యాణ వెంకటేశ్వరస్వామివారికి అమలాపురం పట్టణం కొంకాపల్లికి చెందిన జవ్వాది కృష్ణ మోహన్, సత్యవతి దంపతులు స్వామివారికి 14 గ్రాముల బంగారు జంధ్యం సమర్పించారు. వీటి విలువ రూ. ఒక లక్ష ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. సాయిబాబు తెలిపారు. ఈ జంధ్యాన్ని ఆలయ చైర్ పర్సన్ దూడల వీరిత దేవి ఫణి కి అందచేసారు అనంతరం స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అడ్డంకులేమి

**- స్థానిక జగ్గయ్య చెరువు 21 వ వార్డు ప్రజలతో నిరసన...**

**- కౌన్సిలర్ కావడి పోసయ్య ఆందోళన....**

**పిఠాపురం, జనవరి 23, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని 21 వ వార్డు కౌన్సిలర్ కావడి పోసయ్య స్థానికులతో కలిసి ఆందోళన బాట పట్టారు. మంగళవారం కౌన్సిలర్ పోసయ్య జగ్గయ్య చెరువు వాసులతో స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని అధికారులు నిలదీసే ప్రయత్నం చేశారు. కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రవేశ గుమ్మం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. కాసేపు ప్రభుత్వ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పోసయ్య విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్య చెరువు 21వ వార్డు కి సంబంధించి గతంలో రూ. 20 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం చేసిందని, తద్వారా టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని పనులు ప్రారంభానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. టెండర్ క్రెడిట్ చేసుకున్న కాంట్రాక్టర్లు రూ 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో పలుమార్లు కాంట్రాక్టర్లు కూడా పనులు చేయాలంటూ ప్రతిపాదించినా ఫలితం లేదని వాపోయారు. అంతేకాకుండా కాంట్రాక్టర్లు బిల్లులు అవడం లేదని పనులు చేస్తే డబ్బులు ఎవరిస్తారు అంటూ, జగ్గయ్య చెరువులో రోడ్ల నిర్మాణానికి చేసిన అప్పుల భారం ఎవరు తీరుస్తారంటూ కాంట్రాక్టర్లు వెనక్కి వెళ్ళి పోతున్నారని పోశయ్య తెలిపారు. ఆదేవిధంగా ఎవరో ఒక కాంట్రాక్టర్ చే రోడ్ల నిర్మాణం చేపట్టాలని విన్నవించేందుకు ఎన్ని సార్లు ఫోన్ల ద్వారా ప్రయత్నించిన అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వార్డుకి ప్రతినిధిని ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల చేత ఎన్నుకోబడిన మున్సిపల్ కౌన్సిలర్ కి అధికారులు కనీసం స్పందించకపోగా సమాధానం చెప్పే నాథుడు కరువయ్యారన్నారు. మున్సిపల్ అధికారులైన కమిషనర్, డి ఈ ఈ లు కూడా జగ్గయ్య చెరువులో అభివృద్ధి అవసరం లేదన్నట్లుగా 21 వ వార్డును పట్టించుకోవడంలేదని పోశయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు 20 లక్షలు మంజూరయి ఉన్నప్పటికీ అడ్డంకులు ఏమిటో తనకైనా చెప్పాలి కదా అని పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నామన్నారు. నిరసన తెలుపుతు అభివృద్ధి చేయండి మహాప్రభో అంటూ విన్నవించుకుంటున్న అధికారులు ఎవ్వరూ పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమస్యను ఇంతటితో ఆపేది లేదని బుధవారం జరగనున్న బడ్జెట్ సమావేశంలో చైర్పర్సన్ లో కౌన్సిల్ సభ్యుల సమక్షంలో అధికారులను నిలదీస్తానని, రూ 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేసే వరకు వివిధ రూపాలలో నిరసన కొనసాగుతుందని కౌన్సిలర్ పోశయ్య తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి జగ్గయ్య చెరువు 21 వ వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జగ్గయ్య చెరువు వాసులు, తదితరులు పాల్గొన్నారు



# అన్నదానం మహాదానం

**డీఎస్పీ అంబికా ప్రసాద్**

**అనాధలతో డీఎస్పీ సహ పంక్తి భోజనం**

**అమలాపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త.**

శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం ఆధ్వర్యంలో గత సంవత్సరం లో తల్లి డొక్కా సీతమ్మ గారు పేరు మీద ప్రారంభించిన అన్నదాన శిబిరంలో ప్రతిరోజు దిక్కు మొక్కు లేని వారికి రోడ్ల పక్కన జీవిస్తున్న వారికి అనాధ శరణాలయాలకి వృద్ధాశ్రమానికి ప్రతి రోజు ఏదో ఒకచోట అన్నం పెడుతూ ఈరోజుకి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా దాత పప్పుల వారి పాలెం చెందిన గొలకోటి మోహన్రావు కుమారుడు గొల్లకోటి శశిధర్ సహకారంతో కామాక్షి పీఠంలోను, కొంకాపల్లి అనాధ శరణాలయాల్లో దివ్యాంగులు ఆశ్రమానికి రోడ్ల ప్రక్క జీవిస్తున్న అనాధలకి సుమారు మోహన్ రావు, శశిధర్,కొమ్ముల రామకృష్ణ తదితరుల సాయంతో 500 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పి అంబికా ప్రసాద్ చేతుల మీదుగా అన్నం వితరణ చేసారు, అలాగే డీఎస్పీ అనాధ బాల బాలికలతో భోజన పంక్తి కూర్చుని అన్న ప్రసాదం స్వీకరించారు. అనాధ పిల్లలను వారి జీవన విధానం, చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు జిమ్ యోగా శ్రీనివాస్, తల్లీ హెల్ప్ క్లబ్ హెల్ప్ కోచ్ చింతపల్లి రవి ప్రసాద్ పాల్గొన్నారు.



# 25న కాకినాడలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం.

**పీసీసీ చీఫ్ షర్మిల హాజరు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,జనవరి23,ప్రభాతవార్త.**

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కాకినాడ లో ఈ నెల 25న జరిగే సమావేశానికి హాజరు కావాలని ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ కోరారు.మంగళ వారం అమలాపురం పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ వాకపల్లి రాంబాబు అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో నియోజక వర్గ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశం లో పాల్గొన్న గౌతమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుందని కోనసీమలో కూడా పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. కార్యకర్తలు,నాయకులంతా వైఎస్ షర్మిలారెడ్డి పర్యటనను విజయ వంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏఐసిసి సభ్యులు చీక్కల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర,పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస రావు,ముషిడి రామకృష్ణ,పీసీసీ ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల సుభాషిణి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్ రావు,ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ గెద్దం సురేష్ బాబు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు,దేవరపల్లి రాజేంద్ర, మండల అధ్యక్షులు రాయుడు వెంకటరమణ, నిమ్మకాయల ప్రసాద్,జోగి అర్జున రావు,రాయుడు గంగాభవాని, అడపా మాచరయ్య, మహబూబ్ షేకీలా, తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి శ్రేణుల మధ్య యువనేత లోకేష్ జన్మదిన వేడుకలు

**: పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేసిన కృష్ణ కళ్యాణ్**

**కాకినాడ రూరల్, జనవరి 23(ప్రభాతవార్త):**

మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి స్వగృహంలో యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువగళం పాదయాత్ర తో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తూ భవిష్యత్తు గురించి విజన్ కలిగివున్న నాయకుడుగా,ప్రజల్లో జనహృదయ విజేతగా నారా లోకేష్ నిలిచారని టీడీపీ నాయకులు కృష్ణ కళ్యాణ్ కొనియాడారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే మరియు టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి సూచనలతో వారి తనయుడు , యువ నాయకులు పిల్లి కృష్ణ కళ్యాణ్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ వలసపాకల గ్రామం లోని తమ స్వగృహంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా కృష్ణ కళ్యాణ్ టీడీపీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేశారు.అనంతరం నారా లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నారా లోకేష్, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ, యువగళం పాదయాత్రతో ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. భవిష్యత్ గురించి విజన్ కలిగి ఉన్న నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి లేక యువత, అలానే సరైన సదుపాయాలు లేక రైతులు, మహిళలు, రాష్ట్ర ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ పాదయాత్ర చేశారని, పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తారని తెలిపారు. నారా లోకేష్ జీవితంలో ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు పిల్లి కృష్ణ కళ్యాణ్ తెలిపారు. అనంతరం సుమారు 200 మంది పేద ప్రజలకు దుస్తుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు మాజీ తెలుగు యువత అధ్యక్షులు బోళ్ల కృష్ణమోహన్ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మట్ట ప్రకాష్ గౌడ్ కాకినాడ జిల్లా %బీబుఖ% సెక్రటరీ తాతపూడి రామకృష్ణ, కాళ్ళ శ్రీను, గుబ్బల సత్తిబాబు, చొక్కా జగన్, మాత లక్ష్మణ్ ,మిరపల ప్రకాష్ , పదమటి వీరబాబు, బొజ్జ భవానిసాంబశివరావు, చల్లాజీ, పిల్లి రామకృష్ణ, బాదం వరలక్ష్మి, కేసిపోయిన ఏడుకొండలు, వాసంశెట్టి సత్తిబాబు ,కింతాడ శేఖర్, మేడిశెట్టి ఏసు, పెంకె వీరబాబు, పిల్లి విజయ్ గోపాల్ ,చిల్లపల్లి గణపతి ,సాయిబాబా ,వాసంశెట్టి పోతురాజు, వాసంశెట్టి రాంబాబు ,కొమిరిశెట్టి.నర్సింగరావు, పంపన బుజ్జి, పెండెం గణేష్ ,గంజా రాంబాబు, మద్దూరి స్వామి ,పేపకాయల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

**అల్లవరం, జనవరి 23 (ప్రభాతవార్త) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకుని రాబోయే టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని టీడీపీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం కోడూరుపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లవరం మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబురాజు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గొలకోటి చిన్నా ఆధ్వర్యంలో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు రాజుతో పాటు మరో 20 మంది పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, టీడీపీ నాయకులు వాసంశెట్టి సుభాష్, పెచ్చెట్టి విజయలక్ష్మి, పెచ్చెట్టి చంద్రమౌళి తదితర నాయకులు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్చేసి లోకేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దంతులూరి వాసు రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకుడు బోళ్ళ వెంకట రమణ, పాలమూరి దర్శపోల్, మల్లుల పోలయ్య, కొపనాతి తాతాజీ, వేగిరాజు వెంకటరాజు, పోతుల నాగరాజు, కడలి వేంకటేశ్వర రావు, గుబ్బల నాగేశ్వర రావు, పోతుల సుభాష్చంద్రబోస్, వడ్డీ సుభాషిణి, బండిగుప్పాపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు ట్రోఫీ ప్రధానం

**అల్లవరం, జనవరి 23 (ప్రభాతవార్త) :**

ఎంట్రుకోన గ్రామంలో సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ మరియు క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన యూటీ తేజ, రెండో స్థానంలో నిలచిన వాసర్ల శ్రీనివాసరావులకు అదేవిధంగా వాలీబాల్ పోటీలో విజేతగా నిలిచిన కటారి నారాయణ మూర్తి, రెండో స్థానంలో నిలిచిన గెద్దాడ రాము లకు ట్రోఫీలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువకులైన శ్రీనివాస్ సర్పంచిగా ఉండటంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల సమ్మె విరమణ, విధులకు హాజరు

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె విరమించారు. మంగళవారం నుంచి వారు విధులకు హాజరవుతున్నారు.ప్రభుత్వం వారికి జూలైలో వేతనాలు పెంచుతామని స్పష్టమై హామీని ఇచ్చింది.వారికి సంబంధించిన మిగిలిన 10 డిమాండ్లు వెంటనే అమలులోకి వస్తాయి. 40రోజులకుపైగా అంగన్‌వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారు. వారిని ఆందోళన విరమించమని,వారి 11 డిమాండ్లలో 10కి అంగీకరిస్తామని,కనీస వేతన పెంపుకు కొంత గడువు కావాలని ప్రభుత్వం నాలుగు పర్యాయాలకుపైగా అంగన్‌వాడీ సంఘం నాయకులతో జరిపిన చర్చల్లో స్పష్టం చేసింది.అందుకు వారు అంగీకరించక ఆందోళన కొనసాగించారు.ఈ క్రమంలో అంగన్‌వాడీ సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా పరిధిలోకి తెచ్చింది.దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె తీవ్రతరం చేసారు.సోమవారం వారు జగనన్నకు చెబుదాం పేరిట కోటి సంతకాలతో కూడిన పత్రాన్ని ఇచ్చేందుకు ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసారు.అంతేకాకుండా తక్షణం విధులకు హాజరుకాని వారిని ఉద్యోగాల నుంచి తొలిగిస్తామని ప్రకటించింది.దాంతో వారు ఈ నెల24వ తేది రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చారు.ఈ క్రమంలో వారిని ప్రభుత్వం చర్చలకు పిలిచింది.అర్ధరాత్రి దాటే వరకు చర్చలు కొనసాగాయి.ప్రభుత్వం వారికి ఆర్థిక పరిస్థితిని వారికి వివరించింది.విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్‌వాడీ సంఘాల ప్రతినిధులతో మాటాడారు.వారు తమ ముందు పెట్టిన 11 డిమాండ్లలో 10 ఇప్పటికి ఇప్పుడు అమలు చేస్తామని తెలిపారు.వేతనం పెంపు అంశాన్ని జూలైలో పరిష్కరిస్తామని తెలిపారు.సమ్మె కాలంలో వారికి రావాల్సిన పూర్తి జీతం ఇస్తామని,వారిపై నమోదైన కేసులు సీఎం జగన్‌తో చర్చించి ఎత్తివేస్తామని తెలిపారు.ఇందుకు తొలుత అంగన్‌వాడీ కార్యకర్తల సంఘాల నాయకులు అంగీకరించలేదు.అయితే ఆ కొద్ది సేపటికి జరిగిన మలి విడుత చర్చల్లో అంగన్‌వాడీ సంఘాల నాయకులు,ప్రభుత్వంతో తమ డిమాండ్లపై స్పష్టమైన లిఃత పూర్వక హామీనివ్వాలని తెల్చిచెప్పారు.దాంతో వారు సమ్మె విరమణకు అంగీకరించారు.నేటి నుంచి వారు విధులకు హాజరవుతున్నారు.

## జౌకుల కొత్తపల్లి షిర్డీ ఆలయ చైర్మన్ కృష్ణారావు మృతి



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త** అమడగూరు మండలం జౌకుల కొత్తపల్లి గ్రామ షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ కొగ్రపాటి కృష్ణారావు ఈ నెల 15న మృతి చెందారు. ఈ విషయాన్ని ఎల్ఐసీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2003లో ఆలయ నిర్మాణానికి కుటుంబం తరపున భూమిని కేటాయించడంలో ముఖ్య భూమికతో పాటు, రాజస్థాన్ నుండి విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2008 నుండి ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామం అన్ని విధాలుగా పురోగమించింది. 1980-90 మధ్య గ్రామానికి వీధి దీపాలు, స్కూలు అభివృద్ధి, రోడ్డు, బస్సు సౌకర్యం ఏర్పాటుకు విశేష కృషి చేశారు. ఎల్ఐసీలో ఎజగా రిటైర్ అయ్యారు.

# మార్పులు,చేర్పులపై వైఎస్సార్సీ ఎమ్మెల్యేల్లో టెన్షన్



**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ఏదో జరుగుతుంది,అదేంటీ .? వైకాంగ్రెస్ ఎంఎల్ఏల్లో అంతుచిక్కని అంశంపై టెన్షన్ తగ్గడం లేదు.సీఎం జగన్ అత్యంత విశ్వసనీయత కలిగిన ఒక జాతీయ సర్వే సంస్థతో పార్టీ ఎక్కడ బలీయంగా ఉందో,ఎక్కడ పార్టీ పూర్తి విజయావకాశాలు కలిగి వున్న అభ్యర్దులపై వ్యతిరేకత ఉందో అనే విషయంపై స్పష్టమైన నివేదిక ఉంది.దానిని అనుసరించి ఆయన అభ్యర్దులు మార్పులు చేర్పులు చేసారు.కొందరికి టిక్కెట్లు ఇవ్వలేదు.టిక్కెట్లు ఇవ్వని అభ్యర్దులు ఒక వేళ అసంతృప్తితో ఎదురు తిరిగినా, ప్రత్యర్ది పార్టీల్లో చేరినా జరిగే పరిణామాలను గుర్తించిన తరువాత,తన వద్ద వచ్చిన సర్వేలను మరో పర్యాయం మరో విశ్వనీయ సంస్ద ద్వారా సర్వే నిర్వహించారు.పైకి ఐప్యాక్ సర్వే నివేదికలకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు కన్పించినా ఆయన తాను పిన్‌టుపిట్ పరిశీలనతో చేయించిన సర్వేలకు ప్రాధాన్యతను ఇచ్చారు.అభ్యర్దుల ఎంపిక విషయంలో ఆయన అందరు అనుకున్నట్లు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ నివేదికల ఆధారంగానే అభ్యర్దులను కేటాయించ లేదంటున్నారు.వారి నివేదికలపైన ఆయన తుది నివేదిక సమాచారం తెప్పించుకున్న తరువాతనే ఆయన ఒక నిర్ణయం తీసుకుంటున్నారంటున్నారు.సోమవారం ఆయన క్యాంపు ఆఫీసుకు వచ్చిన వారిలో మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాద్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, విశాఖ సౌతన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఉన్నారు,తమ నియోజకవర్గంలోని సమస్యల గురించి వారు వచ్చినట్లు బయటకు చెబుతున్నారు.ఎన్టీఆర్ జిల్లాల్లో మైలవరం,నందిగామ,జగ్గయ్యపేట ప్రస్తుత అభ్యర్దులనే ఖరారు చేసారంటున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ మైలవరంలో ఎన్నికల ప్రచార ఊపుతో ముందుకు సాగుతున్నారు.మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్దిగా అనుహ్యంగా ఆయన అభ్యర్దిని రంగంలో దించనున్నారంటున్నారు.పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే విషయంలో అత్యంత దీమాతో సీఎం జగన్ పావులు కదుపుతున్నారు.ఆయన ఉత్తరాంధ్ర నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రచారం మూడ్‌లోకి వెళ్ళిపోతారు.చెల్లెలు షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా చేస్తున్న విమర్శలపై ఆయన పార్టీ క్యాడరు దగ్గర స్పందించడం లేదు.నిజానికి ఇప్పటికి నియోజకవర్గాల సమన్వయకర్తల నియామకానికి సంబంధించి 5వ జాబితా ఇప్పటికే విడుదల కావాల్సి వుంది.అయితే కొన్ని కీలకచేర్పులు ఉండే అవకాశం ఉన్నందున రెండు రోజులకు జాబితా వాయిదా వేసారంటున్నారు.ఇక వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు దక్కని అయిదుగురు వరకు ఎంఎల్ఏలు టీడీపీ,జనసేనలను ఆశ్రయిస్తున్నారు.ఈ పరిస్దితిని సైతం సీఎం జగన్ ఖాతరు చేయడం లేదు.ఎక్కడిక్కడ ప్రత్యామ్నయం తరువాతనే తాను నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెల్చిచెబుతున్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఎంపీ బాలశౌరి జనసేనలో చేరడానికి సిద్దం కావడాన్ని ఆయన తొందరపాటు చర్యగా వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.మంగళగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరడంపై సీఎం జగన్ మౌనంగా ఉన్నారంటున్నారు.నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ పార్టీకి,ఎంపీ పదవి రాజీనామా చేసిన అనంతర పరిస్దితులపైన సీఎం జగన్ ఒక అవగాహనతో ఉన్నారంటున్నారు.

## ఐపీఎస్ అధికారి కృపానంద త్రిపాఠికి ముందస్తు బెయిల్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ అధికారి కృపానంద త్రిపాఠికి ముందస్తు బెయిల్ లభించింది,ఆయనపై హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురిని మోసగించారనే అభియోగాలున్నాయి.ఆ మేరకు కేసు నమోదైంది.ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసు ఉద్దేశపూర్వకంగా నమోదుచేసిందని హైకోర్టులో కృపానందం తరపున న్యాయవాదులు వాదించారు.ఆయనపై అభియోగాలకు స్పష్టమైన ఆధారాలున్నాయని ప్రభుత్వం న్యాయవాది హైకోర్టుకు వివరించారు.హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆయన మధ్యవర్తుల ద్వారాను,నేరుగానే నేరానికి పాల్పడినట్లు పోలీసు శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది.కేసును విచారించన మీదట హైకోర్టు కృపానందంకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. నేరాభియోగాలపై ఇప్పటికే కృపానందంపై పోలీసు శాఖ విభాగపరమైన చర్యలు తీసుకుంది.

# యువత నేతాజీ స్ఫూర్తితో దేశం కోసం సాహసవంతులు కావాలి

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌శ్లాఘించారు.దేశ దాస్య విముక్తి కోసం నేతాజీ అత్యంత సాహసోపేతమైన రీతిలో ఉద్యమించారన్నారు. బ్రిటిష్ సామాజ్ర్యవాదాన్ని సాయుధంతోనే ఎదుర్కోవాలని భావించారన్నారు.రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ 127వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత జాతికి నేతాజీ సుబాస్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేమన్నారు. ఇప్పటికి దేశంలోని అనేక మంది ప్రజల హృదయాల్లో నేతాజీ జీవించే ఉన్నారన్నారు. ముఖ్యంగా నేటి యువతకు నేతాజీ చరిత్ర ఆయన పడిన కష్టనష్టాలను ఎదుర్కోనేందుకు అవసరమై ధైర్యాన్నిస్తోందన్నారు.అజాద్ హింద్ పౌజ్ ద్వారా ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించారన్నారు. జర్మనీ,జపాను దేశాల సహకారంతో బ్రిటన్ ప్రతిఘటించారన్నారు.యువతలో నేతాజీ కొత్త ఉత్తేజాన్ని నిలిపారన్నారు.మహాత్మ గాంధీ పట్ల ఆయన అపార అభిమానం కలిగివున్నప్పటికి. జాతిపిత అనుసరిస్తున్న శాంతి మార్గం ద్వారా స్వాతంత్ర్యం రాదని అభిప్రాయపడ్డారన్నారు.నేతాజీ దేశ విముక్తం కోసం ప్రాణ త్యాగం చేసారన్నారు.మీరు నెత్తురు చిందించండి.నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానంటూ నేతాజీ యువతలో సూర్తిని నిలిపారన్నారు.

మహాత్మాగాంధీని జాతి పితామహుడు అని పిలిచిన మొదటి నేత నేతాజీనేనని గుర్తు చేసారు.వెలగట్టలేని ఆయన సేవలకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నేతాజీ విగ్రహాన్ని కట్టడం అపూర్వమన్నారు.యువత నేతాజీ మాదిరిగా దేశం కోసం సాహసవంతులు కావాలన్నారు.

# 17 మంది ఎంపిలను గెలిపించే బాధ్యత మహిళా కాంగ్రెస్‌దే

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 ఎంపిలను గెలిపించేందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రతి ఓటరును కలిసి దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించి వారి మనసులను గెలుచుకోవాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. మంగళవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన స్టేట్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే సంక్షేమపథకాలు ఇంత గొప్పగా అమలవుతున్నాయని ఇక కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ది పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావాలంటే 17లోక్‌సభస్థానాల్లో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించాలని ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు.మహిళలకు నామినేటెడ్ పోస్టులు అత్యధిక వాటా ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించామని ఆమెతెలిపారు. జిల్లా అధ్యక్షులు ,స్టేట్ ఆఫీస్‌బేరర్‌లు అందరి బయోడేటాను కూడా వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇచ్చామని ఆమె తెలిపారు. జిల్లా, బ్లాక్‌కమిటీ, డివిజన్ మండల్, పట్టణ, వార్డు కమిటీలు మొత్తం మంది ఈ రోజు హాజరైనవారు రేపటి నుంచి బూత్ లెవల్‌లో ఇంటింటికి వెళ్ళాలని ఎవరైనా ఓటు హక్కులేకపోతే వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యత కూడా తీసుకోవాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో నీలం పద్మ,సుజాత సదాలక్ష్మీ, దుర్గారాణి, మంజులపద్మ,సౌజన్యదేవి, ప్రసన్న ఉషశ్రీ, కవిత, జయమ్మ, ఆర్‌లక్ష్మీ, మాధవి, వసంత, సత్యప్రసన్న, ఎం లక్ష్మీ జ్ఞానేశ్వరీ, విజయలక్ష్మీ, అనురాధ, పార్వతమ్మ, సరళ, రాజేశ్వరీ రాదా నగశిమణి, శ్రీదేవి, దుర్గా వసంతశోభ, శైలజ ఆధిత్య పావని, జరీన్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగే వేడుకల్లో రాష్ట్ర విద్యాశకటం

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోన కర్తవ్యపథ్ భారత గణతంత్ర దినోత్సవం సందర్బంగా నిర్వహించే కవాతులో ఆంధ్రప్రదేశ్‌కు స్దానం దక్కింది.విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఈ శకటాన్ని తీర్చిదిద్దినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వివరణాత్మకంగా పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నాడు,నేడు,పాఠశాల విద్యలో అనుహ్యా మార్పులు,విద్యార్దులు,అంతర్జాతీయ స్దాయిలో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడం అనే ఇతివృత్తంతో దీన్ని సిద్దం చేసినట్లు విద్యాశాఖ ప్రకటనలో వివరించింది.శకటంపై ప్రధాన తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు,ల్యాప్‌ట్యాప్‌లు,ట్యాబ్‌లను విద్యార్దులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు.ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు,లాయర్లు,ఇంజినీర్లు,సాంకేతిక నిపుణులు ఇతర పట్టభద్రులుగా మారినట్లు రూపొందించారు. దీనికి తగినట్లు ఈ ఇతివృత్తంపై 55 సెకన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించారు.శకటం అతిధులు ముందుగా సాగేటట్లు ఈ పాట విన్పిస్తుంది.ఇక గణతంత్ర దినోత్సవం సందర్భంగా నృత్య విన్యాసాలు,ఇతరంశాల్లో ఈ పర్యాయం ఏపీ యువతీ,యువకులకు ప్రాధాన్యత లభించింది.వీరు ఇప్పటికే ఢిల్లీలో రిహార్సల్స్‌లో పాల్గొంటున్నారు. మార్చ్‌పాస్ట్ వంటి కార్యక్రమాల్లో మన వాళ్ళు పాల్గొంటున్నారు.

# టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాకు స్పీకరు ఆమోదం

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆమోదించారు.గతంలో తెలుగుదేశం నేత చంద్రబాబుతో గంటాకు కొన్ని అంశాల్లో విబేధాలు పొడసూపాయి,ఆయన వైకాంగ్రెస్‌లో చేరతారనే విస్తృత ప్రచారం జరిగింది.ఆ పరిణామాల నడుమ గంటా శ్రీనివాస రావు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసారు.అప్పట్లో ఈ రాజీనామాకు ఆమోదం లభించక స్పీకరు పరిశీలనలో ఉంది.అనంతర పరిణామాల్లో గంటా శ్రీనివాసరావు వైకాంగ్రెస్‌లో చేరేందుకు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు.దీనితోడు ఆయన వియ్యంకుడు మాజీ మంత్రి నారాయణపై సీఐడీ అవినీతి కేసులు నమోదు చేసింది.చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసిన సందర్భంలో గంటాను పోలీసులు విచారించి వదిలేసారు.ఈ క్రమంలో గంటా తిరిగి టీడీపీలో క్రియాశీలకమయ్యారు.

అసెంబ్లీ నుంచి శాసనమండలికి జరిగిన ఎన్నికల్లోను ఆయన పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఆయన రాజీనామాను స్పీకరు తమ్మినేని ఆమోదించినట్లు అసెంబ్లీ కార్యదర్శి ప్రకటించారు.గంటా శ్రీనివాస రావు రాజీనామాను ఆమోదించిన నేపథ్యంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాను ఆమోదించే అవకాశాలున్నాయంటున్నారు.

## నేతాజీకి ముఖ్యమంత్రి జగన్ ఘన నివాళి

విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి: దేశం ప్రాణాలను అర్పించిన మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస అని ఏపీ సీఎం జగన్ అంజలి ఘటించారు.ట్విటరే వేదిక సీఎం జగన్‌ు స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఘనుడు నేతాజీ అన్నారు.అజాద్ హిందు పౌజ్ నిర్మాతగా బోస్ బ్రిటిష్ వారిని గడ.గడలాడించారన్నారు.స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారిపై రొమ్ము విడుచుకుని పోరాడారన్నారు.ఆయన త్యాగాలను మరువలేమన్నారు, సాయుధపోరాటంలో బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ధైర్యశీలి నేతాజీ అన్నారు.ఆరంభంలో మహాత్మాగాంధీ బాటలో శాంతియుతంగానే బ్రిటిష్ వారితో పోరాడాన్నారు, అయితే తరువాత సాయుధ పోరాటానికి దిగారన్నారు.

## నేటి నుంచి విధుల్లోకి టెక్స్టైల్ పార్క్ కార్మికులు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** టెక్స్‌టైల్ పార్క్‌లో పని చేస్తున్న కార్మికులు బుదవారం నుంచి విధుల్లోకి వెళ్లనున్నారు. మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, పేరుకు పోయిన ఉత్పత్తులతో పరిశ్రమను నడిపించే పరిస్థితి లేదని టెక్స్‌టైల్ పార్క్‌లో యజమానులు నిర్ణయించి మూసివేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ప్రభుత్వం స్పందించి టెక్స్‌టైల్ పార్క్ పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్ ఆర్‌విఎం ఆర్డర్ ఇస్తామని ప్రకటించడంతో తిరిగి పార్క్‌లో పరి శ్రమలు నడిపించాలని యజమానులు ప్రయత్నించారు. కానీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కలిసి ఇకపై పరిశ్రమ బంద్ చేయమని స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు వస్తామని తెలుపడంతో ఇప్పటి వరకు పరిశ్రమలోని మగ్గాలు బంద్ అయ్యాయి. మంగళవారం కార్మిక సంఘాల నాయకులు, యజమానులకు జరిగిన చర్చలు సఫలం కావడంతో విదుల్లోకి చేరుతామని నాయకులు ప్రకటించారు. బుదవారం నుంచి కార్మికులు విధుల్లో చేరుతున్నారని కార్మిక సంఘం నాయకుడు మూషం రమేష్ తెలిపారు.

# వేగం పెంచిన ధరణి కమిటీ.. ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం

### మంత్రి పొంగులేటితో భేటీ, మధ్యంతర నివేదికపై చర్చ

### నేడు 4 జిల్లాల్లో పర్యటన, కలెక్టర్లతో నేరుగా తొలి విడత సమావేశం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** ధరణి కమిటీ వేగం పెంచింది. ప్రత్యక్ష కార్యాచరణకు దిగింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ధరణి కమిటీ సమావేశమైంది. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, రేమండ్ పీటర్, సునీల్ సమావేశమై ధరణి పోర్టల్ లోపాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ఇప్పటి వరకు నిర్వహించిన సమావేశాల్లో తమ దృష్టికి వచ్చిన అంశాలపై చర్చించారు. ధరణి పోర్టల్ పూర్తి లోప భూయిష్టంగా ఉందనీ, అందుకే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కమిటీ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రైతుల భూముల నమోదు ప్రక్రియ శాస్త్రీయ పద్దతిలో జరుగలేదనీ, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో మధ్యంతర నివేదికపై కమిటీ సభ్యులు కీలక చర్చ నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు మరో రెండు జిల్లాలు కలిపి మొత్తం నాలుగు జిల్లాల కలెక్టర్లతో ధరణి కమిటి సమావేశం కానుంది. క్షేత్రస్థాయిలో భూ సమస్యలపై కమిటీ ఆరా తీయనుంది.

భేటీ అనంతరం రెవెన్యూ శాఖ మంత్రికి ధరణి కమిటీ సభ్యులు పూర్తి స్థాయి మధ్యంతర నివేదికను అందజేయనున్నారు. అంతకు ముందు మధ్యంతర నివేదికపై సీఎం రేవంత్ రెడ్డితోనూ ధరణి కమిటి సభ్యులు సమావేశమై చర్చించనున్నారు.

రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లకు సమాచారం ఎక్కువగా సమస్యలు, ఫిర్యాదులు ఉన్న జిల్లాలపై దృష్టిసారించింది. ధరణి మార్పులు, సమస్యల పరిష్కారం, భూమాతగా మార్పు వంటి అంశాలతోపాటు పలు విషయాలను చర్చించనున్నారు. మూడు దశలుగా భేటీలు నిర్వహించిన ఈ కమిటీ రెండు రకాల నివేదికలను రూపొందించాలని భావిస్తోంది. తాత్కాలిక పరిష్కారాలు శాశ్వత పరిష్కారాల దిశగా సమావేశాలను నిర్వహిస్తోంది. ధరణి సమస్యలపై చర్చిందేందుకు రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో ధరణి కమిటీ సమావేశం కావాలని నిర్ణయించింది. ఈ నెల 24న ఉదయం 10.30 గంటలకు తొలి అడుగు వేయాలని నిర్ణయించి ఆయా జిల్లాల కలెక్టర్లకు సమాచారం అందజేసింది. ఈ సమావేశంలో ధరణి సమస్యలు, చెక్‌లిస్టుఉలలో నెలకొన్న సమస్యలు, వాటి తీరుతెన్నులు, తహశీల్దార్లు, ఆర్డీవోల విచారణా నివేదికలు, ఆర్డీవోలు, తహశీల్దార్లు వెల్లడించిన అంశాలు, న్యాయపరమైన చిక్కులు, నిజామాబాద్‌లో భూభారతి ప్రాజెక్టఉ స్టేటస్, ధరణి సమస్యల నివారణకు తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. సచివాలయంలో ఈ సమావేశం కొనసాగనుంది.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, అధికారులతో నగర అభివృద్ధిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్‌గా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి తాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల కింద రూ.113 కోట్ల 23 లక్షలతో 574 పనులు చేపటినట్లు, ఇందులో 488 పనులు పూర్తికాగా 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించ లేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ.24కోట్ల72లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు రూ.1751 లోలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి, నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత ఉందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్‌రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్‌లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సమీక్షలో ఖమ్మం ఆర్డిఓ జి.గణేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 29 నుంచి ఫిబ్రవరి 15 వరకు

## రాష్ట్రం నుంచి అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రం నుంచి ఆయోధ్యకు బీజేపీ ఆధ్వర్యం లో ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. అయో ధ్య రామ్‌లల్లా దర్శనార్థం రాష్ట్ర భక్తులకు బీజేపీ ఈ సౌకర్యం కల్పిస్తోంది. ఈ నెల 29నుంచి ప్రత్యేక రైళ్లను నడపను న్నారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గం నుంచి 200మంది చొప్పున అయోధ్య యాత్ర చేసి బాలరాముడిని దర్శనం చేసుకునేలా బీజేపీ ప్రణాళిక రూపొందించి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

ఈ ప్రత్యేక రైళ్లలో 20 బోగీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో రైలు లో 1400 మంది ప్రయాణీకులు ఒకేసారి ప్రయాణించేలా చర్యలు తీసుకుం టున్నారు. కాగా,అయోధ్యకు వెళ్లఇ తిరిగి వచ్చేందుకు 4 రోజుల సమయం పట్టనుంది. సికింద్రాబాద్, ఖాజీపేటలనుంచి ఈ ప్రత్యేక రైళ్లు బయల్దేరి వెళ్లనున్నాయి. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా తేదీలను, ఎక్కాల్సిన స్టేషన్ల వివరాలను బీజేపీ ప్రకటించింది.

## నేతాజీ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** నేతాజి సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశాభి వృద్ధికి తోడ్పాటు అందించాలని అర్అండ్‌బి సిని మాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవల్‌లో స్వా తం త్ర సమరయోధుడు ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవ స్థాకులు నేతాజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి నివాళులు అర్పించారు.

# పౌర సరఫరాల కార్పొరేషన్ ఉద్యోగుల మెడికల్‌క్లెయిం రూ.5 లక్షలకు పెంపు

### న్యూఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం : కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పౌరసరఫరాల సంస్థ శాశ్వత ప్రాతిపదికలో పని చేసే ఉద్యోగుల గ్రూప్ మెడికల్ క్లైం రూ.ఐదు లక్షలకు పెంచడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ వెల్లడించారు. మెడికల్ క్లైం చెల్లింపు కోసం బీమా కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి టెండర్లు గతంలో పిలువగా న్యూ ఇండియా కంపెనీ తక్కువ ప్రీమియం కోట్ చేసింది. మెడికల్ క్లైం ధరలను నిర్ణయించడానికి జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్ మెంట్),జనరల్ మేనేజ్‌మెంట్ (మార్కెటింగ్) జనరల్ మేనేజ్‌మెంట్ (ఫైనాన్స్)డిప్యూటీ జనరల్ మేనేజ్‌మెంట్ (అడ్మిన్)తో ఒక కమిటి వేయడం జరిగిందని చౌహాన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీల్డ్ కొటేషన్ ఆహ్వా నించారు. మంగళవారం పౌరసరఫరాల భవన్‌లో కమీషనర్ డిఎస్ చౌహాన్ సమక్షంలో కమిటి సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతి నిధుల ఆధ్వర్యంలో సీల్డ్ కొటేషన్‌లు తెరిచారు. న్యూఇండియా కంపెనీ అందరికంటే తక్కువ కొటేషన్ వేసింది. గతంలో మెడికల్ క్లైం రూ.3లక్షలు మాత్రమే ఉండేంది.

## ఎసిబి వలలో నర్కుడ పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్

### రూ. 45వేలు స్వాధీనం చేస్తున్న అధికారులు

**శంషాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామపంచాయతీ కార్యాలయంపై మంగళవారం ఏసీబి అధికారులు దాడి నిర్వహించారు. ఓ ఇంటి నిర్మాణానికి సంబంధించి నెంబర్ కేటాయించడానికి పెద్దఎత్తున డబ్బుల డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీనితో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించి అవినీతి జలగలను పట్టించినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహాయాదవ్, నర్కుడతోపాటు పెద్దతుప్రా గ్రామపంచాయతీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి నూతన గృహ నిర్మాణాన్ని చేపట్టాడు.దీనితో పంచాయతీ అధికారులు అతని డబ్బుల కోసం వేధించసాగారు.

# గూడెం దాటి హిమాలయాల వైపు..




**ఆడపిల్లకు చదువేంటి? కులం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆమె భయపడలేదు. నెలసరి రోజుల్లో ప్రత్యేక గుడిసెల్లో బందీ కావాలన్నారు. ఆమె చూపు మాత్రం ఆ గూడెం దాటి హిమాలయాల వైపు మళ్లింది. కట్టుబాట్లనీ, అనాచారాలనీ ఎదిరించి ధైర్యంగా వేసిన అడుగులు మడావి కన్నీబాయిని తెలంగాణ అడ్వెంచర్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌ని చేశాయి. త్వరలో ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం..**

కొలాం తెగ నుంచి ధైర్యంగా బయటకొచ్చి చదువుకొనే అమ్మాయిలు చాలా తక్కువ కారణం.. వాళ్ల కఠినమైన కట్టుబాట్లే. నెలసరి మొదలయితే.. ఊరికి దూరంగా పూరి గుడిసెల్లో ఉంచుతారు. అలా ఒంటరిగా ఉండాల్సి వచ్చినప్పుడు పాముకాట్లకి, క్రూరమృగాల దాడులకు బలయ్యే వాళ్లూ ఎక్కువే. అలాంటి తెగ నుంచి వచ్చిన కన్నీబాయి సాహసాలు, పర్వతారోహణ బృందాలకు నాయకత్వం వహిస్తోందంటే ఆశ్చర్యమేగా? కన్నీబాయిది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భీమన్‌గొంది. ఊరి పెద్దలు వద్దంటున్నా తండ్రి సహకారంతో చదువుకుంది. అప్పుడు నాకు పదమూడేళ్లుంటాయి. అమ్మానాన్న ఏదో విషయంలో బాధపడుతున్నారనిపించి విషయమేంటని అమ్మనడిగా. మేం సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని ఎవరో కబ్జా చేశారని చెప్పింది. గ్రామ పెద్దలూ అతనికే వత్తాసు పలికారు. ఇలా కాదని ఓ దరఖాస్తు రాసుకొని ఐటిడిఎ పివో కార్యాలయం ఉన్న ఉట్నూరుకెళ్లా. ఆ వయసులో నా ధైర్యం చూసి ముచ్చటపడిన అక్కడి పివో సొనరబ్ గౌర్ ఆర్డీవో, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మా గ్రామానికి పంపి.. మా భూమిని మాకుతిరిగి ఇప్పించారు. అప్పుడే నాకు చదువు విలువ తెలిసింది' కన్నీబాయిని బంధువులు, ఊరిపెద్దలు ఆడబిడ్డ ఇలా ఉండటం సరికాదన్నా తనకిష్టమైనక్రీడలవైపు మళ్లింది.

**పత్రికల్లో చూసి...** ఇంటర్ చదువుతున్నప్పుడే కన్నీ తండ్రిని కోల్పోయింది. 2014లో ఆదిలాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజనకేంద్రం వాళ్లు పారాచూట్ వంటి సాహసక్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చారు. అది చూసి కన్నీ ఆ శిక్షణ తీసుకోవడమే కాదు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ అడ్వెంచర్ క్లబ్‌ఆధ్వర్యంలో వాటర్ రాపెల్లింగ్, పర్వతారోహణ ల్లోనూ శిక్షణ తీసుకుంది. అలా 2019లో హిమాలయాలని అధిరోహించింది. 2022లో పంగర్చుల పర్వతారోహణ బృందానికి నాయకత్వమూ వహించింది. ఈ ఘనత సాధించిన తొలి ఆదివాసీ మహిళగా ఆమె రికార్డు సృష్టించింది.



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ స్థాయివాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ మొదటి బహుమతి దక్కించుకుంది. గతేడాది ఆదిలాబాద్‌లోని గాయత్రి జలపాతంలో నిర్వహించిన ప్రపంచస్థాయి వాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ కెప్టెన్‌గా వ్యవహరించింది. వీటికి గుర్తింపుగా తెలంగాణ అడ్వెంచర్ టూరిజం ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌ని చేసింది. నా యాత్రలకు అవసరమైన డబ్బుని ప్రభుత్వం, ఐటిడిఎ, పోలీస్‌శాఖలు అందించేవి. ఎవరెస్ట్ ఎక్కాలన్నది నా కల. నాలానే మా ఆదివాసీ అమ్మాయిలూ ముందుకు రావాలని.. వారికీ ఈ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా అంటోంది కన్నీ. సాహసక్రీడల్లో ఆమె అందించిన శిక్షణతో గిరిజన యువత స్థానికంగా అడ్వెంచర్ క్లబ్‌లు ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారు. ఆమె చేసిన సాహసాలకు గుర్తింపుగా అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం సందర్భంగా మౌంటెన్ లవర్స్ పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అడ్వెంచర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చేతులమీదుగా త్వరలో 'బెస్ట్ అడ్వెంచర్'అవార్డునూ అందుకోనుంది. ❑

# కురులకు గ్రేప్‌సీడ్ ఆయిల్



**కొబ్బరి, బాదం, ఆలివ్ అంటూ కురుల పోషణకి చాలా రకాల నూనెలనే వాడుతుంటాం కదా? ఈసారి గ్రేప్ సీడ్ ఆయిల్‌నీ ప్రయత్నించి చూడండి. శీతకాలంలో జుట్టు రాలడం, చుండ్రు, చిట్లిపోవడం వంటి ఎన్నో సమస్యలకు ఇది చెక్ పెట్టేయగలదు.**

❖ చాలా తేలిగ్గా ఉండే ఈ నూనె చర్మంలోకి త్వరగా ఇంకిపోతుంది. విటమిన్ ఇ, లినోలిక్ యాసిడ్‌లు కురులు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. పాలిఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఈ నూనెలో మెండుగా ఉంటాయి. ఇవి కురులు చిట్లడం తెగడానికి అడ్డుకట్ట వేస్తాయి. అధిక మొత్తంలో ఉండే న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు కురులకు కావాల్సిన పోషణను అందించి వేగంగానే కాదు. దృఢంగా ఎదిగేలా చూస్తాయి.

❖ చలికి మాడు త్వరగా పొడిబారుతుంది. ఫలితమేచుండ్రు. దానికి సూక్ష్మజీవులూ జోడైతే అలర్జీలు వగైరా కూడా పలకరిస్తాయి. పావుకప్పు బాదం నూనెలో స్పూను గ్రేప్ సీడ్ ఆయిల్, రెండు చుక్కల రోజ్‌మెరీ నూనెని కలిపి జుట్టుకి రాయండి. తర్వాత మర్దనా చేస్తే మాడుకు తేమ అంది.. మృతకణాలూ తొలగిపోతాయి.

❖ కప్పు డిస్టిల్డ్ వాటర్‌కి రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ ఆయిల్, నాలుగు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసుకొని జుట్టుకి స్ప్రే చేసుకుంటే సరి. జుట్టు మెత్తగా మారుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



◗ టీ ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువుగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. ◗ తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. ◗ మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గోటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# అప్పుడు వ్యాయామం వద్దు !

**కలతలేని నిద్ర కావాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ ఏవో సమస్యలు.. మరెన్నో ఒత్తిళ్లు ఆఫీస్‌పని, ఇంటిపని.. ఇలా కారణం ఏదైనా ఆడవాళ్లు నాణ్యమైన నిద్రకు దూరమవుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి ఈ సమస్య నుంచి బయటపడాలంటే..**

● క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకుంటే.. మనకు చక్కని నిద్రపడుతుంది.



కానీ ఈ వ్యాయామం సాయంత్రం సమయాల్లో మాత్రం చేయకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి అయ్యి.. రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. అలాగే నిద్రించే రెండు గంటల ముందు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.

● రాత్రి భోజనంలో ప్రొటీన్ ఆహార తీసుకోకుండా ఉంటేనే మేలు. ఎందుకంటే అది జీర్ణం అవడానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకుంటే మంచి నిద్రకు దోహదం చేస్తుంది. నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. లేదంటే ఓ ఏడెనిమిది గుమ్మడి గింజలు తిని చూడండి. ఇవి హాయినిద్రను అందిస్తాయి.

●. ఫోన్ చూస్తూ నిద్రలోకి జారుకోవడం కాకుండా.. నిదురించడానికి గంట ముందే కంప్యూటర్లు, టివిలు, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండండి. లేదంటే వాటి నుంచి వెలువడే నీలికాంతి నిద్రను దూరం చేస్తాయి. సమతులాహారం తీసుకోవటంతోపాటు పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవాలి. అలాగే నిద్రపోయే ముందు శరీరాన్ని,

# ఉదయాన్నే ఇవొద్దు !

**వేగంగా చేసేసుకోవచ్చు అని అల్పాహారంగా కొన్ని త్వరగా చేసుకునేవి ఎంచుకుంటూ ఉంటాం కదా! కానీ అవి శరీరానికి మేలు చేయకపోగా చేటు చేయొచ్చని తెలుసా ?**

◗ ఓట్స్, చిరుధాన్యాలు.. డైట్‌ను అనుసరించే అమ్మాయిల ఎక్కువ ఎంపిక ఇదే. అల్పాహారంలో వీటిని తీసుకోవడం మంచిది కూడా. అయితే ఇవీ రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటిలో చక్కెరలున్నా.. విడిగా మీరు కలుపుకొన్ని శరీరానికి ఒనగూరే మంచేమీ ఉండదు. చక్కెరలు లేనివి ఎంచుకోండి. తీయదనం కావాలనుకుంటే పండ్ల ముక్కలనో, తేనెనో చేర్చుకుంటే ప్రయోజనం.



◗ ఉదయాన్నే పెరుగు తీసుకుంటే శరీరానికి మేలు చేసే ప్రొబయాటిక్స్ అందుతాయి. రోగనిరోధకతా పెరుగుతుంది. అలాగని రుచి కోసం ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు ఎంచుకోవట్లేదు కదా? వీటిలోనూ చక్కెర, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను జోడిస్తారు. అల్పాహారంలో వీటిని చేర్చుకుంటే గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. బదులుగా పెరుగులో పండ్ల ముక్కలు వేసుకొని ప్రయత్నించండి.

◗. చకాచకా చేసుకోవాలి అనుకున్నప్పుడు బ్రెడ్ ఆపద్బాంధవిలా కనిపిస్తుంది కదూ! కేక్స్,మఫిన్స్‌ని చూస్తే మన అమ్మాయిల మనసేమో ఊరుకోదు. కానీ వీటి తయారీకి వాడే మైదాతో మనకు చేటు. ఇంకా వీటిలో ఫైబర్, న్యూట్రియంట్లు ఉండకపోగా జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయి. బదులుగా తృణధాన్యాలతో చేసినవి ఎంచుకుంటే సరి. కోడిగుడ్డు, కూరగాయలముక్కలు వంటివిచేర్చుకుంటే అదనపు ప్రయోజనం.

◗ ప్రొటీన్ అందుతుందని ప్యాకేజ్డ్ మాంసాహారాన్నీ తీసుకోవద్దు. వీటిలో నిల్వకారకాలు, సోడియం అధిక మోతాదులో ఉంటాయి. అంతగా అవసరమైతే తాజా మాంసాన్ని అదీ తక్కువ నూనెతో చేసినవి తీసుకుంటే మేలు. ❑

# రక్తహీనత తగ్గించే తేగలు..



**తాటిటెంకల్ని నాటితే వచ్చే మొలకలే తేగలు. చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటిని ఉడకబెట్టినా, కాల్చి తిన్నా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. అవేంటో తెలుసుకుందామా!**

❖ తేగల్లో బి1, బి2, బి3, సి విటమిన్లతోపాటు పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పోషకాల లోపాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ సి తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి, వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, తేగలకు బ్లడ్ క్యాన్సర్‌ని తొలి దశలోనే నిర్మూలించే శక్తి కూడా ఎక్కువేనట.

❖ బరువు తగ్గానుకునే వారికి తేగలు మంచి ఎంపిక. వీటిల్లో పిండిపదార్థాలతో పాటూ పీచూ ఎక్కువగా ఉండి బరువుని తగ్గిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పేరుకునే అవకాశం ఉండదు కాబట్టి గుండె జబ్బులు వచ్చే ఆస్కారమూ తక్కువే.

❖ తాటి తేగల్ని మధుమేహులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇందులోని క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది బలహీనతతో బాధపడే స్త్రీలు రోజుకో తేగను తింటే ఈ సమస్యను సులువుగా అధిగమించొచ్చు. ❑

# కొత్త మార్పులను ఆహ్వానిద్దాం..

**జీవితంలో సంతోషాలు.. కొత్త మార్పులను ఆశిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తాం. పిల్లల విషయంలోనూ కొత్త మార్పులను ఆహ్వానిద్దామా? ఎలాగంటే..**

❖ ఏ లోటూ రాకుండా పెంచాలి.. ప్రతి అమ్మా తన పిల్లల విషయంలో ఇలానే ఆశిస్తుంది. అందుకే అడగకముందే అన్నీ అమర్చి పెడతాం. అలాకాకుండా ఈ సారి వాళ్ల పనులు వాళ్లే చేసుకునేలా చూడండి. స్నానానికి ముందు టవల్, వేసుకోవాల్సిన దుస్తులు తీసుకోవడం.. సమయానికి సిద్ధం అవడం లాంటి రోజువారీ అంశాలు అలవాటు చేయండి. స్వతంత్రంగా ఆలోచించడం అలవాటు అవుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా పర్లేదు. తర్వాత వాళ్లే అలవాటు పడతారు.

❖ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయిస్తేనే మంచి అమ్మానాన్నలు.. లేదంటే కానట్లే అని బాధపడుతుండటారు చాలామంది. అలా ఆలోచించనక్కర్లేదు అంటారు నిపుణులు. ఎంతసేపు కాదు ఎంత నాణ్యమైన సమయాన్ని ఇచ్చామన్నది ముఖ్యమట. ఆ సమయంలో వాళ్లతో మాట్లాడటం, ఆటలు, కథలు చెప్పడం. ఇలా వారితో కలిసి చేసే పనులకే ప్రాధాన్యమిస్తే మంచిది. ఈ రకంగా ప్లాన్ చేసుకోండి. అయితే తప్పక ఆ షెడ్యూల్ పాటించాలి. అంతేకాదు ఆ వేళలో 'నో డిజిటల్' నియమాన్నీ తప్పక పాటించాలి.

❖ రోజూ దగ్గరుండి కూర్చోబెట్టి చదివించినా మార్కులు తగ్గడం.. పనిగట్టుకొని ఇలా చేయొద్దని చెప్పినా మాట వినకపోవడం లాంటివి చూసినపుడు కోపం, విసుగు వచ్చేస్తాయి. లోపం మనలోనే ఉందా అన్న సందేహమూ కలుగుతుంది. పిల్లల పెంపకంలో ఇవన్నీ సహజమే. అలాంటప్పుడు ఇలా అవుతోందే అని బుర్ర బద్దలు కొట్టుకుంటేనే సమస్య. బదులుగా ఏం చేస్తే ఈ తీరు మార్చొచ్చు అని ఆలోచించమంటున్నారు నిపుణులు.

❖ ఈ తరం పిల్లల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి. మనం చెప్పినట్లే సాగాలి అంటే వాళ్లు మరింత మొండికేస్తారు. వాళ్ల ఆలోచనలనీ వినండి. కావాలంటే సూచనలు ఇవ్వండి దాంతోపాటు ఫలితం ఏదైనా బాధ్యత



తీసుకోవాలన్న స్పృహ కలిగిస్తే వాళ్లూ జాగ్రత్తగా ఉంటారు. ఈ తీరు వాళ్లలో ఆత్మ విశ్వాసం పెంచడమే కాదు.. ఏది చేసినా ఒకటికి రెండుసార్లు సరిచూసుకుంటారు. ❑

# రాజస్థాన్ మిఠాయి రుచులు

**సాయంత్రం పూట అలా ఏ పానీపూరీనో, చాట్‌నో తినడానికి వెళ్తే మనకి ఎక్కువగా పలకరించేవి రాజస్థాన్ తోపుడు బళ్లే. నిజానికి రాజస్థాన్ స్వచ్ఛమైన నేతితో చేసిన మిఠాయిలకు ప్రసిద్ధి అని తెలుసా? ఘేవర్, మావా, ఇమ్మర్తి, దిల్ కుసార్ లాంటివి రాసజస్థాన్ ప్రత్యేకం.**



**ఘేవర్ :** సన్నని చిల్లులతో జల్లెడలా కనిపిస్తుంది. చూడగానే దీన్ని ఎలా చేస్తారా అనిపించేలా ఉంటుంది. తీజ్, రక్షాబంధన్ల ప్రత్యేకంగా ఈ ఘేవర్‌ని తయారుచేస్తారు. పైన పాలతో చేసిన రబ్డీ వేస్తే రుచి మహాద్భుతంగా ఉంటుంది. అందుకే ఒకప్పుడు రాస్థాన్‌కే పరిమితం అయిన ఈ వంటకం ఇప్పుడు దాదాపు అన్ని నగరాల్లోనూ దొరుకుతుంది.

**లప్సీ :** పాలు, గోధుమలు, నెయ్యి, బెల్లంతో చేసే ఈ వంటకాన్ని పురాతన కాలం నుంచీ దేవతలకి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఆటాలప్సీ, గులాబీలప్సీ, బాదంలప్సీ ఇలా అనేకరకాలుగా వండుతారు. పండగలప్పుడు ప్రముఖంగా కనిపించే వంటకం ఇది. దీపావళినాడు పెసరపప్పుతో చేసిన మూంగ్‌దాల్ లప్సీని వండటం స్థానిక ఆచారం. దంచిన మొక్కజొన్నలతో చేసిన జాజరియా లప్సీని ఒకసారి తింటే మరిచిపోలేరట.

**పంజీరి :** కృష్ణుడికి నైవేద్యంగా వండే ఆయుర్వేద వంటకం ఇది. ఐదు ఔషదాలతో వండే వంటకం కాబట్టి దీనిని పంజీరి అంటారు. ప్రధానంగా శొంఠి, మిరియాలతో చేస్తారు. కృష్ణాష్టమి నాడు దేవకీ, యశోదల కోసం ప్రత్యేకంగా వండుతారట.

**మెతీచూర్ లడ్డు :** లడ్డూల రుచి చూడాలంటే రాజస్థాన్‌లోనే చూడాలి. అవును మనం తినే మోతీచూర్‌లడ్డూ, బేసన్ లడ్డూలు అక్కడి నుంచి వచ్చినవే. అవేనా మార్వారి లడ్డూ, మిల్లెట్ లడ్డూ సహా ఏం తినాలన్నా రాజస్థాన్ వెళ్లాల్సిందే. ఇవేకాదు గుజియా, సూత్రాఫేణి, చుర్మా, గుడ్‌గట్టా, మావాకచోరి, మోహన్‌తార, బూందిలాంటి మనకు తెలియని తీపి మిఠాయిల రుచుల కథలు అక్కడ చాలానే ఉన్నాయి. ❑



# 'దూత'



**భారతదేశ చరిత్రలో మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది. దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు.** సాధ్యమైనంత వరకు వైరుధ్యాలు రూపుమాపి శాంతిని నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటి. ఇప్పటికే వివిధ దేశాలలో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలో ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవికెక్కక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను అజ్ఞాపిస్తే దూతగా వచ్చిన వారిని సంహారించరాదు అని చెప్పిన వాళ్లల్లో విభీషనుడు ఒకరు ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పుపెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరి, పరి విధాలుగా చెప్పినా కౌరవులు వినిలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'రారాజూ! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.